

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com



visit us @ http://epaper.suryaa.com

సోమవారం | 6 మే 2024 | విజయవాడ

సంపుటి 17 | సంచిక 191

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi





## వికసిత ఆంధ్ర - వికసిత భారత్



సంకల్పానికి మద్దతుగా...

## శ్రీ నరేంద్ర మోదీ సభలకు లక్షలాదిగా తరలిరండి!

### రాష్ట్ర ప్రగతికి మోదీ గ్యారెంటీని అందుకోండి!!



**తేదీ:** మే 6, 2024, మధ్యాహ్నం 2 గంటలకు
**స్థలం:** రాజమండ్రి

భారత ప్రధాని
**శ్రీ నరేంద్ర మోదీ గారు**

జనసేన అధినేత
**శ్రీ పవన్ కళ్యాణ్ గారు**

తెలుగుదేశం పార్టీ
జాతీయ ప్రధాన కార్యదర్శి
**శ్రీ నారా లోకేష్ గారు**

**తేదీ:** మే 6, 2024, సాయంత్రం 4 గంటలకు
**స్థలం:** ఉగ్గినపాలెం గ్రామం, అనకాపల్లి జిల్లా

భారత ప్రధాని
**శ్రీ నరేంద్ర మోదీ గారు**

తెలుగుదేశం అధినేత
**శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు**

జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి
**శ్రీ నాగేంద్రబాబు గారు**

**లక్షలాదిగా తరలిరండి.... ఎన్డీఏతోనే ఆంధ్రప్రదేశ్ అని మోదీకి చెప్పండి**

# అమిత్ షా వ్యాఖ్యలపై సజ్జల రుసరుసలు



అమరావతి : కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఇవాళ ధర్మవరం సభలో సీఎం జగన్ ను ఉద్దేశించి వ్యాఖ్యలు చేయడం తెలిసిందే. అయోధ్యలో రామమందిరం ప్రారంభోత్సవానికి రావాలంటూ సీఎం జగన్ ను కూడా ఆహ్వానించామని, కానీ ఆయన రాలేదని అమిత్ షా ఆరోపించారు. దీనిపై ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి స్పందించారు. అయోధ్య రామమందిర ప్రారంభోత్సవం ఏమైనా ప్రభుత్వ కార్యక్రమమా? దానికీ, ఏపీ ప్రభుత్వానికి ఏమిటి సంబంధం? భారతదేశంలో ఎవరైనా అన్ని మతాలను గౌరవించాల్సిందే. ఓ మతంపై ఇష్టముంటే అది వ్యక్తిగతం వరకే పరిమితం కావాలి.

***అధికారిక కార్యక్రమమో కాదు కదా!***

ఇవాళ వచ్చి, వాళ్లకున్న ఉద్దేశాలను బయటపెట్టుకుని, దీని ద్వారా సందేశం పంపి నాలుగు ఓట్లు సంపాదించుకోవాలని చూస్తే అది వాళ్లకే తిప్పికొడుతుంది. అమిత్ షా అడిగినదానికి ఏమైనా అర్థం ఉందా? ఫలానా దగ్గరికి ఎందుకు పోలేదంటే ఏం చెబుతాం? హిందూమతంపై ఆధారపడిన ఆ పార్టీ వాళ్లే కొంతమంది ఆ కార్యక్రమానికి వెళ్లి ఉండకపోవచ్చు. రాష్ట్రం నుంచి ఇప్పటికీ చాలామంది అయోధ్య పోతుండొచ్చు... తిరుమలకు వెళ్లడం లేదా... ఇదీ అంతే! వీళ్లకు నచ్చినట్లుగా ప్రతి పౌరుడు తనను తాను నిరూపించుకోవాలి అంటే అది తప్పు అని సజ్జల స్పష్టం చేశారు.

***బరితెగించిపోతున్నారు!*** : ఏపీలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పై దుమారం కొనసాగుతోంది. దీనిపైనా సజ్జల రామకృష్ణారెడ్డి నేడు వివరణ ఇచ్చారు. ఇది భూములను కాపాడే చట్టం అయితే, ఈ చట్టంతో భూములు కోల్పోతారంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని విపక్ష నేతలపై మండిపడ్డారు.

# సీఎం సొంత జిల్లాలో
# లా అండ్ ఆర్డర్ విఫలం



కడప: సీఎం జగన్మోహన్ రెడ్డి సొంత జిల్లాలో లా అండ్ ఆర్డర్ సరిగా లేదని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మండిపడ్డారు. ఈ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి

**● కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ● ఏపీ నుంచి డబుల్ ఇంజిన్ సర్కార్**

**● ఏపీ ప్రగతిలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ది పాత్ర కీలక పాత్ర**

గెలిచిన తర్వాత ఏపీ నుంచే డబుల్ ఇంజిన్ సర్కార్ మొదలవుతోందని అన్నారు. ఏపీ ప్రగతిలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాత్ర కీలక పాత్ర పోషించారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి పీవీ నరసింహారావుకి సైతం భారతరత్న ఇచ్చిన ఘనత మోదీ ప్రభుత్వానికి చెందుతుందని అన్నారు. ఆదివారం కడపలో రాజ్‌నాథ్ సింగ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సభలో సీఎం జగన్, వైసీపీ ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీలపై రాజ్‌నాథ్ సింగ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఒకే దేశం.. ఒకే ఎన్నిక మోదీ ప్రభుత్వం లక్ష్యమని ఉద్ఘాటించారు. పదేళ్ల తర్వాత చిన్న పిల్లలకు కూడా కాంగ్రెస్ పార్టీ గుర్తు లేకుండా పోతుందని విమర్శించారు. ఆ పార్టీని దేశంలో లేకుండా చేయాల్సిన బాధ్యత మీదేనని చెప్పుకొచ్చారు. దేశంలో మోదీ విశ్వ గురుగా అవతరించి పాలిస్తున్నారని ఉద్ఘాటించారు. ఈ ఎన్నికల్లో తెలుగుదేశం – బీజేపీ – జనసేన కూటమి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అత్యధిక పార్లమెంట్ సీట్లను ఎన్డీయే కూటమి సాధిస్తుందన్న విశ్వాసం ఉందన్నారు. తమ ప్రభుత్వాన్ని ప్రపంచం స్వాగతిస్తోందని చెప్పారు. 2014లో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలో లేక ముందు భారత్ 11వ స్థానంలో ఉండేదని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. నేడు ప్రపంచంలో మన దేశం మూడో స్థానానికి చేరడంతో మోదీ కృషి ఎనలేనిదని చెప్పుకొచ్చారు. కేంద్ర ప్రభుత్వం ఏపీలో 25 లక్షల ఇండ్లను మంజూరు చేస్తే.. కేవలం ఇండ్ల స్థలాలు ఇచ్చి ముఖ్యమంత్రి సీఎం జగన్ మోహన్ రెడ్డి చేతులు దులుపుకున్నారని విరుచుకుపడ్డారు. కరోనా తర్వాత కేంద్ర ప్రభుత్వం ఐదు కేజీల బియ్యం ఉచితంగా అందిస్తుందని గుర్తుచేశారు. పేదల వైద్యం కోసం 75 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరికీ ఉచిత వైద్యం అందిస్తున్నామని వివరించారు. కాంగ్రెస్ హయాంలో ప్రతి ఒక్క మంత్రిపై అవినీతి ఆరోపణలు వచ్చాయని అన్నారు. గడిచిన పదేళ్లలో బీజేపీ మంత్రుల్లో ఏ ఒక్కరిపై కూడా ఆరోపణలు లేవని.. అదే తమ ప్రభుత్వ విధానమని రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. ఒకే దేశం, ఒకే జెండా అనేది తమ ప్రభుత్వ నినాదమన్నారు. జమ్మూ – కాశ్మీర్ సాధించడం తమ ప్రభుత్వంతోనే సాధ్యమయిందన్నారు. అయోధ్య రామ మందిరం హిందువుల ఐదు వందల ఏళ్ల కల అని.. ఆ కలను మోదీ ప్రభుత్వం సాకారం చేసిందని వివరించారు. రామరాజ్యాన్ని సాధించిన వ్యక్తి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అని చెప్పుకొచ్చారు. కుల, మతాలకు అతీతంగా మోదీ పాలన చేస్తున్నారని చెప్పారు. దేశంలో త్రిబుల్ తలాక్ తీసేయడం ముస్లిం మైనార్టీ నారీమణులకు గొప్ప వరమన్నారు. డబుల్ ఇంజిన్ సర్కారుతో దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. రూ. 58 వేల కోట్లతో దేశంలో నేషనల్ హై వే రోడ్లు నిర్మించామని తెలిపారు. ఈ ఎన్నికల్లో అసెంబ్లీ, పార్లమెంట్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని రాజ్‌నాథ్ సింగ్ కోరారు.

# రెండేళ్లలో పోలవరం పూర్తి

**● ఆంధ్రప్రదేశ్‌లో గూండాగిరీని అంతం చేసేందుకే కూటమి**

**● భాజపా అగ్రనేత, కేంద్రమంత్రి అమిత్‌షా**



ధర్మవరం: ఆంధ్రప్రదేశ్‌లో గూండాగిరీని అంతం చేసేందుకే తెదేపా జనసేన తో కలిసి కూటమిగా ఏర్పడ్డామని భాజపా( అగ్రనేత, కేంద్రమంత్రి అమిత్‌షా అన్నారు. అవినీతి వైకాపా ప్రభుత్వాన్ని గద్దె దించుతామని చెప్పారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరంలో భాజపా అభ్యర్థి సత్యకుమార్‌కు మద్దతుగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. తెదేపా అధినేత చంద్రబాబు, మాజీ మంత్రి పరిటాల సునీతతో పాటు కూటమి ముఖ్యనేతలు పాల్గొన్నారు. అమిత్‌షాకు చంద్రబాబు పుష్పగుచ్ఛం ఇచ్చారు. అనంతరం శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఆ తర్వాత అమిత్‌షా కూడా చంద్రబాబును శాలువాతో సత్కరించారు.

***అమరావతిని మళ్లీ రాజధాని చేసేందుకే కూటమి..***

ఆంధ్రాలో భూ మాఫియాను అంతం చేసేందుకు, అమరావతిని మళ్లీ రాజధానిగా ఏర్పాటు చేయడానికే కూటమిగా ఏర్పడ్డాం. తిరుపతి వెంకటేశ్వరస్వామి పవిత్రతను కాపాడతాం. తెలుగు భాషను రక్షిస్తాం. జగన్ రెడ్డీ గుర్తుంచుకో.. భాజపా ఉన్నంత వరకూ తెలుగు భాషను అంతం కానివ్వం. ఆంధ్రప్రదేశ్‌కు జీవనాడిగా ఉన్న పోలవరానికి జాతీయహోదా ఇవ్వడంలో భాజపా కీలకపాత్ర పోషించింది. జగన్ అవినీతిలో కూరుకుపోయి ఆ ప్రాజెక్టు నిర్మాణాన్ని ఆలస్యం చేశారు. ఏపీలో చంద్రబాబు, కేంద్రంలో మోదీ సర్కారు వస్తే రెండేళ్లలో పోలవరం పూర్తవుతుంది.

***చంద్రబాబును మళ్లీ సీఎం చేయాలి***

మూడోసారి మళ్లీ ప్రధాని అయ్యేది మోదీనే. దేశాన్ని రక్షించేందుకు, ఉగ్రవాదులు, నక్సలైట్లను అరికట్టేందుకు ఆయన్ను మళ్లీ ప్రధానిని చేయాలి. ఉమ్మడి ఏపీని చంద్రబాబు ప్రథమ స్థానంలో నిలిపారు. విభజన తర్వాత కూడా ప్రగతిపథంలోకి తీసుకెళ్లారు. ఆయన చేసిన అభివృద్ధిని జగన్ అధోగతి పట్టించారు. మద్య నిషేధం చేస్తానని ఇచ్చిన మాట తప్పారు. మద్య నిషేధం చేయకపోగా.. సిండికేట్‌కు తెరలేపారు. ఆరోగ్యశ్రీకి నిధులివ్వకుండా నిర్వీర్యం చేశారు. చంద్రబాబు, మోదీని గెలిపిస్తే రాయలసీమలోని పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం. 25కు 25 ఎంపీ స్థానాల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలి. అసెంబ్లీలో మూడింట రెండొంతుల సీట్లతో చంద్రబాబును సీఎంను చేయాలి అని అమిత్‌షా పిలువునిచ్చారు.

***ఇండియా కూటమిలో ప్రధాని అభ్యర్థి ఎవరు?***

ఈ సందర్భంగా ఇండియా కూటమిపై అమిత్‌షా విమర్శలు గుప్పించారు. ఆ కూటమి అధికారంలోకి వస్తే ప్రధాని ఎవరో చెప్పాలని ప్రశ్నించారు. శరద్ పవార్, మమతా బెనర్జీ, స్టాలిన్, రాహుల్ గాంధీ.. వీరిలో ఎవరిని చేస్తారో చెప్పాలన్నారు. ఆ కూటమిలో ప్రధాని అభ్యర్థే లేరని ఎద్దేవా చేశారు.

# ఏపీలో రూ.450 కోట్ల నగదు, మద్యం స్వాధీనం



విజయనగరం: ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకొనేందుకు మే 7, 8 తేదీల్లో మరో అవకాశాన్ని కల్పించారు. ఈ విషయాన్ని ఏపీ ముఖ్య ఎన్నికల అధికారి ముఖేష్కుమార్ మీనా ప్రకటించారు. ఆయన ఆదివారం విజయనగరం జిల్లాలో పర్యటించారు. జిల్లా కేంద్రంలోని జెఎన్టియు గురజాడ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్కు వెళ్లారు. ఓటింగ్కు చేసిన ఏర్పాట్లు, హెల్ప్ డెస్కు, క్యూలెన్లు, ఓటింగ్ ప్రక్రియ, పోలింగ్ బూత్లను ముఖేష్ కుమార్ మీనా సందర్శించారు. జిల్లాలో పోస్టల్ ఓటింగ్ కోసం చేసిన ఏర్పాట్లను, ఎన్నికలు, స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి

**● పోస్టల్ బ్యాలెట్లకు మరో అవకాశం ● ఏపీ సీఈవో ముఖేష్ కుమార్ మీనా వెల్లడి**

నాగలక్ష్మి ఆయనకు వివరించారు.

అనంతరం ముఖేష్ కుమార్ మీనా మీడియాతో మాట్లాడారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రతీ ఉద్యోగి పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని వినియోగించుకోవాలన్నారు. పోస్టల్ ఓటర్ల జాబితాలో పేర్లు లేనివారు, ఓటు కోసం ధరఖాస్తు చేసుకోని వారు సైతం తమ ఎన్నికల డ్యూటీ ఆర్డర్, గుర్తింపు కార్డును సంబంధిత ఫెసిలిటేషన్ సెంటర్కు తీసుకువెళ్లి, ఓటు పొందాలని సూచించారు. వారి కోసం మే 7, 8 తేదీల్లో ఓటు వేయడానికి అవకాశం ఇస్తామన్నారు. అన్నిఫెసిలిటేషన్ సెంటర్లలో సౌకర్యాలను, హెల్ప్ డెస్కను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎన్నికల సిబ్బందికి ఇప్పటికే రెండు విడతల శిక్షణ ఇచ్చారు. వివిధ విభాగాల నుంచి ఫిర్యాదులను స్వీకరిస్తున్నామని, సి-విజిల్ ( ) ద్వారా ఎక్కువ ఫిర్యాదుల అందుతున్నాయి. ఇప్పటివరకు సుమారు 16,000 ఫిర్యాదులు రాగా, ఇందులో 99 శాతం ఫిర్యాదులపై చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈసీ కార్యాలయానికే 500 ఫిర్యాదులు అందాయని, వీటిలో 450 ఫిర్యాదులపై చర్యలు తీసుకున్నారు. సోషల్ మీడియాలో వచ్చే పోస్టులపై ఫిర్యాదు వస్తే వెంటనే చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ముందుగా సంబంధిత పోస్టులను ఆ సోషల్ మీడియా వేదికల నుంచి తొలగిస్తున్నామని, సంబంధిత పార్టీ లేదా అభ్యర్థిపై కేసులు నమోదు చేసి, విచారణ చేపడుతున్నట్లు పేర్కొన్నారు.


**ఇప్పటివరకూ రూ. 450 కోట్ల నగదు, మద్యం స్వాధీనం**

రాష్ట్ర వ్యాప్తంగా సుమారు రూ. 450కోట్ల నగదు, మద్యం, విలువైన పరికరాలు, వస్తువులను స్వాధీనం చేసుకున్నామని ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు, ప్రలోభాలను అరికట్టేందుకు నిఘా వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్స్, చెక్పోస్టుల ఏర్పాటుతో పాటు ప్రతీ మండలంలో మండల అధికారి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను కూడా ఏర్పాటు చేశామన్నారు. అక్రమ మద్యం రాకుండా, మద్యం ఉత్పత్తి కేంద్రాలు, డిస్ట్రిబ్యూషన్ సెంటర్లవద్ద సిసి కెమెరాలను ఏర్పాటు చేశారు. వాహనాలకు జిపిఎస్ ఏర్పాటు చేసి, మద్యాన్ని ఎక్కడికి రవాణా చేస్తున్నదీ నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. వేరే రాష్ట్రాలనుంచి ఏపీలోకి అక్రమ మద్యం రాకుండా చర్యలు తీసుకున్నామని చెప్పారు.

రాష్ట్రంలో 12,400 సున్నిత, అతి సున్నిత పోలింగ్ కేంద్రాలను గుర్తించి.. అక్కడ వెబ్ కాస్టింగ్, కేంద్ర బలగాలను వినియోగించడం, మైక్రో అబ్జర్వర్ల నియామకం, వీడియో రికార్డింగ్ చేయనున్నారు. రాజకీయంగా సున్నితంగా ఉన్న 14 నియోజకవర్గాల్లో ఎన్నికల పరిశీలకులు సూచనల మేరకు వెబ్ కాస్టింగ్ను ఏర్పాటు చేస్తున్నారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని ఓటింగ్ రోజు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. ఎండ తగలకుండా క్యూలైన్ల వద్ద నీడ కోసం టెంట్లు ఏర్పాటు చేస్తున్నారు. మహిళలు, వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులకు ప్రత్యేక క్యూలైన్లను ఏర్పాటు చేసి ప్రశాంతంగా పోలింగ్ నిర్వహిస్తామన్నారు. తాగునీరు, వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడంతో పాటు ఓటర్లకు ఎండ నుంచి రక్షణకు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖేష్ కుమార్ మీనా సూచించారు.

# ఏపీ డీజీపీపై బదిలీ వేటు

**● కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ ● కింది ర్యాంకు అధికారికి బాధ్యతలు అప్పగించాలని పిఎస్‌కు ఉత్తర్వు**



అమరావతి : ఏపీ డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డిపై కేంద్ర ఎన్నికల సంఘం బదిలీ వేటు వేసింది. డీజీపీని తక్షణమే బదిలీ చేయాలని సీఎస్‌కు ఆదేశాలు జారీ చేసింది. కింది ర్యాంకు అధికారికి బాధ్యతలు అప్పగించాలని ఈసీ ఉత్తర్వుల్లో పేర్కొంది. ఆయనకు ఎన్నికల విధులు అప్పగించకూడదని స్పష్టం చేసింది. సోమవారం ఉదయం 11 గంటలలోగా ముగ్గురు డీజీ ర్యాంకు అధికారుల జాబితా పంపాలని ఆదేశించింది. గత కొంతకాలంగా విపక్షాల నుంచి పెద్ద సంఖ్యలో ఫిర్యాదులు రావడంతో ఈసీ చర్యలకు ఉపక్రమించింది. డీజీపీ కేవీ రాజేంద్రనాథరెడ్డి తొలి నుంచి వైకాపా కార్యకర్తలా పనిచేస్తున్నారన్న విమర్శలు మూటగట్టుకున్నారు. ప్రతిపక్షాలపై ఎన్ని దాష్టీకాలు జరుగుతున్నా ఆయన ఏ రోజూ పట్టించుకోలేదు. ప్రతిపక్ష నాయకులు, ప్రభుత్వ విధానాల్ని ప్రశ్నించేవారిని ఉక్కుపాదంతో అణచివేసేందుకు ప్రయత్నించారు. తప్పుడు కేసులు పెట్టి, అక్రమంగా అరెస్ట్‌లు చేయించారు. ప్రభుత్వ వైఫల్యాల్ని ప్రశ్నించినవారి గొంతులు నొక్కారు. సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టినవారినీ కేసులతో వేధించారు. విపక్ష పార్టీలు, ఉద్యోగ సంఘాలు నిరసనకు పిలువునిచ్చినా గృహ నిర్బంధాలు చేశారు. వైకాపా అరాచకాలపై ఫిర్యాదు చేసేందుకు విపక్ష పార్టీల్లో ఎంత ముఖ్యనేతలు వెళ్లినా ఆయన అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వలేదు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాతే విపక్ష నేతలకు ఆయన దర్శనభాగ్యం కలిగింది.

# మంగళగిరిని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

**● మంగళగిరిలో నారా బ్రాహ్మణి ప్రచార దూకుడు ● ఎయిమ్స్ ఎకో పార్క్ దగ్గర వాకర్స్‌తో, ఉండవల్లి కరకట్టపై మత్సకారులతో మాటామంతీ ● మత్స్యకారులతో నారా బ్రాహ్మణి మాటామంతీ**

మంగళగిరి నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి: ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి ఎయిమ్స్ ఆవరణలోని ఎకో పార్క్ ను నారా బ్రాహ్మణి సందర్శించారు. వాకర్స్ తో ముఖాముఖి నిర్వహించారు. గడిచిన ఐదేళ్లుగా ఈ పార్క్ నిర్వహణకు తమ సొంత డబ్బులు పెట్టుకుంటున్నామని ప్రభుత్వం నుంచి ఎటువంటి సహకారంలేదని వాకర్స్ బ్రాహ్మణి దృష్టికి తీసుకొచ్చారు. పార్క్ ప్రవేశ రుసుము రద్దు చేయాలని,ట్రాక్ లు నిర్మించాలని, మంగళగిరిలో వాకర్స్ సభలు, సమావేశాలు నిర్వహించుకునేందుకు స్థలం కేటాయించి షెడ్డు నిర్మించాలని వాకర్స్ కోరారు. సానుకూలంగా స్పందించిన బ్రాహ్మణి అధికారంలోకి రాగానే అన్ని సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఎకో పార్క్ ను మరో కేబీఆర్ పార్క్ లా తీర్చిదిద్దుతామన్నారు. మంగళగిరి అభివృద్ధిపై నారా లోకేష్ గారు ప్రత్యేక దృష్టి పెట్టారని , ఇక్కడి ప్రజలందరికీ సంక్షేమం అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

**మత్స్యకారులతో నారా బ్రాహ్మణి మాటామంతీ**

మత్స్యకారులను అన్ని విధాలా ఆదుకుంటామని, వారికి సంక్షేమం అందేలా చర్యలు తీసుకుంటామని నారా బ్రాహ్మణి భరోసా ఇచ్చారు. ఉండవల్లి కరకట్ట దగ్గర కృష్ణానదిలో చేపలు పట్టి అమ్మకం సాగించే మత్స్యకారులతో నారా బ్రాహ్మణి మాట్లాడారు. వారి సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. చంద్రబాబు గారి హయాంలో చేపలు పట్టుకునేందుకు రెండెకరాల స్థలం ఇచ్చారని గడిచిన ఐదేళ్లలో



కనీసం ఇక్కడ మార్కెట్ కూడా ఏర్పాటు చేయలేదని మత్స్యకారులు వాపోయారు. కరోనా సమయంలో ప్రభుత్వం ఆదుకోకపోవడంతో తిండి లేక అల్లాడుతున్న 4 వేల మందికి నారా లోకేష్ గారు భోజనం పెట్టి, నిత్యావసర వస్తువులు అందించారని చెప్పారు. ఇళ్ల స్థలాలు కేటాయించాలని, చేపటల మార్కెట్ ఏర్పటు చేయాలని, వేట లేని సమయంలో ఉపాధి కల్పించాలని ,తమ బిడ్డల పెళ్లిళ్లు చేసుకోవడానికి కల్యాణ మండపం కట్టించాలని మత్స్యకారులు బ్రాహ్మణిని కోరారు. మత్స్యకారుల కష్టాలను చూసి బ్రాహ్మణి చలించిపోయారు. అధికారంలోకి రాగానే హామీలన్ని నెరవేరుస్తామని, ఉచితంగా ఇంటి స్థలాలతో పాటు కమ్యూనిటీ హాల్ కట్టించి ఇస్తామని చెప్పారు. మత్స్యకారుల సంక్షేమానికి చంద్రబాబు గారు అనేక పథకాలు ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేశారని రాబోయే రోజుల్లో మరింత సంక్షేమం అందేలా చర్యలు తీసుకుంటారని ఆమె భరోసా ఇచ్చారు.

## ఇద్దరు డీఎస్పీలపై ఈసీ వేటు




అమరావతి.... ఆంధ్రప్రదేశ్ లో ఇద్దరు డీఎస్పీలపై ఎన్నికల సంఘం చర్యలు తీసుకుంది. వివాదాస్పద అధికారులను బదిలీ చేస్తూ ఆదివారం ఆదేశాలు జారీ చేసింది. అనంతపురం టౌన్ డీఎస్పీ వీరరాఘవరెడ్డి, రాయచోటి డీఎస్పీ సయ్యద్ మహబూబ్ బాషాలను బదిలీ చేసింది. టీడీపీ నేతల ఫిర్యాదుపై విచారణ జరిపిన ఈసీ తాజాగా చర్యలు తీసుకుంది. అనంతపురం టౌన్ లో తమ పార్టీ నేతలపై అక్రమ కేసులు బనాయించారని టీడీపీ ఆరోపించింది. వైసీపీ అధికారంలోకి వచ్చాక గత మూడేళ్లుగా అనంతపురం టౌన్ లో వీరరాఘవరెడ్డి తమ నేతలను వేధింపులకు గురిచేస్తున్నారని మండిపడింది. నాన్ బెయిలబుల్ కేసులు పెడుతూ టీడీపీ జిల్లా నేతలను జైలు పాలు చేశారని ఆరోపించింది. ఇటీవల టీడీపీ నేతపై రౌడీషీట్ ఓపెన్ చేశారు. దీనిపై టీడీపీ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదుపై విచారణ చేపట్టిన ఎన్నికల సంఘం.. డీఎస్పీ వీరరాఘవరెడ్డిపై వేటు వేసింది. అదేవిధంగా అన్నమయ్య జిల్లా రాయచోటీ డీఎస్పీ సయ్యద్ మహబూబ్ బాషా పైనా వేటు వేసింది. ఈ ఇద్దరు అధికారులను వెంటనే బాధ్యతల నుంచి తప్పుకోవాలని ఆదేశించింది. తమ సబార్డినేట్స్ కు ఛార్జ్ అప్పగించి విధుల నుంచి రిలీవ్ కావాలని డీజీపీ మెమోరాండం రిలీజ్ చేశారు.

## చంద్రబాబు హామీలతో జీతాలు ఇవ్వగలరా ?



అమరావతి...ఏపీలో పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కు నేడు రెండో రోజు కాగా, మచిలీపట్నంలోని ఓ పోలింగ్ కేంద్రాన్ని వైసీపీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి పేర్ని నాని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, చంద్రబాబు హయాంలో ఉద్యోగులు మానసిక వేదన అనుభవించారని, కానీ జగన్ పాలనలో ఉద్యోగులు ఎప్పుడూ అవమానపడలేదని అన్నారు. ఈ ఎన్నికల కోసం చంద్రబాబు ఇచ్చిన హామీలు ఉద్యోగుల్లో నమ్మకం కలిగించడంలేదని... జీతాలు ఇవ్వగలరా, లేదా? అని ఉద్యోగులు చర్చించుకుంటున్నారని పేర్ని నాని వివరించారు. జగన్ ఇస్తున్న పథకాలతో మన రాష్ట్రం శ్రీలంక అయిపోతుందని ప్రచారం చేస్తున్నారని, మరి చంద్రబాబు ఇచ్చే హామీలతో రాష్ట్రం ఇంకేమైపోతుందోనని ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారని వ్యాఖ్యానించారు. ఏపీలో ప్రభుత్వ ఉద్యోగులంతా జగన్ వైపే ఉన్నారని పేర్ని నాని స్పష్టం చేశారు.

## సజ్జల తనయుడిపై సీఐడీ విచారణకు ఈసీ ఆదేశాలు



అమరావతి..ఏపీలో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో ఈసీ ఆ పార్టీ, ఈ పార్టీ అని చూడకుండా నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటోంది. తాజాగా, ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి తనయుడు, వైసీపీ సోషల్ మీడియా రథసారథి సజ్జల భార్గవరెడ్డిపై సీఐడీ విచారణకు ఈసీ ఆదేశాలు జారీ చేసింది. సోషల్ మీడియాలో చంద్రబాబు నాయుడుపై వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని టీడీపీ నేత వర్ల రామయ్య చేసిన ఫిర్యాదు పట్ల ఎన్నికల సంఘం స్పందించింది. ఇంటింటికీ పింఛన్లు అందకపోవడానికి చంద్రబాబు నాయుడే కారణం అని ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా వైసీపీ ప్రచారం చేస్తోందంటూ ఈసీకి వర్ల రామయ్య వివరించారు. వైసీపీ సోషల్ మీడియా ఇంచార్జ్ సజ్జల భార్గవ రెడ్డి ఆధ్వర్యంలోనే ఈ ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా ఓటర్లను, పింఛన్ లబ్ధిదారులను తప్పుదోవ పట్టించేలా ఫోన్లు చేశారని ఆరోపించారు. విద్వేషాలు రగిల్చేలా కుట్రతో తప్పుడు ప్రచారం చేశారని, భార్గవ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని వర్ల రామయ్య ఈసీకి విజ్ఞప్తి చేశారు. వర్ల రామయ్య ఫిర్యాదును పరిగణనలోకి తీసుకున్న ఈసీ... వైసీపీ ఐవీఆర్ఎస్ కాల్స్ వ్యవహారంపై విచారణ జరపాలని ఏపీ సీఐడీకి స్పష్టం చేసింది. విచారణ చేసి వెంటనే నివేదిక ఇవ్వాలని సీఐడీ డీజీకి నేడు ఆదేశాలు ఇచ్చింది.

## పవన్ కళ్యాణ్ మానవతావాది



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయం కోసం బీజేపీ-టీడీపీ-జనసేన కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని విజయవాడ పశ్చిమ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి పిలువునిచ్చారు. ఆదివారం విజయవాడ సితార కన్వెన్షన్ హాల్ లో జనసేన పార్లమెంట్ కోఆర్డినేటర్ అమ్మిశెట్టి వాసు ఆధ్వర్యంలో జనసేనలో భారీ ఎత్తున చేరికలు జరిగాయి. ఈ కార్యక్రమానికి సుజనా చౌదరి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్డీఏ కూటమి విజయం కోసం కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఐక్యంగా కలిసి రావాలన్నారు. పవన్ కళ్యాణ్ గొప్ప మానవతావాది అని, తను కూడా పవన్ అభిమానిగా ఉన్నానన్నారు. జగన్ పాలనపై ప్రజలందరూ విసిగిపోయి ఉన్నారని సుజనా ,చెప్పారు. వైసీపీ దుష్ట పాలనను వదిలించుకోవడానికి ఎన్నికల కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని చెప్పారు. నియోజవర్గంలోని అన్ని వర్గాల వారు తమకు స్వచ్ఛందంగా మద్దతు ఇస్తున్నారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయబోనని సుజనా హామీ ఇచ్చారు. అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటానని ఏపీ భవిష్యత్తు కోసమే కూటమిగా ఏర్పడ్డామని వివరించారు. ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. జనసేన నేత అమ్మిశెట్టి వాసు మాట్లాడుతూ కూటమి విజయంతోనే ఏపీ అభివృద్ధి ఆధారపడి ఉందని, చంద్రబాబును ముఖ్యమంత్రిగా గెలిపించాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. మోదీ హ్యాట్రిక్ విజయం ఖాయమని, ఏపీలో కూటమి విజయం కోసం అహర్నిశలు శ్రమిస్తామన్నారు. సుజనా చౌదరి లాంటి వ్యక్తులు పశ్చిమ నియోజకవర్గానికి రావడం అదృష్టంగా భావిస్తున్నానని జనసేన శ్రేణులు ఆయన విజయానికి కృషి చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, జనసేన ప్రచార కమిటీ కోఆర్డినేటర్ తిరుపతి సురేష్, జాయింట్ సెక్రెటరీ గన్నుశంకర్, కృష్ణా పెన్నా మహిళా విభాగం కోఆర్డినేటర్ మల్లెపు విజయలక్ష్మి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్మెస్ బేగ్, జనసేన డివిజన్ అధ్యక్షుడు కూరాకుల సురేష్, బేవర శ్రీనివాస్ ,లింగం శివప్రసాద్ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కలవపూడి శివకు గ్రామ గ్రామాన స్వాగతం



పశ్చిమగోదావరి: ఉండి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వేటుకూరు శివ రామరాజు కలవపూడి శివ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న సందర్భంగా ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజలతో మమేకమవుతున్నారు. ఇందులో భాగంగా కాళ్ల మండలం అనంతపురం పరాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవంలో ఉండి నియోజకవర్గ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి కలవపూడి శివ ప్రత్యేక పూజలు నిర్వహించి జనంతో గడిపారు. సాంప్రదాయ భక్తుడు రూపంలో అమ్మవారికి మొక్కులు సమర్పించుకున్నారు. ఉండి నియోజకవర్గ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి కలవపూడి శివకు చినవుల్లేరులో గ్రామస్తులు పార్టీలకతీతంగా ముందుకు వచ్చి గజ మాలతో ఘన స్వాగతం పలికారు. ఉండి మండలం వాంద్రం గ్రామంలో ఆటోపై నుండి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సింహం గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి గెలువుకు సహకరించాలని ఓటర్లను కలవపూడి శివ అభ్యర్థించారు.




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
సోమవారం | 6 మే 2024 | విజయవాడ
సంపుటి 17 | సంచిక 191
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi




ఆనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, చైత్ర మాసం బహుళ త్రయోదశి మ.1.14, రేవతి సా.4.40, వర్జ్యం ఉ.6.57 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.30 వరకు, దుర్ముహూర్తం మ.12.22 నుంచి 1.14 వరకు తిరిగి 2.56 నుంచి 3.48 వరకు




## సీఎం సొంత జిల్లాలో
# లా అండ్ ఆర్డర్ విఫలం



- కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ • ఏపీ నుంచి డబుల్ ఇంజిన్ సర్కార్ • ఏపీ ప్రగతిలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ది పాత్ర కీలక పాత్ర

సీఎం జగన్మోహన్ రెడ్డి సొంత జిల్లాలో లా అండ్ ఆర్డర్ సరిగా లేదని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మండిపడ్డారు. ఈ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి గెలిచిన తర్వాత ఏపీ నుంచే డబుల్ ఇంజిన్ సర్కార్ మొదలవుతోందని అన్నారు. ఏపీ ప్రగతిలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాత్ర కీలక పాత్ర పోషించారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి పీవీ నరసింహరావుకి సైతం భారతరత్న ఇచ్చిన ఘనత మోదీ ప్రభుత్వానికి చెందుతుందని అన్నారు. ఆదివారం కడపలో రాజ్‌నాథ్ సింగ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సభలో సీఎం జగన్, వైసీపీ ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీలపై రాజ్‌నాథ్ సింగ్ తీవ్ర విమర్శలు గుప్పించారు.

వివరాలు-2లో

## రెండేళ్లలో
# పోలవరం పూర్తి

- ఆంధ్రప్రదేశ్‌లో గూండాగిరీని అంతం చేసేందుకే కూటమి
- భాజపా అగ్రనేత, కేంద్రమంత్రి అమిత్‌షా

ఆంధ్రప్రదేశ్‌లో గూండాగిరీని అంతం చేసేందుకే తెదేపా జనసేన తో కలిసి కూటమిగా ఏర్పడ్డామని భాజపా( అగ్రనేత, కేంద్రమంత్రి అమిత్‌షా అన్నారు. అవినీతి వైకాపా ప్రభుత్వాన్ని గద్దె దించుతామని చెప్పారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరంలో భాజపా అభ్యర్థి సత్యకుమార్‌కు మద్దతుగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు.


2 లో

## ఏపీ డీజీపీపై బదిలీ వేటు

- కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ • కింది ర్యాంకు అధికారికి బాధ్యతలు అప్పగించాలని పిఎస్‌కు ఉత్తర్వు


2 లో

![QR] సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## నవ మాఫియాలే
# జగన్ నవరత్నాలు


7 లో

రాజంపేట ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని, తంబళ్లపల్లె ఎమ్మెల్యే అభ్యర్థి జయచంద్రారెడ్డిని గెలిపించాలి. ఈ నియోజకవర్గంలో ముసురుకాపు కులస్తులు ఎక్కువగా ఉన్నారు. అందుకే ఆ కులాలనికి చెందిన జయచంద్రారెడ్డికి ఇక్కడ టికెట్ ఇచ్చాం. ఎన్డీఏ ఎంపీగా పోటీ చేస్తున్న కిరణ్ కుమార్ రెడ్డిని తాకే ధైర్యం ఎవరికైనా ఉందా? కిరణ్ కుమార్ రెడ్డికి అనుభవం ఉంది. కిరణ్ కుమారెడ్డి ముందు పాపాల పెద్దిరెడ్డి బచ్చా. పాపావు సొమ్ముతో, నడమంత్రపు సిరితో పెద్దిరెడ్డికి కొవ్వెక్కింది. ఆంబోతు మాదిరి తయారయ్యాడు. ఈ రోజు నిండు గర్భిణీ మా ఊరికి నీరు కావాలని అడిగితే..ఆమెపై పెద్దిరెడ్డి గూండాలు దాడి చేశారు.

## మధ్యలోనే ఎన్నికలు
# వచ్చే అవకాశం

- కాంగ్రెస్ పాలన చివరి దాకా ఉండేలా లేదు
- మాజీ సీఎం కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు

తెలంగాణలో కాంగ్రెస్ పాలన చివరి దాకా ఉండేలా లేదని... మధ్యలోనే ఎన్నికలు వచ్చే అవకాశం ఉందని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. కరీంనగర్‌లో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.


6 లో

## అంతా ఇంతే!




సార్ మీరు బొట్టు, కానుక పంపిస్తే పోలా !

## గజదొంగ ముఖ్యమంత్రిని
# తరిమి కొట్టండి

- నెలరోజుల్లో రాష్ట్రానికి శనివదిలి ప్రజా ప్రభుత్వం రాబోతోంది • ఎన్ని కేసులు పెడతావో పెట్టుకో..ఈ లోకేష్ తగ్గేదే లేదు • కూటమి విజయదుందుభి వార్తలతోనే అరాచకశక్తులు పరార్ • చంద్రబాబు సిఎం అయిన వందరోజుల్లో రాష్ట్రానికి పెట్టుబడుల వరద • ఏలూరు యువగళం సభలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్

మన ఇంట్లో దొంగలుపడితే ప్రజలంతా తిరుగుబాటు చేసి తరిమికొడతాం. రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా 420 ఉన్నారు, ఆయన ఆస్తులకన్నా కేసులు లిస్టు పెద్దది, రాబోయే ఎన్నికల్లో అందరం కలసికట్టుగా తిరుగుబాటు చేసి గజదొంగను తరిమితరిమి కొట్టాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపునిచ్చారు. ఏలూరు క్రాంతి కళ్యాణ మండపం వద్ద జరిగిన యువగళం సభలో యువనేత లోకేష్ యువతనుద్దేశించి మాట్లాడారు.


7 లో

## ముద్రగడ అనుమతి తీసుకుని కుమార్తెను
# పార్టీలో చేర్చుకుంటాం

- కాకినాడ జిల్లా తునిలో వారాహి విజయభేరి సభ
- ముద్రగడ కుమార్తె క్రాంతి అంశాన్ని ప్రస్తావించిన పవన్ • ఆమె జనసేనకు మద్దతిస్తే నన్ను తిడుతున్నారు అంటూ ఆవేదన • తాను కుటుంబాలను కలిపేవాడినే తప్ప విడదీసే వాడిని కాదని స్పష్టీకరణ

కాకినాడ జిల్లా తునిలో నిర్వహించిన వారాహి విజయభేరి సభలో జనసేనాని పవన్ కల్యాణ్ ప్రసంగించారు. బూతులు, మూడు కబ్జాలు, ఆరు సెటిల్మెంట్లు... వైసీపీ ప్రభుత్వం గురించి ఇంతకంటే బాగా చెప్పలేం అని అన్నారు.


3 లో

## ఏపీలో రూ.450 కోట్ల
# నగదు, మద్యం స్వాధీనం


2 లో

- పోస్టల్ బ్యాలెట్లకు మరో అవకాశం
- ఏపీ సీఈవో ముఖేష్ కుమార్ మీనా వెల్లడి

ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకొనేందుకు మే 7, 8 తేదీల్లో మరో అవకాశాన్ని కల్పించారు. ఈ విషయాన్ని ఏపీ ముఖ్య ఎన్నికల అధికారి ముఖేష్కుమార్ మీనా ప్రకటించారు. ఆయన ఆదివారం విజయనగరం జిల్లాలో పర్యటించారు.

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక
# అక్షరం
4 సోమవారం 6 మే 2024
suryaeditpage@gmail.com

## ఆలోచించు..ఓటేసే ముందు



ప్రజా ప్రభూ!
ప్రజాస్వామ్య దేశం లో
రాజ్యమూ నీదే,
దాన్ని తీర్చిదిద్దే బాధ్యతా నీదే
సేవకుల నియమించు కీలక సమయాన
నీ శక్తి ని మర్చిపోకు
ఆసక్తి ని విడిచిపోకు
నీ ప్రతినిధి ఎంపికలో
నిర్లిప్తత చూపబోకు
నమ్మించి ముంచే వారిని
ఓ కంట గమనించు
మేలెంచిన మంచి వారిని
ఎంచుకొని దీవించు

సిరాముద్ర రాజముద్రిక ను ధరించే వేళ
ఏమరుపాటు వహించబోకు
అనర్హులకు ఆసనమేస్తే
తలరాతలు తారుమారు
స్వార్థ పరులకు ఆయుధమిస్తే
నీ భవిత కు శిరచ్ఛేదనం

అందుకనే,ఆలోచించు
ప్రచారార్భాటాల నడుమ
ప్రశాంత చిత్తంతో
ప్రలోభాల పర్వం లో
విచక్షణ జ్ఞానం తో
ఆలోచించు
అర్హుడనే గెలిపించు
నీ చూపుడు వేలితో శాసించు
రాజ్యమూ నీదే..బాధ్యతా నీదే.

**డా.డి.వి.జి. శంకరరావు,మాజీ ఎంపీ.**
**9440836931.**

## కవన కలం




కవితలు అల్లుకున్న వనమే
సద్భావనలద్దిన క(విత)వనం
అక్షరాల వేర్లకు నీరు పెట్టి..
పదాల పైరుకు ఎరువులందించి..
కవితా వస్తువుకు పూల శోభలద్ది..
శిల్పాన్ని సుందర మాలగా చుట్టి..
పాఠకుల మది కంఠాన వేసేదే..
సుమధుర బృందావన కవనం !

అసంకల్పితంగా కన్నీరు పెట్టించి..
బడుగు బతుకు వెతల్ని కళ్లకు కట్టి..
నిన్నను రేపటితో అనుసంధానించి..
వర్తమాన వాస్తవాన్ని నిగ్నంగా చూపి..
సిగ్గులేని జనాన్ని నిస్సిగ్గుగా కడిగేసి..
అక్షర అగ్గితో కుళ్లును భస్మంగా కాల్చి..
అమృత భవితకు అద్దాలి కవన కలం !

అమాయకంగా నిర్జీవ పేజీలో దాగి..
సమాజ నలుపుకు తెల్ల రంగులద్ది..
అవినీతిని అంగట్లో ఏకరువు పెట్టి..
నిజాన్ని నిర్మొహమాటంగా నిలబెట్టి..
నిర్భల పౌరుల పక్షపాతిగా శక్తినిచ్చి..
ప్రతోడి నోట్లో నాలుకయ్యింది కవనం
కవనం లేని చోటు చెట్టేలేని ఎడారే !

**మధుపాళీ**
**9949700037**

## హ్యాపీ డేస్



చందమామరావే అంటూ
బుజ్జగిస్తూజి
అమ్మ గోరుముద్దలు తినిపించే
ఆ దృశ్యాలు ఏవీ?
జోలపాడి లాలించే అమ్మఒడి ఏదీ?
ఎటుపోయెనో కదా
ఉమ్మడి కుటుంబాలు,ఆప్యాయతలు
అమ్మమ్మ,తాతయ్యలు
ప్రేమతోచెప్పే కథలు!
పెద్దలను,గురువులను
భయభక్తులతో,గౌరవప్రపత్తులతో
చూసే వైనాలు,
రెండుచేతులు జోడించే నమస్సులు!
నేడు ఆ దృశ్యం అదృశ్యం.
రోడ్లపై సినిమాలు,
మనోహర జానపద
కళాదృశ్యాలు ఇప్పుడేవీ?
మిత్రులతో కాకి ఎంగిలి తిళ్ళు,
వాగులు,వంకలు,చెరువుల్లో స్నానాలు
చెట్లపై కోతికొమ్మచ్చి ఆటలు,
తొక్కుడు బిళ్ళ ఆటలు,
కనుమరుగైపోయెనుగా,
కాననే రావుగా!
వేసవిలో ఆరుబయట
నులకమంచంపై పరుండి
చల్లనిగాలి నాస్వాదిస్తూ
కబుర్లుచెప్పుకుంటూ
పండువెన్నెలలో
చుక్కలను లెక్కబెట్టిన రాత్రులు,
బంధువుల పిల్లలతో ఆడుకున్న
ఆ రోజులు తిరిగివచ్చేనా?
బంధాలు,బంధుత్వాలు మాయమై
రక్తసంబంధాల ఉనికి మంట కలిసి
అవసరార్థపు ప్రేమలు
డబ్బుబంధాలే మిగిలిఉన్న ఈ రోజుల్లో
సంపాదనలోపడి
కన్న తల్లితండ్రులను పలకరించే తీరికేలేని
ఈ కాలపు పిల్లలకు
ఆ కాలపు ఆనందం విలువ తెలిసొచ్చేనా!

**వేమూరి శ్రీనివాస్**
**9912128967**

# వాకాటక వంశం



**వనం జ్వాలా నరసింహారావు**
**80081 37012**



దక్షిణ భారత దేశ చరిత్రలో ఒక ముఖ్యమైన శకం ప్రారంభానికి మూడవ శతాబ్దిలోని మధ్యకాలం గుర్తుగా నిలిచి వున్నది. నాలుగున్నర శతాబ్దాల కాలం దక్షిణ భారతదేశంలోని విశాల ప్రాంతం మీద రాజ్యాధికారం వహించిన శాతవాహనులు ఈ కాలంలోనే చారిత్రిక రంగం నుండి అదృశ్యులయ్యారు. శాతవాహన రాజులలో నాల్గవ పులమావి పతనానంతరం అతడి ఆధిపత్యంలో వున్న వివిధ రాష్ట్రాలలో పలు చిన్న రాజ్యాలు ఆవిర్భవించాయి. శాతవాహనుల అనంతరం హైదరాబాద్ రాజ్య దక్షిణ ప్రాంతంలో శకులు రాజ్యాధికారానికి వచ్చినట్లు తెలుస్తున్నది. అయితే శాతవాహనుల పతనానంతరం రాజ్యాదిపత్యానికి వచ్చిన వంశీయులలో వాకాటకులను పురాణాలు ఉటంకించక పోవడం వింతగా గోచరిస్తున్నది. శాతవాహనుల అనంతరం వచ్చిన కిలకిల, కోలికిల రాజుల అనంతరం వాకాటకులకు చెందిన వింధ్యశక్తి రాజ్యాదిపత్యానికి వచ్చినట్లు పురాణాలలో కనిపిస్తున్నది.

చరిత్రకు తెలిసినంతవరకు వాకాటక వంశీయులలో ఒకటవ వింధ్యశక్తి మొట్టమొదటి రాజు. వాకాటక వంశానికి ఇతడు పతాకమని, ద్విజుడని వర్ణించబడినాడు. ద్విజుడు అంటే బ్రాహ్మణుడు. విష్ణువృద్ధ అనేది వాకాటకుల గోత్రం. వింధ్యశక్తి అంతకు పూర్వం శాతవాహనుల కింద ఒక అధికార హెూదాలో వుండేవాడు. అలా, అలా, ఇతడు రాజ్యాధికారానికి ఎదిగాడు. బహుశః వింధ్యశక్తి స్వస్థలం వల్లూరుకు దగ్గరిలో మధ్య దక్కన్ లో వుండి వుండవచ్చును. అజంతా శాసనం వింధ్యశక్తిని కొనియాడింది. ఇతడి రాజ్యం వింధ్య పర్వతాల దాకా విస్తరించి వుండేది. శాసనాల ఆధారంగా అర్థమయ్యే విషయం ఒకటుంది. బహుశః వింధ్యశక్తికి లాంఛనప్రాయంగా పట్టాభిషేకం జరగలేదనేది. కాకపోతే ఇది నమ్మదగినదిగా లేదు. ఇతడు క్రీస్తుశకం 250-270 మధ్య కాలంలో పాలించి వుండవచ్చు.

ఒకటవ వింధ్యశక్తి అనంతరం సింహాసనాన్ని అధిష్టించిన ఒకటవ ప్రవరసేనుడు ఈ వంశంలో చాలా ప్రఖ్యాతుడు. ఇతడు తన రాజ్యాన్ని నాల్గు దిక్కులకు విస్తరింప చేశాడు. యుద్ధాలలో విజయం సాధించిన ఇతడు తన రాజధానిని పురికాకు మార్చాడు. ఇది సాత్పూరా పర్వత శ్రేణుల దిగువన వున్నది. ఒకటవ ప్రవరసేనుడు దైవ భక్తి కలవాడు. వేదపరాయణుడు. ఇతడు అనేక యజ్ఞాలను చేశాడు. ఇతడికి సామ్రాట్ అనే బిరుదు వచ్చింది. ధర్మమహారాజు అనే బిరుదు కూడా వున్నది. అనేక విజయాలను నమోదు చేసుకోవడం వల్ల ఒకటవ ప్రవరసేనుడు దక్కన్ లో తన రాజ్యాదిపత్యాన్ని ప్రకటించుకున్నాడు. తన స్థానాన్ని పటిష్టం చేసుకునేందుకు ఉత్తర భారత దేశీయులతో వైవాహిక సంబంధాలు ఏర్పరుచుకున్నాడు. ఇతడు క్రీస్తుశకం 270 నుండి క్రీస్తుశకం 330 వరకు 60 సంవత్సరాలు సుదీర్ఘంగా పాలన చేశాడు. ఇతడి మరణానంతరం అతడి విశాల సామ్రాజ్యం అతడి నలుగురు కొడుకులకు విభాగించబడిందని అంటారు.

ఒకటవ ప్రవరసేనుడి కంటే ముందుగానే అతడి పెద్ద కొడుకు గౌతమపుత్ర మరణించాడు. అందువల్ల క్రీస్తుశకం 330 లో అతడి మనుమడు ఒకటవ రుద్రసేనుడు రాజ్యాభిషిక్తుడయ్యాడు. ఇతడు మహాభైరవుడి ఉగ్రభక్తుడు. ఒకటవ రుద్రసేనుడు సముద్రగుప్తుడి సమకాలికుడు. వాకాటక ప్రదానశాఖకు చెందిన ఒకటవ రుద్రసేనుడి అధికారానికి, గౌరవానికి గుప్త విజయాలు పెద్ద దెబ్బగా పరిణమించాయి. అనేకమంది రాజులు వాకాటక రాజ్యాదిపత్యాన్ని వదిలి గుప్త చక్రవర్తికి లొంగిపోయారు. ఒకటవ రుద్రసేనుడి సామ్రాజ్యం చాలా తగ్గిపోయనప్పటికీ, అతడు తన స్వాతంత్ర్యాన్ని నిలబెట్టుకుని, గుప్తచక్రవర్తికి లొంగిపోలేదు.

క్రీస్తుశకం 350 లో ఒకటవ రుద్రసేనుడి కుమారుడు మొదటి పృథ్వీసేనుడు రాజయ్యాడు. ఇతడు మహేశ్వరుడికి గొప్ప భక్తుడు. నీతిమంతుడు. దానశీలుడు. ఆత్మనిగ్రహం కలవాడు. వీరుడు. రాజకీయవేత్త. ఇతడు పూర్తిగా శాంతి విధానాన్ని అవలంభించాడు. అహర్నిశలూ తన రాజ్య సుస్థిరతకు పాటుబడేవాడు. ఇతడు క్రీస్తుశకం 400 వరకు సుదీర్ఘ కాలం సుమారు 50

## బ్రాహ్మణ రాజులు - 21

సంవత్సరాలు పాలించాడు. మొదటి పృథ్వీసేనుడు కాలంలో వాకాటకుల రాజధాని నాగపూర్ కు 20 మైళ్ల దూరంలో వున్న రామ్టెక్ దగ్గరలోని నందివర్ధన్ కు మార్చబడింది.

మొదటి పృథ్వీసేనుడి అనంతరం అతడి కుమారుడు, రెండవ చంద్రగుప్త విక్రమాదిత్యుడి అల్లుడైన, రెండవ రుద్రసేనుడు రాజ్యాభిషిక్తుడయ్యాడు. ఇతడు చక్రపాణికి భక్తుడు. ఇతడు రాజ్యానికి వచ్చిన కొద్దికాలానికే క్రీస్తుశకం 405 లో మరణించాడు. కేవలం 5 సంవత్సరాలే పాలించాడు.

ఆ తరువాత రెండవ రుద్రసేనుడి కుమారులు దివాకరసేనుడు, దామోదరసేనుడు ఒకరి తరువాత మరొకరు రాజ్యం చేశారు. దివాకరసేనుడు బాల్యంలోనే రాజయ్యాడు. అతడు అల్పాయుష్కుడు. అతడి మరణానంతరం క్రీస్తుశకం 420 లో దామోదరసేనుడు పట్టాభిషిక్తుడయ్యాడు. తన పూర్వీకుడైన ప్రవరసేనుడి పేరు పెట్టుకున్నాడితడు. ఇతడు క్రీస్తుశకం 450 వరకు 30 సంవత్సరాలు పాలించాడు. ఇతడు తన పేరుమీద ప్రవరపురం అనే ఒక నగరాన్ని నిర్మించి రాజధానిని అక్కడికి మార్చాడు. విదర్భలోని వార్ధా జిల్లాలో వున్న పవనార్ పేనార్ ప్రవరపురం ఒక్కటే. ఇతడు శంభుదేవుడి భక్తుడు. అయినప్పటికీ శ్రీరాముడిని కీర్తిస్తూ సేతుబంధ కావ్యాన్ని రచించాడు.

రెండవ ప్రవరసేనుడి తరువాత అతడి కుమారుడు నరేంద్రసేనుడు క్రీస్తుశకం 450 లో రాజ్యానికి వచ్చాడు. అజిత భట్టారిక అనే కుంతల దేశ రాకుమారిని నరేంద్రసేనుడు వివాహం చేసుకున్నాడు. రాజ్యాభిషిక్తుడైనప్పుడు యుక్త వయస్కుడైన నరేంద్రసేనుడు సుమారు 20 సంవత్సరాలు క్రీస్తుశకం 470 వరకు రాజ్యపాలన చేశాడు. ఇతడి పాలనాంతర కాలంలో వాకాటక రాజ్యం మీద నలరాజు భవదట్ట దండయాత్ర చేశాడు. నరేంద్రసేనుడు అతడిని ఓడించాడు. ఆ తరువాత కాలంలో నల వంశీయులు ప్రతీకారంగా వాకాటక రాజ్యంలోని పలు ప్రాంతాలను ఆక్రమించుకున్నారు.

నరేంద్రసేనుడి తరువాత రెండవ పృథ్వీసేనుడు రాజ్యానికి వచ్చాడు. ఇతడు విష్ణు భక్తుడు. ఇతడి ఏకైక పుత్రిక మహాదేవి విష్ణుకుండిన రెండవ మాధవ వర్మను వివాహం చేసుకోవడం వల్ల వాకాటక రాజ్యం, విష్ణుకుండిన రాజ్యంలో విలీనం అయింది. సమర్థవంతులైన పాలకులు, జ్ఞానవంతులైన రాజ్య నిర్వాహకులు, కళా సాహిత్య పోషకులైన అనేకమంది ప్రఖ్యాత రాజులను ఈ వాకాటక శాఖ సృష్టించింది.

సమాంతరంగా వాకాటక వంశీయులకు చెందిన వత్సగుల్మ శాఖ రాజులు అధికారంలోకి వచ్చారు. వారిలో సర్వసేనుడు, వింధ్యసేనుడు లేదా రెండవ వింధ్యశక్తి, రెండవ ప్రవరసేనుడు, దేవసేనుడు, హరిసేనుడు వున్నారు. హరిసేనుడే ఈ శాకకు చెందినంతవరకు చివరి రాజు.

గొప్ప వాకాటక సామ్రాజ్యం అకస్మాత్తుగా విచ్ఛిన్నం కావడానికి కారణాలను చరిత్రలో భద్రపర్చలేదు.

**(స్వర్గీయ బిఎన్ శాస్త్రి గారి బ్రాహ్మణ రాజ్య సర్వస్వం ఆధారంగా)**

# మెదక్ జిల్లా " మన ఊరు - మన చెట్లు కథలు



పిల్లలకు ఉపాధ్యాయులుగా అవకాశాలను కల్పిస్తే, ఆకాశాన్ని సైతం అందుకుంటారు .సాధించాలని తపన సంకల్పం ఉంటే దేన్నైనా సాధిస్తారు. అందుకే ఏక కాలంలో ఒకే అంశంతో తెలంగాణలోని 33 జిల్లాల్లో ఉన్న పాఠశాల విద్యార్థులచే, ఒక ఉద్యమం లాగా" మన ఊరుబి మన చెట్లు" అన్న అంశం పైన తెలంగాణ సాహిత్య అకాడమీ బాలల కోసం నిర్వహించిన కథల పోటీ యజ్ఞంలో దాదాపు 5 లక్షల పైచిలుకు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ యజ్ఞానికి తెలంగాణ పాఠశాల విద్యాశాఖ సంపూర్ణ సహకారాలను అందించింది. కేవలం తెలుగు భాషలో మాత్రమే కాకుండా ఇంగ్లీషు, హిందీ ఉర్దూ భాషల్లో కథ ప్రక్రియలతో పాటు మరికొన్ని ప్రక్రియల్లో రచనలు చేయడం బహుశా దేశ చరిత్రలోనే రికార్డు అనడంలో ఎంత మాత్రం లేదు.
మానవుడికి ప్రకృతికి ఉన్న సంబంధాలు అనుబంధాలను నమ్మినటువంటి ఈ బడి పిల్లలు పిల్లల కోసం పిల్లల చేత రాయబడిన" బాలల కథ సంపుటి" మన ఊరు -మన చెట్లు బాలలు వారి ఊహాలోకంలోకి పోయి వారి అనుభూతుల్ని అనుభవాలను తమ కళ్ళ ముందు కనపడుతున్న పచ్చటి పాడిపంటలతో కళకళలాడుతున్న ఊరును చూసి తమ ఆలోచనలకు చక్కటి రూపం ఇచ్చారు. ఏం కావాలని కోరుకుంటున్నారో తమ కలాల ద్వారా అక్షర రూపంలో ఇచ్చారు. ఆహారం నీరు గాలి ఆవశ్యకతను విద్యార్థులు ఈ చిన్న వయసులోనే అక్షర లక్షల యజ్ఞంలో మొలకలు వేసి భవిష్యత్తులో మహా వృక్షాలుగా మారతారు అని నమ్మకం ఉంది. మెదక్ జిల్లా పాఠశాల విద్యార్థులు రాసిన మన ఊరు మన చెట్లు కథల పుస్తకంలో మొత్తం 34 కథలు ఉన్నాయి ప్రతి కథ పర్యావరణాన్ని పరిరక్షించాలని తెలియజేస్తూ రాసిన వర్షాలు కురవాలంటే చెట్లను పెంచాలి నాటాలి అనే నీటితో ప్రతి విద్యార్థి తమ ఆలోచనలకు జగన్ పెట్టి అక్షర రూపం దాల్చారు.
"చెట్లకు కోపం వస్తే" అనే కథలో కే. రేవతి రాయిలాపూర్ విద్యార్థిని చెట్లు సంతోషంగా ఉంటేనే అందరు సంతోషంగా ఉంటారు .అదే చెట్లకు కోపం వస్తే ప్రజలకు కరువు తప్పదు అనే సందేశంతో కథ రాయడం అభినందనీయం. దీని ద్వారా చెట్లకు కోపం రాకుండా మనుషులు ప్రవర్తించాలి అనే విషయం ఈ కథను చదువుతే తెలుస్తుంది. మరో చక్కటి కథ" రేపటి కోసం" మన తల్లిని చూసినట్టే చెట్లను కూడా చూసుకోవాలి .మన స్నేహితులకు కూడా చెట్లను నాటాలని చెప్పాలనే సందేశం తో అంజన్ కుమార్ చక్కగా కథ రాశాడు.
శిరీష "పచ్చటి ఊరు "లో చెట్లను ఎంతో చక్కగా పెంచాలి నరకకూడదు గాలి నీడ చెట్ల నుండే వస్తుంది కదా. అందుకే బడిలో, ఇంటి ముందు, పొలం దగ్గర చెట్లను నాటాలి అనే తెలియ జెప్పే ప్రయత్నం చేసింది . చెట్లు ఉండడంతోనే గాలి నీడ వస్తోంది. అందుకే అందరి చేత చెట్లను నాటించాలనే విషయం చక్కగా వివరించింది.
మహేశ్వరి రాసిన "డాక్టర్ చెట్టు "కథలో దేనిని పనికిరాదు అనుకోకూడదు. ప్రతి ఒక్క చెట్టు విలువైనది. ప్రకృతిని రక్షించే చెట్టును మనం నరకకూడదు ,అంటూ చెట్ల ఆకులతో ఔషధాలు తయారుచేసి మన రోగాలు నయం చేసుకోవచ్చు అనే విషయం చెప్పే విధానం చాలా బాగుంది.
ఇంకా చెట్లతో స్నేహం, జీవనాధారం, చెట్టు నా నేస్తం ,ఆసరా, ఆలోచనల చెట్టు మొదలగు కథలను కూడా పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా విద్యార్థులు కథలను రాయడం అభినందనీయం ఈ సందర్భంగా చిన్నారులకు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరెన్నో చక్కటి కథలు రాయాలని ఆకాంక్షిద్దాం. ఈ పుస్తకంలో మొత్తం పేజీల సంఖ్య 64.
పుస్తకం ముఖచిత్రం అందంగా ఆకర్షణీయంగా విద్యార్థి పచ్చని చెట్టు గురించి రాస్తున్న చిత్రం చాలా బాగుంది.

**పుస్తక ప్రతులకు: తెలంగాణ సాహిత్య అకాడమీ , కళాభవన్ రవీంద్ర భారతి , హైదరాబాద్**

**సమీక్షకులు:**
**యాడవరం చంద్రకాంత్ గౌడ్ 9441762105**

# అట్టడుగు జీవితాల సంఘర్షణలు ఈ కథలు



రొటీన్ కథలకు భిన్నంగా మనం చూడని, మనకు తెలియని వైవిధ్యభరితమైన నేపథ్యాలతో అట్టడుగు వర్గాల జీవితాల్లోని మూలాల్ని స్పృశిస్తూ ఆ జీవితాల్లోని నిరంతర సంఘర్షణను చిత్రిస్తూ సీరియస్ కథాసంవిధానంతో ఆ జీవనదృశ్యాలను కథలుగా పలుకోణాల్లో ఆవిష్కరిస్తూ పి. శ్రీనివాసగౌడ్ వెలువరించిన తాజా కథాసంపుటి 'మార్జినోళ్లు'. స్వతహాగా కవి, అనువాదకుడు అయిన ఈ రచయిత కలం నుంచి వెలువడిన తొలి కథాసంపుటి ఇది.

పీడిత, తాడిత జీవితాల లోతుల్లో చోటుచేసుకున్న పలు సమస్యలే ఈ కథల చుట్టూ అల్లుకున్నాయి. మనిషి నిరంతర జీవన సంఘర్షణలో ఎదు-రయ్యే సందర్భాలూ, సన్నివేశాలూ ఈ కథలను ముందుకు నడిపించి వీటికి నిండుదనాన్ని చేకూర్చాయి. ఈ కథల్లోని నేపథ్యాలు ఈ రచయిత తిరుగాడిన ప్రదేశాలు కావడం వల్ల వీటిలో సహజత్వమూ చోటుచేసుకుంది. నోటి దగ్గరికొచ్చే కూడును అడ్డుకునేందుకు ప్రయత్నించే మానవ మనస్తత్వాన్ని ఎదు-ర్కోవడానికి సిద్ధపడే మహిళ ఆత్మవిశ్వాసం, రైల్వే మార్జిన్లో తాము వేసుకున్న గుడిసెల్ని అధికారులు ప్రొక్లెయిన్లతో కూల్చివేయించినప్పుడు 'చెదిరిన కోడిపెట్టల్లా కకావికలమై దిక్కుతోచక కాళ్లు, కాళ్లు తొక్కుకుంటూ లగెత్తిన' మార్జినోళ్లు రాజకీయనాయకుడి బంజరు భూమిలో వేసుకున్న గుడిసెల్నినిలబెట్టుకోవడానికి వారిలో ఐక్యతారాగాన్ని ప్రసరించిన వారి నాయకుడి ధైర్యసాహసాలు, చంటిబిడ్డ ఆలన కోసం చీకటిజీవితం గడిపే య-ువతి పోలీసుల అకృత్యానికి గురై తన బిడ్డను పోగొట్టుకుంటే అమెకు అండగా నిలవడానికి సిద్ధపడిన ఆమె కస్టమర్ గా వచ్చిన యువకుడి మానవత్వం, మనిషి సెంటిమెంట్లను దెబ్బతీసేవిధంగా, మనిషి చనిపోయిన తరువాత శాశ్వత విశ్రాంతి పొందే సమాధులు కూడా కనిపించనివిధంగా భవంతుల నిర్మాణాలకు దారితీసే ప్రపంచీకరణ వికృతస్వరూపం... ఇవన్నీ ఈ కథలకు వస్తువులయ్యాయి.

ఈ సంపుటిలోని ఒక్కో కథలో ఒక్కో వైవిధ్యభరితమైన ఇతివృత్తం కనిపిస్తుంది. మానవ విభిన్న మనస్తత్వాలు ప్రేరేపించే భావోద్వేగాలు కనిపించే ఈ కథల్లోని పాత్రలు మనచుట్టూ తిరుగుతున్నట్టే అనిపించి మనతో మమేకమవుతాయి. దేవాలయాల వద్ద జరిగే కొబ్బరికాయల వేలంపాటల వంటి తతంగాలపై ఆధారపడి జీవించే కొన్ని బడుగు బ్రతుకులతో కమిషన్లకు కక్కుర్తిపడే అధికారులు ఎలా ఆడుకుంటారో 'దేవుళ్లాట' కథలో చూస్తాం. 'ఓసి నీదేముందే. నీకన్నా నరకబాధలు పడే వోళ్లు లక్షలాదిమంది వున్నారే తల్లీ ఈ లోకంలో. వాళ్లతో పోలిస్తే నీదెంత అయినా నువ్వేనా ఏది మీ అమ్మ పడలేదా? వాళ్ల అమ్మ పడలేదా? వాళ్ల అమ్మమ్మలు పడలేదా?'.. అంటూ ఒక మహిళ పీటముడి లాంటి సమస్యను పరిష్కరించడానికి పక్కింటి మహిళ ఆమెలో ఆత్మవిశ్వాసాన్ని కలిగించే వైనం 'పీటముడి' కథలో కనిపిస్తుంది. గాలికి లేచిన ఆకుల్లా కొన్ని జీవితాలు పరిస్థితులనే సుడిగాలికి ఎలా కొట్టుకుపోతాయో విడమరచి చెప్పిన కథ 'గాలికి లేచిన ఆకులు'. యువకుడి జీవితంలోకి అతిథిలా వచ్చి తన చీకటి జీవితం గురించి చెప్పుకోలేక అతనినుంచి సాయం పొంది 'నేనిప్పుడు జీవిస్తున్న జీవితంలో నీలాంటి మంచి మనిషికి స్థానం లేదు. ఈ అబద్ధాల జీవితంలో ఒకేఒక ఓదార్పు నువ్వు' అని ఉత్తరం రాసి అతని జీవితం నుంచి నిష్క్రమించే మహిళ ఈ కథలో కనిపిస్తుంది. ఆ గాలి ఏమిటో ఆలోచించినప్పుడు మన గుండెలు బరువెక్కిపోతాయి. తనకిష్టం లేకపోయినా కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో, బాధ్యతకు కట్టుబడిపోయి అయినవాళ్ల బాగోగుల్ని చూడడానికి నిర్ణయించుకునే యువకుడి మనస్తత్వాన్ని చిత్రించిన కథ 'రెటమతం మడిసి'. దేవుడి పేరిట జరిగే తిరునాళ్లలో ఆకతాయిలు చేసే నేరాలను, అత్యాచార యత్నాలను రికార్డు చేసింది 'తిరునాళ కథ'.

ఈ సంపుటిలోని కథలన్నింటిలోకి ఒక ప్రత్యేక అనుబంధానికి ప్రాధాన్యతనిచ్చి ప్రత్యేకంగా నిలిచిన కథ 'నా కొడుకు లచ్చిమి'. పశువుతో మనిషికి వున్న అనుబంధానికి అద్దం పట్టిన కథ ఇది. మూడు దశాబ్దాల క్రితం వర్షాధారిత రాయలసీమ ప్రాంత రైతులు పశువుకు ఎంత ప్రాధాన్యతనిస్తారో తెలుపుతూ పి. రామకృష్ణారెడ్డి(పెన్నేటి కథల ఫేమ్) వెలువరించిన 'బట్టకోడె' కథను గుర్తుచేస్తుంది కథ. ఆ పశువుతో ఆ రైతులు ఏర్పరచుకునే అవినాభావ సంబంధాన్ని తానెంతో ప్రాణప్రదంగా పెంచుకున్న ఎద్దు ముసల్దయిపోయి జబ్బుపడినప్పుడు దానిని కోతకు ఇవ్వలేక పూడ్చిపెట్టడానికి సన్నద్ధమయ్యే దాని యజమాని పాత్ర ద్వారా చక్కగా వివరించారు. ఇప్పుడీ కథలోనూ అలాంటి అనుబంధమే కనిపిస్తుంది. ఈ సందర్భంగా దశాబ్దం క్రితం డాక్టర్ వీ ఆర్ రాసాని రచించిన 'బుస్సీ ఫెలస్' అనే కథ కూడా గుర్తుకువస్తుంది. గుర్రపుబండిని తోలుకొని బతికే ఒక ముస్లిం వృద్ధుని జీవితానికి, ఆ కుటుంబానికి ఆధారమైన గుర్రానికీ(బుస్సీ ఫెలస్) మధ్య గల అనుబంధాన్ని చిత్రించిన కథ ఇది. గుర్రం పట్ల ఆ వృద్ధునికి గల భావోద్వేగాల వంటి భావోద్వేగాలే పై రెండు కథల్లోని పాత్రల్లోనూ కనిపిస్తాయి. ప్రస్తుత కథలో ఒక బాలింత అయిన కుమార్తె పట్ల తల్లి ఎన్ని జాగ్రత్తలు తీసుకుంటుందో ఆవిధంగా తానెంతో ఆత్మీయంగా చూసుకునే సూడిబర్రె కనిపించకపోవడంతో రవణం పిన్ని తల్లడిల్లిపోతుంది. దానికోసం ఊరంతా వెతికిస్తుంది. చివరికి పాలుపోసే నాగిరెడ్డి బర్రెల దొడ్డిలో సూడిబర్రె వున్నట్టు ఆమె తెలుసుకున్నా ఆ సూడిబర్రె మనసెరిగి ఇంకా కొద్దిరోజులు తమ బర్రెను ఆ బర్రెలతోనే వుండనివ్వడానికి నిర్ణయించుకోవడం ఈ కథలోని ట్విస్టు. బ్రాందీషాపుల్లో గ్రుడ్ల వ్యాపారం చేసే ఎంకటమ్మ, తులసమ్మ, కనకయ్య, వ్యాన్లో సరుకు సరఫరా చేసే మల్లేశ్వరరావు బ్రతుకులు ప్రభుత్వాలు, పాలసీలు మారిపోవడంతో ఎంతగా చిన్నాభిన్నం అవుతాయో సమకాలీన సామాజిక స్పృహతో తెలియజేసిన కథ 'దిక్కు తలియని పక్షులు'. ఒక భూమి కొనుగోలువ్యవహారం మనిషిని ఎంతగా ఆశనిరాశల్లో కొట్టుమిట్టాడిస్తూ పరిస్థితుల ప్రాబల్యంతో చివరికి ఎలా నిరాశలో ముంచేస్తుందో తెలిపే కథ 'వ్యవహారం'. పెద్దలు తమ స్వార్థం కోసం, తమ రాజకీయం కోసం పిల్లల మనసుల్లో నాటే ద్వేషపు విత్తు చెట్టై, మానై, ఎన్ని ఊడలుగా విస్తరిస్తుందో, మనుషుల మధ్య ఎంతగా విద్వేషాల్ని రెచ్చగొడుతుందో, ఎన్ని విపరీత పరిణామాలకు దారితీస్తుందో తెలిపే కథ 'కదిలిపోతున్ననేల'.

ఇంకా కరోనా కల్లోల కలవరంలో, కట్టడిలో బతుకులు చితికిపోయి ఎవరెవరు ఎటువైపో చెదిరిపోయే కూలీలూ ఇందులోని కథలో కనిపిస్తారు. తన మూగ కూతుర్ని ఉద్దేశించి 'అవునే పిచ్చి మొకమా. నేను అన్ని విష్యాలు కనుక్కునే వచ్చాను. ఇప్పుడు నువ్వెళ్లి ఆపరేషన్ షేయిత్తవు. అమ్మాయికి మాటలొస్తాయి. సరే బానే వుంది. ఆ తర్వాత సంగతేంది అని. అమ్మాయికి మాటలొత్తే దాని బాగా చదివియ్యాల. బాగా చదివించిన తరువేత దానికి బాగా చదువుకున్న మొగుడ్ని దేవులాడి తేవాలి. కట్నాలు, బొట్నాలని వేలకువేలు కుమ్మరియ్యాలి' అని ఆలోచించే తండ్రి మనస్తత్వమూ కనిపిస్తుంది. సామాజిక సంక్షోభంలోంచి ఉద్భవించిన ఈ కథలు మనల్ని ఆలోచింపజేస్తాయి. వర్తమాన సమాజంపై ఎన్నో ప్రశ్నలు సంధించి వాటి సమాధానాల కోసం ఆరాటపడుతుంటాయి. అందుకే ఇవి అందరూ చదవదగిన కథలు.

**- డాక్టర్ కొత్వాలు అమరేంద్ర ( 9177732414)**
**మార్జినోళ్లుజి పి, శ్రీనివాసగౌడ్ కథాసంపుటి, పుటలు 144, వెల రూ.200, ప్రచురణ. అన్వీక్షికి పబ్లిషర్స్, మొబైల్: 9949429449**

# కవిత స్వర విన్యాసం అశ్రుస్వరం



కవిత్వం సామాజిక చైతన్య స్ఫూర్తిని నింపే అక్షరం ప్రవాహం. కవిత్వం లలిత కళా రంగంలో ఒక స్ఫూర్తిదాయకమైన అంశం. ఈ కవిత్వంతో పాటు శాస్త్రీయ సంగీతం చిత్రకళ నాటకం నృత్య ప్రదర్శనలు జానపద కళలు మిమిక్రీ గజల్ మొదలైన జానపద కళారూపాలు సమాజానికి స్ఫూర్తిని చైతన్యాన్ని అందిస్తున్నాయి. ఈ జానపద కవిత కళ రూపాలను గత నాలుగు దశాబ్దాల కాలంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి ప్రస్తుత సూర్యాపేట జిల్లాలో ఈ కలలకు ప్రాణం పోస్తూ కలలను పోషిస్తున్న ప్రముఖ కవి సామాజిక చైతన్య స్ఫూర్తి బహుముఖప్రజ్ఞాకు, పర్యాయపదం పెద్దిరెడ్డి గణేష్ . తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తరువాత సూర్యాపేట జిల్లాలో జానపద కళా పోషకుడుగా, కవితా సంపాదకుడుగా, సూర్యాపేట పట్టణ బ్రాండ్ అంబాసిడర్ గా, తనదైన శైలిలో సమాజానికి కవితాపరమైన సాహితీపరమైన సేవలందిస్తున్న పెద్దిరెడ్డి గణేష్ గారి కలం నుంచి జాలువారిన జీవిత తాత్విక అక్షర రూపమే అసురస్వరం.అశ్రుస్వరం కవిత సంపుటి జీవితానికి సంబంధించిన అనేక సామాజిక అంశాలను, కుటుంబం, ప్రకృతి, మానవ సంబంధాలను అందంగా చిత్రీకరిస్తుంది. ఈ కవితలలో రచయిత తన భావోద్వేగాలను, ఆలోచనలను స్పష్టంగా వ్యక్తపరచడానికి శక్తివంతమైన భాషను ఉపయోగించాడు. కొన్ని కవితలు ప్రియమైన వ్యక్తుల నుండి విడిపోవడం వల్ల కలిగే బాధను వ్యక్తపరుస్తాయి. కొన్ని కవితలు ప్రకృతి యొక్క అందం, శక్తిని వర్ణిస్తాయి.
పెద్దిరెడ్డి గణేష్ శక్తివంతమైన భాషను ఉపయోగించి తన భావోద్వేగాలను, ఆలోచనలను స్పష్టంగా వ్యక్తపరచడంలో నైపుణ్యం కలిగి ఉన్నాడు. అతను చాలా సరళమైన భాషను ఉపయోగిస్తూనే, అందమైన వాక్యాలను రూపొందించగలడు.
రెండు ఊపిరితిత్తుల్లోకి/రెండు వాయుగోళాలని/ఆవాహన చేసుకుని/పూరించిన బుగ్గల తో/అతని అసమాన స్వర విన్యాసం శ్రోతల్ని/ఓ తన్మయ ప్రపంచంలోకి తీసుకెళ్తుంది/ఈ ప్రపంచాన్ని ఆశీర్వదిస్తుంది/అని దేశ విదేశాలలో భారతీయ సంగీతానికి అత్యంత ప్రాచుర్యం సంపాదించిన కర్ణాటక విధ్వాంసలు పద్మశ్రీ పత్రి గోపాల్ నాథ్ స్మృతిలో కవిత్వాన్ని పూరించారు పెద్ద రెడ్డి గారు. అంతరాంతర ఆకాశ శూన్యాల్లో/ఆలోచనల మబ్బుల మధనం జరగాలి/లోపల్లోపలి పొరల మధ్య అనుభవాల/అల్పపీడనంతో అనుభూతుల గాలులు వీయాలి/అప్పుడు గాని/చినుకు చినుకుగా/అక్షర జల్లు భువి చేరుతుంది/ప్రశాంతంగా సాగే పాట నది ఓ మలుపులో/ఇరుకైన ఇరుగట్లను ఉరుసుకు సాగుతూ/చిత్త చివరి ప్రవాహ ప్రయాణంలో/చిన్న చిన్న పాయలుగా చీలి/జన సముద్ర హృదయాలలో సంగమిస్తుంది/అంటూ పాట నదీ ప్రవాహానికి తన కవిత్వాన్ని క్రోడీకరించారు పెద్దిరెడ్డి గారు. కాలాన్ని కలాన్ని నమ్ముకున్న వాణీ/పొద్దుతో లేచి రాత్రి నిద్ర పోయేదాకా/గడియారం ముళ్ళు ముడేసుకుని/లాభనష్టాలతో పని లేని రోజుల్ని/వేడుకలు వేదనల కావిడిని/సమతూకంగా మోసుకుపోతూ/ప్రతిరోజు మళ్లీ కొత్తగా పుట్టే నాకు/రోజు పుట్టినరోజు పండగే/జీవిత గమ్యంతో జీవన గమనముతో ప్రయాణం చేసేవాడికి రోజు పుట్టినరోజు అంటూ పెద్దిరెడ్డి గారి కవిత ఆలోచన ఆలోచింపజేస్తుంది. సముద్రానికి నాకు మధ్య/ఏదో పేగు బంధం ఉందనుకుంటా/సముద్రం ముందు నిలబడతాను/తన అలల చేతులతో అల్లుకొని/నన్ను ఉక్కిరి బిక్కిరి చేస్తుంది/అప్పుడు నాలో ఒక సముద్రం/బయట ఒక సముద్రం/ఆవేశంతో ముందుకు వచ్చేవి కొన్ని/సంయమనంతో మధ్యలోనే వెనక్కి తగ్గేవి కొన్ని/మనకు తెలియకుండానే దొంగ దెబ్బ తీసేవి కొన్ని/మనుషుల నైజాలకు/మారురూపాల్లా ఉంటాయి కెరటాలు/నాకే కాదు సమస్త మానవాళికి/సముద్రంతో పేగు బంధం ఉంది. అంటూ సముద్రంలో వచ్చే అలలు జీవితంలో ఎదురయ్యే సుఖదుఃఖాలతో మిళితమై ఉన్న జీవన సత్యాన్ని కవిత్వీకరించారు పెద్ద రెడ్డి గారు. యుగాంతపు విషగాలులు/ప్రపంచాన్ని కమ్ముకుంటున్న వేళ/మన ముని వాకిట ఈ పొద్దున/ఉగాది చిగురుటాశ తొడిగింది/అనాది కాలంలో ఎన్ని యుగాంతాలు ఉన్నాయో/అన్ని ఉగాదులు ఉన్నాయి/సరికొత్త మానవయ్య అద్భుత రసాయనాన్ని/షడ్రుచుల ఉగాది పచ్చడిలా మేలవించి/మానవాళికి అందరికీ మహాదానందంగా పంచుదాం/అంటూ తెలుగు సంవత్సరాది ఉగాది యొక్క విశిష్టతను జీవిత కాలచక్రంలో కష్టసుఖాలను షెడ్రుషులతో మిళితం చేసి కవిత్వీకరించారు. ఎక్కడ ఎప్పుడు ఎట్లా మొలుస్తుందో విత్తనం/కాలం పొత్తిళ్లలో మొలకెత్తి చిగురు తొడుకుతుంది/రంగురంగుల రెక్కల పక్షులకు/స్థిరనివాసం విలాసం ఆ చెట్టు/సకల చర జీవులకు ఆచర స్థావరం చెట్టు/ఊరంటే మన ఉనికి/ఊరంటే మన తల్లి వేరు/చెట్టుకి మనిషికి ప్రకృతికి ఉన్న సంబంధాన్ని అనుబంధాన్ని తెలియజేస్తూ మన తల్లి వేరు మన చెట్టు మన చెట్టే మన ఊరు మన చుట్టూ మన ఊరు చుట్టూ చెట్టు ఉంటేనే జీవితానికి ఆనందం ఆరోగ్యం అనే విధంగా ఊరు చెట్టు కవితను రాశారు. అప్పుడప్పుడే/ఊహలు పొటమరిస్తున్న బాల్యంలో/ఎప్పుడో సరిగా గుర్తు లేదు కానీ/ఓ లేత మృదుస్వరం పాటగా/నా మీద చిరుజల్లులుగా కురిసిపోయింది/అతని పాటతో నాకు/ఎన్నెన్ని జన్మల బంధమో తెలియదు కానీ/రుతుభేదం లేని గాన ధారలై/నాపై నిరంతరము కురవాల్సిందే/నేనో కొమ్మ రెమ్మల తరువై/చిరువు శిరస్సు వంచి/తన్మయంగా మొక్కాల్సిందే/పాటకి ప్రభావమైనటువంటి తన మనసుని కవిత్వీకరించారు పెద్ద రెడ్డి గారు. పొద్దున్నే తోటలోకి/ఓ పాలపిట్ట వచ్చి వాలింది/వస్తూ వస్తూ ఆకాశాన్ని కాస్త చిదిమి/తన రెక్కలపై పూసుకు వచ్చింది/ఆటవిడుపుగా అరణ్యాలను వదిలి/జనారన్యా లలోకి వచ్చిందేమో/ఆకాశం ఒక రెక్క భూగోళం మరొక రెక్కగా చాచి/అవధులు లేని ఆనందం అంబరాన్నే కాదు/పాలపిట్టల పాలపుంతవరకు పయనం కట్టొచ్చు కదా/భూమి ఆకాశాలను తన ఇష్టానుసారంగా తిరిగి వచ్చే ప్రశాంతమైన జీవనాన్ని గడుపుతున్న పాలపిట్ట యొక్క ప్రాధాన్యతను తన కవితా సంపుటిలో పొందుపరిచారు. బతుకమ్మ పండుగ0టేనే/పది కాలాలు అందరూ చల్లగా బతకాలని/దీవిస్తూ బతుకు నిచ్చేది బతుకనిచ్చేది/రంగు రంగు పూలు రకరకాల పూలు/ఒక్కచోట కొలువై ఆటపాటల పండగయ్యేది/కష్టసుఖాలు కలిసి పంచుకుంటూ/బ్రతుకు నిచ్చే బ్రతకనిచ్చే పెద్ద బతుకమ్మ మా ఊరు/అని ఊరే ఒక బతుకమ్మ తెలంగాణ సంప్రదాయం సంస్కృతితో మిళితమైన ప్రకృతి పండుగ బతుకమ్మ పండుగ అదే మన తెలంగాణ పూరి పండగ అని రచయిత తెలంగాణ సాంప్రదాయ సంస్కృతిక వారసత్వాన్ని ఊరితో ముడి పెట్టి లోతైన కవిత్వాన్ని అందించారు. యుద్ధం ఎప్పుడు ఆగినట్లు గుర్తులేదు/ఏ పక్క నుండి ఏ శత్రువు దాడి చేస్తాడో/ఎటువైపు అడిగేస్తే/ఏ ప్రమాదం పొంచి ఉంటుందో ఊహకందదు/క్షణక్షణం అప్రమతమై చరించాల్సిందే/శ్వాస ఉన్నంత వరకు సాగే యుద్ధం/బ్రతికి ఉన్నంతకాలం బ్రతికే యుద్ధం/అంటూ జీవితమే ఒక యుద్ధరంగం నిరంతరము మనతో మనము యుద్ధం చేస్తూనే ఉండాలి ఈ సమాజం అనబడకై అనే నినాదంతో యుద్ధం అనే కవితని జీవిత తాత్వికతతో ముడిపెట్టారు. లోపల అంతా శిథిలమై చీకట్లు కమ్మినాక/పైకి తళుకులీనే తన్మయత్నం ఎట్లా కనిపిస్తుంది/మహావృక్షంగా ఆకాశమంత ఎదిగిన చెట్టు లక్షణం/సమస్తము దాని విత్తనంలోనే దాగి ఉన్నట్టు/మన అంతరాంతరాలలో ఉన్న శుప్త చైతన్యమే/జీవనోత్సాహ అనుభవమై ముందుకు నడిపేది/అందుకే మన లోన ప్రయాణం ప్రశాంతమైతేనే/బయటి ప్రపంచం ఆహ్లాదంగా ఉండేది/మనిషి తన లోపల తనతో తాను ప్రయాణం చేస్తేనే ఈ ప్రపంచమంతా ఆహ్లాదకరంగా ఉంటుంది లేకుంటే జీవితం ప్రమాదంలో పడుతుంది జీవిత సత్యాన్ని ఈ కవితలో చాటి చెప్పారు పెద్దిరెడ్డి గణేష్ గారు. ఈ అశ్రుర స్వరం కవితా సంపుటి తల్లావజలశివాజీ కారు బండరాళ్ల మధ్య చిన్నారి మొలక అంటూ ముందుమాటను అందించారు. పేజీ కొకఒయాసిస్సు వైవిధ్య స్వరాలతో భిన్న కంఠస్వరంతో పెద్దిరెడ్డి గణేష్ గారి కవిత యాత్రను కొనసాగించాలి అంటూ ఎమ్మీ రామిరెడ్డి గారు లోతైన విశ్లేషణ చేశారు. ఈ అశ్రుస్వరం కవితా సంపుటిని ప్రముఖ కవి. నాటక సినీ రచయిత, ప్రయోక్త, నటుడు, దర్శకుడు, లఘు చిత్ర నిర్మాత, శివతత్వ గాయకుడు, మరెన్నో రంగాలలో ప్రజ్ఞాశాలి, అమరికలు లేని స్నేహశీలి, అచ్చమైన స్వచ్ఛమైన మనిషి శ్రీ తనికెళ్ళ భరణి గారికి అంకితం ఇవ్వడం తెలుగు సాహిత్యానికి కవిత్వానికి పెద్దిరెడ్డి మనస్తత్వానికి ఇదొక అనిర్వచనీయమైన సాహితీ ప్రస్థానంగా నేను భావిస్తూ పెద్దిరెడ్డి గణేష్ గారికి అక్షర నమస్సుమాంజలీలు.

**పూసపాటి వేదాద్రి, 9912197694**



## అమిత్ షా మార్ఫింగ్ వీడియో కేసులో
# హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కేంద్ర హోంమంత్రి అమిత్ షా వీడియో మార్ఫింగ్ కేసులో హైకోర్టు శుక్రవారం కీలక మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసుపై హైకోర్టు స్టే విధించింది. ఈ కేసులో తదుపరి విచారణ చేయవద్దని తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఎలాంటి ముందస్తు చర్యలు తీసుకోకుండా ఆదేశాలు జారీ చేయాలని కాంగ్రెస్ నేతలు పిటిషన్ దాఖలు చేశారు. సతీష్ తరవు న్యాయవాది ఈరోజు లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ను విచారించిన హైకోర్టు ఎలాంటి ముందస్తు చర్యలు తీసుకోవద్దని ఆదేశాలు జారీ చేసింది. అనంతరం తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది. కఠిన చర్యలు తీసుకోవద్దంటూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అమిత్ షా వీడియో మార్ఫింగ్ కేసు నిందితులను పోలీసులు నాంపల్లి కోర్టు ఎదుట హాజరుపరిచారు.

వీరికి నాంపల్లి కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. రూ.10వేల పూచీకత్తుపై బెయిల్ ఇచ్చింది. ప్రతి శుక్రవారం, సోమవారం విచారణకు ఆదేశాలు కావాలని నాంపల్లి కోర్టు ఆదేశాలు జారీ చేసింది. అయితే ఇప్పుడు హైకోర్టు తదుపరి విచారణ చేయవద్దని మధ్యంతర ఆదేశాలు జారీ చేసింది.

# పీవోకే స్వాధీనానికి బలవంతం అక్కర్లే


- జమ్మూకశ్మీర్‌లో పరిస్థితులు మెరుగయ్యాయి
- రాహుల్‌పై పాక్ ప్రశంస ఆందోళనకరం
- ఎన్నికల్లో లబ్ధి కోసం కాంగ్రెస్ అనేక దుష్ప్రచారాలు
- 400 సీట్లు పక్కాగా ఎన్డిఏ గెలవబోతోంది
- ఎట్టిపరిస్థితులలో రిజర్వేషన్లను తొలగించబోం
- భాజపా నేత, కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్



డిల్లీ: పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ ను భారత్ ఎప్పటికీ వదులుకోబోదని రక్షణశాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ పునరుద్ఘాటించారు. అలాగే భారత రాజ్యాంగాన్ని మార్చే ఉద్దేశం భాజపాకు లేదన్నారు. ఎన్నికల్లో లబ్ధి కోసం కాంగ్రెస్ అనేక దుష్ప్రచారాలు చేస్తోందని విమర్శించారు. లోక్సభ ఎన్నికల నేపథ్యంలో పీటీఐకి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన అనేక అంశాలపై మాట్లాడారు. పీవోకేను బలవంతంగా స్వాధీనం చేసుకోవాల్సిన అవసరం లేదని రాజ్నాథ్ అన్నారు. కశ్మీర్ అభివృద్ధిని చూసి అక్కడి ప్రజలే తమంతట తాముగా భారత్లో భాగం కావాలని కోరుకుంటున్నారని తెలిపారు. జమ్మూకశ్మీర్లో పరిస్థితులు గణనీయంగా మెరుగయ్యాయని పేర్కొన్నారు. అక్కడ (సాయుధ దళాల ప్రత్యేక అధికారాల చట్టం) అవసరం లేదని చెప్పారు. దాన్ని ఎత్తివేసేందుకు సమయం సమీపించిందని వెల్లడించారు. ప్రస్తుతానికి ఈ అంశం కేంద్ర హోంశాఖ పరిధిలో ఉందని, అక్కడే తగిన నిర్ణయాలు తీసుకుంటారని తెలిపారు. త్వరలో జమ్మూకశ్మీర్లోనూ అసెంబ్లీ ఎన్నికలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. అయితే, ఎప్పుడనేది మాత్రం నిర్దిష్టంగా చెప్పలేదు. భాజపా ప్రభుత్వం ఎప్పటికీ రిజర్వేషన్లను తొలగించబోదని రాజ్నాథ్ హామీ ఇచ్చారు. రాజ్యాంగాన్ని కూడా మార్చబోదన్నారు. రాజ్యాంగ పీఠికను సైతం సవరించేది లేదని స్పష్టం చేశారు. ఓట్ల కోసం ఈ అంశాల్లో కాంగ్రెస్ అసత్యాలు ప్రచారం చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ 80 సార్లు రాజ్యాంగాన్ని సవరించిందని.. ఎమర్జెన్సీ సమయంలో పీఠికనూ మార్చిందని తెలిపారు. ప్రజల్లో విశ్వాసాన్ని నింపి వారి మద్దతు పొందాలని.. భయం ద్వారా కాదని హితవు పలికారు. భాజపా మరోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని సమూలంగా మార్చేస్తారంటూ కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ప్రచారంలో ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. ప్రజలను ప్రభావితం చేసే సామర్థ్యం రాహుల్ గాంధీకి లేదని రాజ్నాథ్ విమర్శించారు. దీంతో హిందూ-ముస్లింల మధ్య విభజనకు కాంగ్రెస్ యత్నిస్తోందని ఆరోపించారు. తద్వారా ఎన్నికల్లో లబ్ధి పొందాలనుకుంటోందన్నారు. మూడోసారి అధికారంలోకి వస్తే ఉమ్మడి పౌర స్మృతి, ఒకే దేశం-ఒకే ఎన్నికల వంటి విధానాలను అమలు చేస్తామని చెప్పారు. కాంగ్రెస్ చెబుతోన్న సంపద పంపిణీ వల్ల తీవ్ర పరిణామాలు ఉంటాయని తెలిపారు. అర్జెంటీనా, వెనిజువెలాలో ఆ దిశగా చేసిన ప్రయోగం బెడిసికొట్టిందని పేర్కొన్నారు. రాహుల్ గాంధీని పాక్ మాజీ మంత్రి ఫవాద్ హుస్సేన్ ప్రశంసించడం తీవ్ర ఆందోళన కలిగించే విషయమని రాజ్నాథ్ అన్నారు. భారత ఎన్నికలను ప్రభావితం చేసేందుకు పాక్ యత్నిస్తోందని.. కానీ, దానికి అంత సామర్థ్యం లేదని కొట్టిపారేశారు. ఈసారి ఎన్డీయే కూటమి కచ్చితంగా 400 సీట్లు గెలుచుకుంటుందని రాజ్నాథ్ ధీమా వ్యక్తం చేశారు. భాజపా సొంతంగా 370 స్థానాల్లో విజయం సాధిస్తుందన్నారు. క్షేత్రస్థాయి పరిస్థితులను క్షుణ్నంగా పరిశీలించిన తర్వాతే ఈ అంచనాకు వచ్చామని తెలిపారు. ఉత్తర్ప్రదేశ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, అస్సాం, ఝార్ఖండ్లో తమ సీట్లు గణనీయంగా పెరుగుతాయన్నారు. తమిళనాడులోనూ కొన్ని స్థానాలు గెలుస్తామన్నారు. ఛత్తీస్గఢ్లో పూర్తిగా భాజపా ఆధిపత్యం కొనసాగుతుందని ధీమా వ్యక్తం చేశారు. మహారాష్ట్రలో సీట్లు తగ్గొచ్చా అన్న ప్రశ్నకు బదులిస్తూ.. కొన్ని చోట్ల సర్దుబాట్లు తప్పవని వ్యాఖ్యానించడం గమనార్హం.

# రాయల్ బరేలిలో రాహుల్ ఓటమి ఖాయం


## కేంద్ర హెూంమంత్రి అమిత్ షా



బొడేలీ, వంసదా (గుజరాత్): ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్గాంధీ రెండు స్థానాల నుంచి బరిలో దిగడంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా విమర్శలు గుప్పించారు. రాయ్బరేలీలో రాహుల్ భారీ తేడాతో ఓడిపోవడం ఖాయమంటూ జోస్యం చెప్పారు.

గుజరాత్లోని ఛోటా ఉదయ్పుర్ జిల్లా బొడేలీ పట్టణంలో శనివారం నిర్వహించిన ప్రచార సభలో ఆయన ప్రసంగించారు. 2019 నాటి ఎన్నికల్లో అమేఠీలో ఓడిపోవడం ఖాయమని తేలడంతో రాహుల్ వయనాడ్లోనూ పోటీ చేశారు. ఇప్పుడు వయనాడ్లో పరాజయం తప్పదని గ్రహించి రాయ్బరేలీ బరిలో దిగారు. రాహుల్ అర్థం చేసుకోవాల్సిన విషయం ఏంటంటే.. సమస్య ఆయనలోనే ఉంది తప్ప.. సీట్లలో కాదు అని పేర్కొన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)ని అమిత్ షా తీవ్రంగా విమర్శించారు. దాన్ని అర్బన్ నక్సల్ పార్టీగా పేర్కొన్నారు. గుజరాత్లోని వంసదాలో ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడారు.

# శబరిమల అయ్యప్ప భక్తులకు షాకింగ్ న్యూస్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి, హైదరాబాద్ : బరిమల అయ్యప్ప దర్శనం కోసం ఇచ్చే స్పాట్ బుకింగ్లను రద్దు చేస్తున్నట్లు ట్రావెన్ కోర్ దేవస్థానం బోర్డు ప్రకటించింది. వచ్చే మండల, మకరవిళక్కు సీజన్లో వర్చువల్ క్యూ బుకింగ్ చేసుకున్నవారికే దర్శనానికి అ న ు వ ు తి ం చ న ు న ్ న ట ు ్ల పేర్కొంది. శబరిమల అయ్యప్ప స్వామి భక్తులకు షాక్! వచ్చే మండల, మకరవిళక్కు సీజన్ నుంచి స్పాట్ బుకింగ్లను రద్దు చేస్తున్నట్లు ట్రావెన్కోర్ దేవస్థానం బోర్డు తెలిపింది. శబరిమలకు భక్తుల రద్దీ దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. ట్రావెన్ కోర్ దేవస్థానం బోర్డు అధికారిక వెబ్సైట్లో ఆన్లైన్లో వర్చువల్ క్యూ బుకింగ్ చేసుకున్నవారికే దర్శనానికి అనుమతించనున్నట్లు దేవస్థానం బోర్డు అధికారులు తెలిపారు. మే 4న జరిగిన దేవస్థానం బోర్డు సమావేశంలో ఈ నిర్ణయాలు తీసుకున్నారు.

**రోజుకు 80వేల మందికి దర్శనం :** రోజుకు వర్చువల్ క్యూ బుకింగ్ ద్వారా అయ్యప్ప దర్శనానికి 80,000 మందిని అనుమతించనున్నట్లు అధికారులు తెలిపారు. మూడు నెలల ముందుగానే వర్చువల్ క్యూ బుకింగ్ చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఇంతకుముందు ఆన్లైన్ బుకింగ్ సదుపాయం 10 రోజుల ముందు మాత్రమే ఉండేది. ఇప్పుడు దాన్ని మూడు నెలల ముందు వరకు పెంచింది ట్రావెన్ కోర్ దేవస్థానం బోర్డు.

**భక్తుల రద్దీ నేపథ్యంలో :** గతేడాది డిసెంబరులో మండల పూజల సమయంలో శబరిమలకు భక్తులు పోటెత్తారు. ఈ క్రమంలో భక్తుల రద్దీని నియంత్రించడంలో దేవస్థానం బోర్డు విఫలమైంది. భక్తులకు కనీస వసతులు కల్పించలేక ఇబ్బందులు పడింది. కొందరు భక్తులు అయ్యప్ప దర్శనం చేసుకోకుండానే తిరిగి స్వగృహాలకు పయనమయ్యారు. అప్పట్లో దేవస్థానం బోర్డుపై విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో భక్తుల రద్దీ దృష్ట్యా ఈ ఏడాది మండల పూజలు, మకరవిళక్కు ఉత్సవాల సమయంలో స్పాట్ బుకింగ్లను దేవస్థానం బోర్డు రద్దు చేసింది. మరోవైపు, తిరువాభరణం ఊరేగింపు, మకరవిళక్కు సమయంలో ఆన్లైన్ బుకింగ్ను అనుమతించాలా వద్దా అనే దానిపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని బోర్డు అధికారులు తెలిపారు. శబరిమలలో రోజువారీ వేతనదారులుగా ఇతర రాష్ట్రాల వారు నియామకంపై బోర్డు చర్చించింది. పూజకు అరలీ పుష్పం వాడకంపై కూడా త్వరలో నిర్ణయం తీసుకోనున్నారు. దక్షిణ భారతదేశంలోని అతిపెద్ద పుణ్యక్షేత్రాల్లో కేరళలోని శబరిమల అయ్యప్ప దేవాలయం ఒకటి. ఈ ఆలయానికి పలు రాష్ట్రాల నుంచి మండల పూజలు, మకరజ్యోతి సమయంలో లక్షలాది మంది భక్తులు వస్తుంటారు. ఆ సమయంలో ప్రతిరోజూ 1,20,000 మందికి పైగా భక్తులు శబరిమలకు చేరుకుంటారని అంచనా. గత మండల సీజన్లో భక్తుల తాకిడి మరింత పెరిగింది. దర్శన సమయాన్ని గంట పెంచిన రద్దీని నియంత్రించలేకపోయారు.

# ప్రతి పేద కుటుంబానికి ఏటా రూ.లక్ష

- బీజేపీ రిజర్వేషన్లు రద్దు చేస్తుందని ఆరోపణ
- మేం వస్తే పరిమితి ఎత్తేసి రిజర్వేషన్లు పెంచుతాం
- నిరుద్యోగులకు శిక్షణ ఇచ్చి ఉపాధి చూపిస్తాం
- కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ హామీ



లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచి అధికారంలోకి వస్తే.. దేశవ్యాప్తంగా ప్రతి పేద కుటుంబానికి ఏటా లక్ష రూపాయలను బ్యాంకు ఖాతాలో వేస్తామని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. ప్రస్తుతం అమల్లో ఉన్న 50 శాతం రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేస్తామని.. జనాభాకు తగినట్టుగా అందరికీ రిజర్వేషన్లు పెంచుతామని ప్రకటించారు. అదే బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తుందని ఆరోపించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నిర్మల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో రాహుల్ మాట్లాడారు.

**ధనికుల కోసమే బీజేపీ పనిచేస్తుంది..**

బీజేపీ పేదల హక్కులను హరించి.. ధనికులకు ప్రయోజనం కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తుందని రాహుల్ గాంధీ ఆరోపించారు. తాము ఇప్పుడు రైతులకు రుణమాఫీ చేస్తామంటే తప్పుపడుతున్నారని.. మరి బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ పెద్దలకు రుణాలు ఎందుకు మాఫీ చేసిందని నిలదీశారు. బీజేపీ సంపన్నులకు 16 లక్షల కోట్ల మేర రుణాలు మాఫీ చేసిందని.. ఆ డబ్బును పేదలకు పంచితే ఒక్కొక్కరికి 25 వేల రూపాయలు వస్తాయని చెప్పారు.

**బీజేపీ రిజర్వేషన్లను రద్దు చేస్తుంది..**

లోక్ సభ ఎన్నికల్లో బీజేపీని గెలిపిస్తే దేశ రాజ్యాంగ్యాన్ని మార్చేస్తుందని.. రాజ్యాంగం మారితే రిజర్వేషన్లు రద్దు అవుతాయని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

తాము గెలిస్తే.. దేశంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగం పక్కాగా అందించే స్కీం తెస్తామన్నారు. యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉపాధి చూపిస్తామని.. ఏడాదిపాటు శిక్షణ, ప్రతినెలా రూ. 8,500 భృతి ఇస్తామని చెప్పారు. దేశంలో ఉన్న 30 లక్షల ఉద్యోగాల ను భర్తీ చేస్తామన్నారు.

## బ్రెజిల్‌ను
# ముంచెత్తిన వరదలు

- 60 మంది మృత్యువాత - మరో 70 మంది ఆచూకీ గల్లంతు
- దాదాపు 70 వేల మంది నిరాశ్రయులయ్యారని అంచనా
- పునరావాస కేంద్రాలకు బాధితుల తరలింపు



సావో పాలో: భారీ వర్షాల ధాటికి బ్రెజిల్ను వరదలు ముంచెత్తుతున్నాయి. దేశ దక్షిణ ప్రాంతంలోని రియో గ్రాండ్ డి సుల్ రాష్ట్రం అతలాకుతలమైంది. దాదావు 60 మంది మృతి చెందారు. మరో 70 మంది వరకు గల్లంతయ్యారు. దాదావు 70 వేల మంది నిరాశ్రయులయ్యారు. వారందరినీ పునరావాస కేంద్రాలకు తరలించారు. గత 80 ఏళ్లలో ఈ స్థాయిలో వరదలు ముంచెత్తడం ఇదే తొలిసారని అక్కడి వాతావరణ నిపుణులు తెలిపారు. ఈ ఏడాది బ్రెజిల్ను కుదిపేసిన నాలుగో విపత్తు ఇది.

జులై, సెప్టెంబరు, నవంబరులోనూ వరదల వల్ల 75 మంది మృత్యువాతపడ్డారు. తాజాగా కొన్ని ప్రాంతాల్లో నమోదైన వర్షపాతం 150 ఏళ్ల క్రితం నాటి రికార్డు స్థాయిని దాటిందని బ్రెజిల్ జియోలాజికల్ సర్వీస్ వెల్లడించింది. చాలా ప్రాంతాల్లో తాగునీటి, విద్యుత్తు, సమాచార వ్యవస్థలు స్తంభించిపోయాయి. ఫలితంగా ఆయా ప్రాంతాల్లో పరిస్థితిని అంచనా వేయడం కష్టంగా మారింది. ప్రభుత్వం పెద్ద ఎత్తున సహాయక చర్యలు చేపట్టింది. సైన్యాన్ని రంగంలోకి దించింది.




# క్రిశాంక్‌ను విచారిస్తున్న ఓయూ పోలీసులు

తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఉస్మానియా యూనివర్సిటీ పేరుతో ఫేక్ సర్క్యులర్ క్రియేట్ చేశారనే ఆరోపణలపై బీఆర్ఎస్ () సోషల్ మీడియా ఇన్‌చార్జ్ క్రిశాంక్ను పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ కేసులో అతన్ని చంచల్ గూడ జైలు నుంచి ఓయూ పోలీసులు ఈరోజు(ఆదివారం) కస్టడీలోకి తీసుకొని విచారిస్తున్నారు. మొదటగా ఉస్మానియా హాస్పిటల్లో వైద్య పరీక్షల అనంతరం ఓయూ పోలీస్ స్టేషన్‌కి క్రిశాంక్ను పోలీసులు తరలించారు.ఫేక్ లెటర్‌కు సంబంధించి క్రిశాంక్‌ను ఓయూ పోలీసులు విచారిస్తున్నారు. ఈరోజు(ఆదివారం) నుంచి... రేపు(సోమవారం) ఉదయం 11 గంటల వరకు కస్టడీలోకి తీసుకొని క్రిశాంక్‌ను పోలీసులు విచారించనున్నారు. అయితే ఈ విచారణలో కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నట్లు తెలుస్తోంది. రేపు(సోమవారం) ఉదయం 11గంటల వరకు క్రిశాంక్ పోలీసుల కస్టడీలోనే ఉండనున్నారు. నీటి, కరెంట్ కొరత అంటూ ఫేక్ లెటర్‌ని సోషల్ మీడియాలో క్రిశాంక్ సర్క్యులేట్ చేశారు. ఓయూ ఖ్యాతిని అప్రతిష్ఠపలు చేశారని క్రిశాంక్‌పై ఓయూ అధికారులు ఫిర్యాదు మేరకు పోలీసులు ఈ కేసు నమోదు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే కరెంట్, నీటి కొరత అంటూ ఓయూను క్రిశాంక్ బాధనం చేశారని అధికారులు చెప్పారు. క్రిశాంక్ కాల్ డేటా, వాట్సాప్ మెస్సేజ్‌లపై ఓయూ పోలీసులు అరా తీస్తున్నారు. క్రిశాంక్ విచారణలో గత ప్రభుత్వ పెద్దల బయటపడే అవకాశం ఉన్నట్లు సమాచారం.

# రిజర్వేషన్లపై హైకోర్టు నోటీసులు

## రాష్ట్రంలో ఎస్టీ రిజర్వేషన్లు పెంచడంపై ప్రభుత్వానికి ఆదేశాలు




తెలంగాణ బ్యూరో ప్రతినిధి, హైదరాబాదు: తెలంగాణలో ఎస్టీ రిజర్వేషన్లు పెంచడంపై ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. సర్కార్ ఇచ్చిన జీవో 33పై కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను జూన్ 28కి హైకోర్టు వాయిదా వేసింది.రాష్ట్రంలో ఎస్టీ రిజర్వేషన్లను 6 నుంచి 10 శాతానికి పెంచడంపై తెలంగాణ సర్కార్కు హైకోర్టు నోటీసులు ఇచ్చింది. ఎస్టీ రిజర్వేషన్లను పెంచుతూ ప్రభుత్వం జారీ చేసిన జీవో 33పై పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ జీవో ఆధారంగా ఫిబ్రవరిలో జారీ చేసిన నోటిఫికేషన్ కింద గ్రూప్-1 నియామక ప్రక్రియ తుది తీర్పునకు లోబడి ఉంటుందని ధర్మాసనం తెలిపింది.

ఎస్టీ రిజర్వేషన్లను 6 నుంచి 10 శాతానికి పెంచుతూ 2022లో జారీ చేసిన జీవో 33ను సవాలు చేస్తూ పి.శ్యాంసుందర్రెడ్డి, మరొకరు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు, జస్టిస్ అభినంద్కుమార్ షావిలితో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ ఫిబ్రవరి 19న టీఎస్పీఎస్సీ గ్రూప్-1 పోస్టుల భర్తీ ప్రక్రియకు నోటిఫికేషన్ జారీ చేసిందని తెలిపారు. ఇందులో ఎస్టీ రిజర్వేషన్లను 10 శాతమని పేర్కొందని హైకోర్టుకు వివరించారు. ప్రభుత్వ నిర్ణయం వల్ల రిజర్వేషన్లు 54 శాతానికి పెరిగాయని చెప్పారు. సుప్రీంకోర్టు వెలువరించిన పలు తీర్పుల ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదని పిటిషనర్ తరవు న్యాయవాది హైకోర్టుకు తెలిపారు. ఇది రాజ్యాంగంలోని అధికరణ 14, 15, 16లకు విరుద్ధమని అన్నారు. సాధారణంగా ఒక వర్గానికి రిజర్వేషన్లను పెంచాలంటే సామాజిక వెనకబాటుతనంపై అధ్యయనం చేయాల్సి ఉందని, అలా చేయకుండానే తెలంగాణ సర్కార్ ఏకపక్షంగా పెంచడం చెల్లదని వివరించారు.

గ్రూప్-1 నోటిఫికేషన్లో ఉన్న ఖాళీల్లో ఎస్టీలకు 10 శాతం రిజర్వేషన్ల కేటాయింపును రద్దు చేసేలా టీఎస్పీఎస్సీకి ఆదేశాలు జారీ చేయాలని పిటిషనర్ తరవు న్యాయవాది న్యాయస్థానాన్ని కోరారు. అనంతరం వాదనలను విన్న ధర్మాసనం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, సాధారణ పరిపాలనశాఖ, న్యాయశాఖ, గిరిజన సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శులు, టీఎస్పీఎస్సీలకు నోటీసులు ఇచ్చింది.

పూర్తి వివరాలతో కౌంటర్లు దాఖలు చేయాలని ప్రతివాదులను ఆదేశిస్తూ తదుపరి విచారణను జూన్ 28కి హైకోర్టు వాయిదా వేసింది.

# రాజ్యాంగ రక్షణ- రిజర్వేషన్ల పరిరక్షణ

- అఖిలపక్ష సమావేశం అధ్యక్షులు- బీసీ రాజ్యాధికార సమితి
- అట్టడుగు వర్గాలకు రాజ్యాంగ ఫలాలు అందకముందే రిజర్వేషన్లను ఎత్తేస్తే ఎలా ?
- రిజర్వేషన్ల ఎత్తివేత ఆరోపణలపై ప్రధాని స్పష్టత నివ్వాలి : దాసు సురేశ్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాజ్యాంగాన్ని రద్దు చేస్తారన్న చర్చను ప్రతిపక్షాలు నేడు జాతీయవ్యాప్తంగా కొనసాగిస్తున్న నేపథ్యంలో బీసీ ఎస్సీ ఎస్టీలు ఆందోళన చెందుతున్నారనీ ఈ అంశంపై స్పష్టత ఇవ్వాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంలో అధికారంలో ఉన్న బిజెపి పైన ఉన్నదని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేశ్ ప్రధాని మోదీని అప్పీల్ చేసారు. రాజ్యాంగం ద్వారా సిద్ధించాల్సిన రిజర్వేషన్ ఫలాలు నేటికీ బీసీలకు పూర్తిస్థాయిలో చెందకుండానే రిజర్వేషన్లను ఎత్తేయడం అమానుష చర్యగా అభివర్ణించారు. నేడు అస్తవ్యస్థంగా కొనసాగుతున్న రిజర్వేషన్ వ్యవస్థ వలన దేశంలోని బీసీలు ఎస్సీలు ఎస్టీలు పెద్ద ఎత్తున నష్టపోతున్నారని దాసు సురేశ్ ఆవేదన వ్యక్తం చేశారు.. బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు దక్కాల్సి ఉన్నా, మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళలకు సబ్ కోటా చెందాల్సి ఉన్నా ఇవేవీ అమలుకాకుండానే కేవలం అగ్రవర్ణాలకు మాత్రం రిజర్వేషన్లను అమలు చేయడం ద్వారా బీసీలకు తీవ్రమైన నష్టం వాటిల్లుతున్నదని స్పష్టం చేసారు.

బీసీల కంటే తక్కువ మార్కులు వచ్చిన అగ్రవర్ణ పేదలకు అలవోకగా నీట్,ఐఐటి,యూపీఎస్సీ లాంటి పరీక్షల్లో ఉద్యోగ నియామకాల్లో లబ్ధి చేకూరుతుండటం చూస్తుంటే బీసీలకు రిజర్వేషన్ల వలన ఒరిగిన ప్రయోజనం ఏమిటనే ప్రశ్న నేడు ప్రజల్లో నెలకొని ఉన్నదని తెలిపారు.రాజ్యాంగ రక్షణ- రిజర్వేషన్ల పరిరక్షణ పై మంగళవారం హైదరాబాదు బేగంపేట లోని టూరిజం ప్లాజా హోటల్ నందు రాజ్యాంగ నిపుణులు ,అన్ని రాజకీయ పార్టీలు , మేధావులు,జర్నలిస్టులు,న్యాయవాదులు,ఉద్యమకారులు,మహిళా సంఘాల నాయకుల సమక్షంలో అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించి తమకు జరుగుతున్న నష్టాన్ని లెక్కలతో సహా వివరిస్తామని, రాజకీయ పార్టీల నుండి వివరణ రాబడతామని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్ ఒక మీడియా ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రాణాలు హరిస్తోన్న వడ దెబ్బ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి, హైదరాబాద్ : రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఎండలకు తాళలేక రైతులు, దినసరి కూలీలు వడదెబ్బ తగిలి మరణిస్తున్నారు. శనివారం ఒక్కరోజే 19 మంది మృత్యువాతపడటం ఆందోళన కలిగిస్తోంది.రాష్ట్రంలో వారం నుంచి భానుడి భగభగలకు తాళలేక రైతులు, దినసరి కూలీలు, వృద్ధులు అసువులు బాస్తున్నారు. శనివారం పలు జిల్లాల్లో ఏకంగా 19 మంది మరణించారు. ముఖ్యంగా జగిత్యాల, కరీంనగర్ జిల్లాలు ఉడికిపోయాయి. జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్, ధర్మపురి మండలం జైన, కరీంనగర్ జిల్లా వీణవంకలో 46.8 డిగ్రీల గరిష్ఠ ఎండ కాసింది. కరీంనగర్ జిల్లా జమ్మికుంట, నల్గొండ జిల్లా తెల్దేవరపల్లిలో 46.7 డిగ్రీలు, నిజామాబాద్ జిల్లా జాకోరా, నారాయణపేట జిల్లా ఊట్కూరులో 46.4ల ఉష్ణోగ్రత, నారాయణపేట జిల్లా కృష్ణా మండల కేంద్రం, మంచిర్యాల జిల్లా నస్పూర్ మండల కేంద్రంలో 46.3 డిగ్రీలు, నల్గొండ జిల్లా బుగ్గబావిగడ్డలో 46.2 ఉష్ణోగ్రత నమోదైంది. హైదరాబాద్లోని పలు ప్రాంతాల్లో రికార్డు స్థాయిలో 44.3 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవ్వగా, రాష్ట్రంలోని 22 జిల్లాల్లోని 95 మండలాల్లో వడగాలులు వీచాయి.పడిపోతున్న తేమ శాతం: వాతావరణం చల్లగా ఉండాలంటే గాలిలో తేమ శాతం సమంగా ఉండాలి. కనీసం 50 శాతం ఉన్నావేడి తీవ్రత అంతగా ఉండదు. రాష్ట్రంలో తేమ శాతం కనిష్ఠ స్థాయికి పడిపోయింది. దీని వల్ల వాతావరణం పొడిబారి ఉష్ణతాపానికి దారితీస్తోంది. శనివారం రాష్ట్రంలో అత్యల్పంగా హైదరాబాద్లో 15 శాతం, మహబూబ్నగర్లో 19 శాతం నమోదైంది. ఉష్ణోగ్రత 37 డిగ్రీల సెల్సియస్ దాటితే శరీరం ఆ ఉష్ణానికి ప్రభావితమవడం ప్రారంభవుతుందని నిపుణులు అంటున్నారు. దీనినే వెట్బల్బ్ టెంపరేచర్గా పేర్కొన్నారు. ఈ సమయంలో శరీరాన్ని చల్లబర్చేందుకు చెమట వస్తుందని, తగినంత ద్రవాలు తీసుకోకపోతే వడదెబ్బకు గురవుతారని హెచ్చరిస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు వెట్బల్బ్ టెంపరేచర్కు దాదావు 9 డిగ్రీలపైన ఉన్న నేపథ్యంలో మరింత అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో భానుడి తీవ్రతతో గాలిలో తమ శాతం తగ్గిపోయింది. దీంతో వాతావరణం పొడిబారి వేడి అధికంగా ఉంటోంది. ఆదివారం నుంచి రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు కొంత మేర తగ్గుముఖం పట్టే అవకాశాలు ఉన్నాయి.కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణానికి చెందిన ఎంఈవో బత్తుల భూమయ్య(57) శనివారం తెల్లవారుజామున వడదెబ్బతో మరణించారు.

# బిజెపి గెలుపుతోనే దేశానికి న్యాయం

## ఈటల రాజేందర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: భారతీయ జనతా పార్టీ గెలుపుతోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని మల్కాజ్గిరి బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. మల్కాజిగిరి లోని జైన్ బాలాజీ నిలయం వాసుల ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొన్న ఈటల రాజేందర్. 65 రోజుల నుంచి రోజుకు 18 గంటల పాటు తిరుగుతున్నాను. ఎక్కడికి పోయినా ప్రతి దగ్గర నువ్వే గెలిచావు అని చెప్తున్నారు. కాంగ్రెస్ టిఆర్ఎస్ అభ్యర్థులకు రాజకీయాలంటే కేవలం రియల్ ఎస్టేట్ వ్యాపారం బ్రోకరిజం పైరవీలు డబ్బు ఖర్చు పెట్టడం మళ్ళీ సంపాదించుకోవడం జరుగుతుందన్నారు. మల్కాజిగిరి లోని జైన్ బాలాజీ నిలయంలోకి నన్ను అనుమతించడమే అరుదైన గౌరవంగా భావిస్తున్నాను.

నన్ను గౌరవించినందుకు మీ అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. రాజకీయ నాయకులు అంటే ఓట్లప్పుడు వస్తారు. మళ్లీ కనిపించరు అనే భావన చాలామందిలో ఉంటుంది. నన్ను పిలిచారు అంటే దానికి మొదటి కారణం నరేంద్ర మోడీ గారు యథా రాజా తన ప్రజా అనట్లు ఆయన మీకు కనెక్ట్ అయ్యారు మీ హృదయాల్లో చోటు సంపాదించుకున్నారు కాబట్టి వారితోపాటు నాకు కూడా కొంత చోటు దక్కిందన్నారు. నాకు చాలా సంతోషంగా ఉంది..65 రోజుల నుంచి రోజుకు 18 గంటల పాటు తిరుగుతున్నాను. ఎక్కడికి పోయినా ప్రతి దగ్గర నువ్వే గెలిచావు అని చెప్తున్నారు. కాంగ్రెస్ టిఆర్ఎస్ అభ్యర్థులతో నేను పోల్చుకోనవసరం లేదు.. వారెక్కడ వారి అడ్రస్ ఎక్కడ..వారి పనితనం ఎక్కడ ?

వారికి రాజకీయాలంటే కేవలం రియల్ ఎస్టేట్ వ్యాపారం బ్రోకరిజం పైరవీలు డబ్బు ఖర్చు పెట్టడం మళ్లీ సంపాదించుకోవడం తప్ప కాలికి ముల్లు విరిగితే పన్నుతో పీకే సర్వీస్ రాజకీయ నాయకుడు చేయాలని వారికి తెలియదు.పదవి అలంకరణ కోసం కాదు.డాబు దర్పం కోసం కాదు. ఎన్నుకున్న ప్రజలకు సేవ చేయడానికి. మోదీ ఎప్పుడు నేను సేవకున్ని అని చెప్పుకుంటారు. మోడీ బాయ్ బాయ్ అని చెప్పి..పనులు చేయకుండా ఓట్లు అడగడం లేదు.365 రోజులు యంత్రంలాగా జ్వరం వచ్చిందని పడుకోకుండా పనిచేస్తున్నారు.

మోడీ కి ఎందుకు వేటు వేయాలో ఉక్రెయిన్ లో చదువుకున్న తల్లిదండ్రులని అడగండి. మోడీకి ఎందుకు ఓటు వేయాలో అభినందన్ తల్లిదండ్రులని అడగాలి. ఒకనాడు ప్రపంచంలో లీడర్ అంటే అమెరికా రష్యా బ్రిటన్ కానీ ఈనాడు లీడర్ అంటే నరేంద్ర మోడీ. నా గురించి మీకు చెప్పాల్సిన అవసరం లేదు అనుకుంటున్న.. తెలంగాణ ఉద్యమకారునిగా రాష్ట్రం కోసం కొట్లాడాను.. ఫైనాన్స్ మినిస్టర్ గా హెల్త్ మినిస్టర్ గా నేను చేసిన సేవలు మీ అందరికీ సుపరిచితమే.నన్ను నిండు మనసుతో ఆశీర్వదించండి మా ఎంపీ ఈయన అని గర్వపడే పద్ధతిలో పనిచేస్తానని హామీ ఇస్తున్నాను అని ఈటల రాజేందర్ అన్నారు.

# రెండు నెలల్లో 90 మంది ఎన్ కౌంటర్

- సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్
- అబూజ్ మడ్ ఎన్ కౌంటర్‌లో చనిపోయిన నక్సలైట్ మృతదేహం స్వగ్రామానికి
- కాశవేన రవి మృతదేహానికి పౌర హక్కుల సంఘం నేతల నివాళులు

రాయ్పూర్.. చత్తీస్ గఢ్ రాష్ట్రంలోని అబూజ్ మడ్ లో ఐదు రోజుల క్రితం జరిగిన ఎన్ కౌంటర్ పై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని పౌర హక్కుల సంఘం నేతలు డిమాండ్ చేశారు. బూటకపు ఎన్ కౌంటర్లతో గడిచిన రెండు నెలల్లోనే 90 మందిని కాల్చి చంపారని హక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కుమారస్వామి ఆరోపించారు. నక్సల్స్ స్థావరాలను గుర్తించి డ్రోన్ల ద్వారా విష రసాయనాలను చల్లుతున్నారని మండిపడ్డారు. ఆపై నక్సల్స్ వ్యూహ తప్పగానే కాల్పులు జరిపి వారిని మట్టుబెడుతున్నారని మండిపడ్డారు. సరిహద్దుల్లో ఉండాల్సిన సైన్యాన్ని అడవుల్లోకి తీసుకొచ్చి, ఆదివాసీల హక్కుల కోసం పోరాడుతున్న వారిని ఏరివేసేందుకు ఉపయోగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ ప్రభుత్వంపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. అబూజ్ మడ్ ఎన్ కౌంటర్ లో అమరుడైన కాశవేన రవి అలియాస్ వినయ్ మృతదేహం శనివారం హనుమకొండ జిల్లాలోని ఆయన స్వగ్రామం వంగరకు చేరుకుంది. ఈ సందర్భంగా అమరుల బంధుమిత్రుల సంఘం, పౌర హక్కుల సంఘం, దళిత లిబరేషన్ ఫ్రంట్, విరాసం తో పాటు ఇతర ప్రజా సంఘాల నాయకులు వంగర గ్రామానికి వెళ్లి రవి భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. 33 ఏళ్ల క్రితం రవి మావోయిస్టు ఉద్యమంలో చేరాడని, అంచెలంచెలుగా ఎదిగి దండకారణ్య డివిజన్ కమిటీ సభ్యుడి దాకా ఎదిగారని హక్కుల సంఘం నేతలు చెప్పారు. ఆదివాసుల హక్కుల కోసం, పెట్టుబడిదారీ వ్యవస్థపై నిత్యం పోరాడారని గుర్తుచేసుకున్నారు.



# మా మామ నీచుడు.. అతనికి ఓటేస్తే సమాజానికి చేటు

**ఏపీ మంత్రి, సత్తెనపల్లి వైకాపా అభ్యర్థి అంబటి రాంబాబుపై రెండో అల్లుడు గౌతమ్ ధ్వజం**

అమరావతి: ఏపీ మంత్రి, సత్తెనపల్లి వైకాపా అభ్యర్థి అంబటి రాంబాబు కు ఓటు వేస్తే పవిత్రమైన ఎమ్మెల్యే పదవి అపవిత్రమవుతుందని ఆయన రెండో అల్లుడు గౌతమ్ అన్నారు. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యుడిగా పని చేస్తున్న గౌతమ్.. అంబటి అరాచకాలను వివరిస్తూ విడుదల చేసిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. అంబటి రాంబాబుకి అల్లుడిని కావడం నా దురదృష్టం. అతనికి వ్యక్తిత్వం లేదు. శవాలమీద పేలాలు ఏరుకునే రకం. రోజూ దేవుడికి దండం పెట్టుకునేటప్పుడు.. ఇంకెప్పుడూ ఇలాంటి వ్యక్తి నా జీవితంలో ఎదురు కాకూడదని కోరుకుంటా.

అంత భయంకరమైన వ్యక్తి. ఈ విషయం ఇప్పుడే ఎందుకు చెబుతున్నానంటే..

అతను పోటీ చేయబోతున్న పదవి అలాంటిది. ఎమ్మెల్యే అంటే.. మంచితనం, మానవతా విలువలు, కనీస బాధ్యత ఉండాలి. వంద శాతం లేకపోయినా కనీసం వాటిలో 0.001 శాతం కూడా లేని వ్యక్తి రాంబాబు. ఇలాంటి వ్యక్తికి ఓటేస్తే మనకు తెలియకుండానే చెడును ప్రోత్సహిస్తున్నట్టు. ఎవరైతే నిస్సిగ్గుగా.. పెద్ద గొంతేసుకుని అరిచి అబద్ధాన్ని నిజం చేయొచ్చనే భ్రమలో బతుకుతారో అలాంటి వాళ్లకు ఓటేస్తున్నట్టు లెక్క. ఎంత నీచమైన పనులు చేసినా సమాజంలో హుందాగా బతకవచ్చని అనుకునే వాళ్లను ప్రోత్సహించినట్టే అవుతుంది.

అంబటి లాంటి వారిని ఎన్నుకుంటే రేపటి సమాజం కూడా ఇలాగే తయారవుతుంది. ప్రజలు గమనించి సరైన బాధ్యతతో ఓటు వేసి మంచి నాయకుడిని ఎన్నుకోవాలి అని గౌతమ్ సూచించారు.

# నవ మాఫియాలే జగన్ నవరత్నాలు

**● పదవి కోసం ఎంతకైనా తెగించే దుర్మార్గుడు జగన్ ● పాపాపు సొమ్ముతో పెద్దిరెడ్డికి కొవ్వెక్కింది ● పెద్దిరెడ్డి, ఆయన తమ్ముడు, కొడుకు ముగ్గురు కలిసి చిత్తూరు జిల్లాను దోచేశారు ● పెద్దిరెడ్డిని మంత్రిని చేసింది దోపిడీ చేయడానికా? ● కూటమి ప్రభుత్వం వస్తే ఆగేది సంక్షేమ పథకాలు కాదు..ఆగేది మీ భాధలు, జగన్ దోపిడీ ● జగన్‌కి రోషం ఉంటే లాండ్ టైటిలింగ్ యాక్టును బేషరతుగా రద్దు చేయాలి ● తంబళ్లపల్లెకు అగ్రీ ప్రాసెసింగ్ యూనిట్లు తీసుకొస్తాం ● తంబళ్లపల్లె ప్రజాగళం సభలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు**



తంబళ్లపల్లె నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : రాజంపేట ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని, తంబళ్లపల్లె ఎమ్మెల్యే అభ్యర్థి జయచంద్రారెడ్డిని గెలిపించాలి. ఈ నియోజకవర్గంలో ముసురుకావు కులస్తులు ఎక్కువగా ఉన్నారు. అందుకే ఆ కులాలనికి చెందిన జయచంద్రారెడ్డికి ఇక్కడ టికెట్ ఇచ్చాం. ఎన్డీఏ ఎంపీగా పోటీ చేస్తున్న కిరణ్ కుమార్ రెడ్డిని తాకే ధైర్యం ఎవరికైనా ఉందా? కిరణ్ కుమార్ రెడ్డికి అనుభవం ఉంది. కిరణ్ కుమారెడ్డి ముందు పాపాల పెద్దిరెడ్డి బచ్చా. పాపావు సొమ్ముతో, నడమంత్రవు సిరితో పెద్దిరెడ్డికి కొవ్వెక్కింది. ఆంబోతు మాదిరి తయారయ్యాడు. ఈ రోజు నిండు గర్భిణీ మా ఊరికి నీరు కావాలని అడిగితే..ఆమెపై పెద్దిరెడ్డి గూండాలు దాడి చేశారు. ఆ అమ్మాయి త్రాగునీరు అడగటమే చేసిన పాపామా? మన ఎమ్మెల్యే అభ్యర్థి జయచంద్రారెడ్డి ఆ నిండు గర్భిణీని ఆసుపత్రికి తీసుకెళ్లి చేర్పించే పరిస్థితి వచ్చిందంటే మీరే అర్థం చేసుకోవాలి. నిండి గర్భిణీపై దాడి చేస్తుంటే పోలీసులు ఏం చేస్తున్నారు. దేవుడు స్క్రిప్ట్ రాసేశాడు. గెలిచేది మనమే. చిత్తుచిత్తుగా ఓడిపోయేది వైసీపీ.

**పెద్దిరెడ్డి, ఆయన తమ్ముడు, కొడుకు ముగ్గురు కలిసి తంబళ్లపల్లెను దోచేశారు**

తంబళ్లపల్లెలో 600 మంది తెలుగు తమ్ముళ్లపై అక్రమ కేసులుపెట్టారు. పాలిచ్చే ఆవును వదులుకుని తన్నే దున్నపోతును తెచ్చుకున్నారు. అనుభవిస్తున్నాం. నేను 9 ఏళ్లు ముఖ్యమంత్రిగా చేశాను, కిరణ్ కుమార్ రెడ్డి మూడున్నరేళ్లు ముఖ్యమంత్రిగా చేశారు. జగన్ రెడ్డి, పాపాల పెద్దిరెడ్డి లు హుందాతనం మాదగ్గర చూసి నేర్చుకోవాలి. నేను తలచుకుని ఉంటే పెద్దిరెడ్డి వుంగనూరులో తిరిగేవాడా? నువ్వు పెద్ద మొనగాడివా? నీ కొమ్ములు విరుస్తా. ఈ రాష్ట్రం నీ బాబు జాగీరా? తంబళ్లపల్లె నీ తాతా జాగీరా? నువ్వు వుంగనూరులో ఎమ్మెల్యే అయ్యి మంత్రి కావాలి. నీ తమ్ముడు వలసపక్షి ఇక్కడ తంబళ్లపల్లికి రావాలి. నీ కొడుకు ఎంపీ కావాలి. ముగ్గురు కలిసి దోచేయాలి. అడిగితే దాడులు చేస్తారా? హంద్రీనీవా కాలువ ఉన్నా గండికోట నుంచి సమాంతరంగా కాలువ తీస్తున్నాడు పెద్దిరెడ్డి. హంద్రీనీవాను ఎండబెట్టాలని కుట్ర పన్నాడు. ఇదే దారిలో నేను వూతలపట్టుకు వెళుతుంటే..అంగళ్లులో దాడి చేశారు. 45ఏళ్లుగా అంగళ్లుకు వస్తున్నా. అంగళ్లుకు వస్తూనే ఉంటా..అడ్డం వస్తే సైకిల్ తో తొక్కిచ్చుకుంటూ పోతా. తమాషా పడొద్దు. పెద్ద పెద్ద కుటుంబాలు ఇక్కడ రాజకీయాలు చేశారు. నల్లారి, కలిచెర్ల, గట్టు ప్యామిలీలతో పోల్చుకుంటే నువ్వెంత? తమ్ముళ్లు మీరు బానిసలుగా బ్రతకాలనుకుంటున్నారా? మీ భవిష్యత్తును అందకారం చేయాలని చేశారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా చేసిన నాపై దాడి చేస్తే..మీరు ఊరుకుంటారా? ఈ బడుగు, బలహీన వర్గాల జనాలు ఈ దుర్మార్గుల చేతుల్లో బలైపోవాల్సిందేనా? 7 నెలల గర్భిణీ నీళ్లు అడిగితే దాడి చేస్తావా? నీ ఆంబోతుల చేతుల్లో నా ఆడబిడ్డలు బలైపోవాలా? ప్రజాస్వామ్యంలో అంతిమ న్యాయనిర్ణేతలు ప్రజలే. 7 రోజులే సమయం ఉంది. అందుకే హలో తంబళ్లపల్లె..బాయ్ బాయ్ ద్వారకానాథ్ రెడ్డి. హలో తంబళ్లపల్లి...సిద్ధమా? రోషమున్న తమ్ముళ్లు మీసం మెలెయ్యండి. మీ జోలికి మేం రాము అని చెప్పండి..మా జోలికి వస్తే వదిలిపటెట్టం అని చెప్పండి. తంబళ్లపల్లిలో జయచంద్రారెడ్డి గెలుస్తున్నాడు...ఆంబోతును తరిమి తరిమి కొడుతాడు.

**పెద్దిరెడ్డిని మంత్రిని చేసింది దోపిడీ చేయడానికా?**

పెద్దిరెడ్డికి మంత్రి పదవి ఇచ్చింది టీడీపీ వాళ్లపైన అక్రమ కేసులు పెట్టడానికే. కాంట్రాక్టులు ఈయనకే కావాలి. కిరణ్ కుమార్ రెడ్డి ఏనాడు కాంట్రాక్టు పనులు చేయలేదు. 22 ఏళ్లు ముఖ్యమంత్రులుగా చేసిన కుటుంబం నాది. 45 ఏళ్లు రాజకీయాలు చేసిన కుటుంబం. ఏనాడు ఒక్క కాంట్రాక్టు చేయలేదు. ఎర్రచందనం మాఫియాతో ఎర్రచందనం దొంగతనం చేసిన వారికి సీట్లు ఇవ్వడానికి జగన్ రెడ్డి. సిగ్గుందా అని అడుగుతున్నా? ఇసుక, మైనింగ్ ఇలా ఏది దొరికితే అది దోపిడీ చేశారు. జిల్లాలో ఒక్క క్వారీ అయిన ప్రజల చేతుల్లో ఉందా అని అడుగుతున్నా? మంత్రిని చేసింది దోపిడీ చేయడానికా? . ఆవులపల్లి రిజర్వాయర్ లో పేదల భూములును ఉన్నపళంగా లాక్కున్నారు. భూములు అక్రమంగా లాక్కుని ప్రాజెక్టులు కడుతారా?. ప్రజల భూములు తీసుకోవాలంటే నష్టపరిహారం చెల్లించాలి. ఆర్ అండ్ ఆర్ ఇవ్వాలి. కోర్టులకు వెళ్లాలి. ప్రజాభిప్రాయ సేకరణ చేసిన తర్వాత భూములు తీసుకోవాలి. ఇష్టానుసారం చేస్తే కుదరదు. ఆవులపల్లి రిజర్వాయర్ లో పెద్దిరెడ్డి అక్రమాలపై విచారణ చేసిన ఎన్జీటీ రూ.100 కోట్లు ఫైన్ వేశారు. సిగ్గులేని ప్రభుత్వం రూ.25 కోట్లు కట్టింది. నేను వస్తా...అందరికీ వడ్డీతో సహా చెల్లిస్తా...ఎక్కడున్న పట్టకొస్తా...నీ అరచకాలన్నీ చిత్రగుప్తుడిలా లెక్కగడుతున్నా..ప్రతీ లెక్క సెటిల్ చేస్తా. పాపాల పెద్దిరెడ్డి, సైకో జగన్ రెడ్డికి చాలా దగ్గర. దోపిడీలో ఇద్దరు భాగస్వాములు. సాండ్, మద్యం, మైనింగ్, భూములు, మంగపేట బైరటీస్..చివరకు నా కుప్పంలోని గ్రానైట్ పై కూడా వీరి కన్నుపడింది. కొండల్ని అనకొండల మాదిరి మింగేశారు. వీరిని శిక్షించాలా లేదా? డెయిరీలో పాలు పోయించుకుని డబ్బులు ఇవ్వడం లేదు. పెద్దిరెడ్డి మక్కెలు ఇరగొట్టి పాలు పోసిన రైతులకు డబ్బులు ఇప్పిస్తా. మద్యం రేట్లు ప్రశ్నించాడని ఓం ప్రతాప్ ని చంపేశారు. ఆయన ఫోన్ కూడా దొరక్కుండా చేశారు. మీ కోసం నేను పోరాడుతా. నా శరీరంలో చీము, రక్తం ఉంది. నా తమ్ముళ్లు పడిన మానసిక క్షోభ జీవితంలో మరిచిపోను.

**నవ మాఫియాలే జగన్ రెడ్డి నవరత్నాలు**

జగన్ రెడ్డి రాష్ట్రాన్ని నాశనం చేసి ఇప్పుడు కొత్త నాటకాలతో వస్తున్నాడు. కూటమి సూపర్ సిక్స్ మేనిఫెస్టోతో వస్తోంది. కేంద్రంలో నరేంద్ర మోడీ గారు మూడు గ్యారెంటీలు ఇచ్చాడు. ఈ రెండు చూసిన తర్వాత సైకో జగన్ రెడ్డికి నిద్ర రావడం లేదు. మీటింగులు రద్దు చేసుకున్నాడు. ఈరోజు కూడా రద్దు చేసుకున్నాడు. మన మీటింగుల్లో ప్రజలు కళకళలాడుతున్నారు. జగన్ రెడ్డి మేనిఫెస్టో వెలవెలబోయింది. జగన్ రెడ్డి నవరత్నాలు..ఒకటి ఇసుక మాఫియా, రెండోది మద్యం మాఫియా, మూడోది భూమాఫియా, నాలుగో రత్నం మైనింగ్ మాఫియా, ఐదో రత్నం హత్యా రాజకీయాలు, ఆరో ప్రజల ఆస్తుల కబ్జా, ఏడో రత్నం ఎర్ర చందనం స్మగ్లింగ్, ఎనిమిదో రత్నం దాడులు, కేసులు, తొమ్మిదో రత్నం శవరాజకీయాలు. అన్ని అయిపోయినాయి. 2014 లో తండ్రిలేని బిడ్డ అంటూ వచ్చాడు, 2019 లో బాబాయిని గొడ్డలితో చంపేసి వచ్చాడు, కోడికత్తి డ్రామా రక్తికట్టించాడు. నిన్న గులకరాయి డ్రామా ఆడాడు. రాయి కనపడలేదు..దెబ్బ మాత్రం తగిలింది. ఆయన సొంత చెల్లే జగన్ రెడ్డి మానసిక స్థితి బాగులేదని చెప్పింది. అందుకే ఆమె ఒక అద్దం పంపుతాను..అద్దంలో ముఖం చూసుకో..నీ ముఖం కనిపిస్తుందా? లేదా చంద్రబాబు ముఖం కనిపిస్తుందా చూసుకో అని సొంత చెల్లే అద్దం పంపింది. ఇలాంటి వాడికి ముఖ్యమంత్రిగా ఉండే అర్హత ఉందా. నేను, రాజశేఖర్ రెడ్డిలు సమఉజ్జీలం. మిత్రులం. రాజకీయంగా పోరాడాం తప్ప ఏనాడు వ్యక్తిగతంగా పోరాడలేదు.. అలాంటిది జనగ్ రెడ్డి నాపై సవాల్ విసురుతున్నాడు. జగన్ రెడ్డి నీ రాజకీయ అనుభవం ఎంత? నీ వయసు ఎంత? జగన్ రెడ్డి ఫ్రస్ట్రేషన్ పీక్ కు చేరింది. ఓడిపోయే పరిస్థితి వచ్చింది. చేసిన పాపాలకు కోర్టుల్లో శిక్షపడే పరిస్థితి వచ్చింది.

**పదవి కోసం ఎంతపనికైనా తెగించే దుర్మార్గుడు జగన్**

నేను వస్తే సంక్షేమ కార్యక్రమాలు తీస్తానా తమ్ముళ్లు. జగన్ రెడ్డి నాపై దుష్ప్రచారం చేస్తున్నాడు. నేను నీతిగా రాజకీయాలు చేశా. జగన్ రెడ్డిలా అప్పులు చేసి సంక్షేమం చేయలేదు. ఆదాయం సృష్టించి పేదలకు పంచా. జగన్ రెడ్డి ఇచ్చిన సంక్షేమం కంటే ఎక్కువే ఇచ్చాం. ఇస్తాం. కేంద్రం కూడా మాతో ఉంది. కేంద్రం కూడా సహకరిస్తుంది. రూ.2 లకు కిలో బియ్యం పెట్టింది ఎన్టీఆర్. నేను వంద సంక్షేమ కార్యక్రమాలు పెట్టాను. అన్నక్యాంటీన్లు, చంద్రన్న భీమా, రంజాతోఫా, దుల్హన్ లాంటి సంక్షేమ పథకాలు పెట్టాను. రైతు రుణమాఫీ చేశాను. నాటకాల రాయుడు జగన్ రెడ్డి మాటలు నమ్మొద్దు. ఫించన్లు మూడు వేల నుంచి రూ.4 వేలు ఇస్తాం. ఇంటి వద్దకే ఇస్తాం. ఏప్రిల్ నెల నుంచే ఇస్తాం. దివ్యాంగులకు రూ. 6 వేలు ఇస్తాం. కాళ్లు, చేతులు లేని వారికి రూ.15000 ఇస్తాం. నేను ఫించన్లు పెంచితే..జగన్ రెడ్డి పెంచలేదు. రూ.250 పెంచడానికి 2028 వరకు వేచి చూడాలంట. సిగ్గు ఉండే ముఖ్యమంత్రి అయితే శవారాజకీయాలు చేయరాదు. 1.50 వేల మంది సచివాలయ సిబ్బంది ఉన్నారు. ఒక్కొక్కరు 40 మందికి ఫించన్లు ఇస్తే..ఒక్కరోజులో ఇవ్వొచ్చు. కానీ, జగన్ రెడ్డి వృ ఎద్ధులను ఇబ్బంది పెట్టి పండుటాకులను 33 మందిని చంపేశారు. భాధేస్తుంది. సి.ఎస్ కు లేఖ రాస్తే..స్పందించలేదు. ఎన్నికల సంఘం పింఛన్లు సక్రమంగా ఇవ్వాలని చెబితే..ఈసారి బ్యాంకుల్లో జమ చేశారు. ముసలివారు బ్యాంకులకు పోగలరా? 5 కి.మీ నడవగలరా? ఈసారి మరో 20 మందిని చంపేశారు. పదవి కోసం ఎంతపనికైనా తెగించే దుర్మార్గుడు జగన్. మరలా కూటమి అధికారంలోకి వస్తానే పింఛన్ ఇంటివద్దకే ఇస్తాం.

**కూటమి ప్రభుత్వం వస్తే ఆగేది సంక్షేమ పథకాలు కాదు..ఆగేది మీ భాధలు, జగన్ దోపిడీ**

వాలంటీర్లను పెట్టుకుని వారితో రాజకీయం చేసి ఓట్లు వేయించుకోవాలని చూశాడు. అది కుదరలేదు. ఫెయిల్ అయిపోయాడు. వారిని రాజీనామాలు చేయమంటే..నేను చేయొద్దని చెప్పాను. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తానే వారికి రూ.10 వేల గౌరవవేతనం ఇస్తాం. స్వార్థపరుడు సైకో జగన్. కూటమి వస్తే ఏదీ ఆగదు. జగన్ రెడ్డి ఆదాయం ఆగిపోతుంది. కరెంటు బాదుడు ఆగిపోతుంది. ఇసుక మాఫియా అక్రమాలు ఆగిపోతాయ్, పన్నుల, ధరలు ఆగిపోతాయ్. ఎర్రచందనం స్మగ్లింగ్ ఆగిపోతుంది. గంజాయి, డ్రగ్స్ ఆగిపోతాయి. వంద రోజుల్లో గంజాయి, డ్రగ్స్ ను అరికట్టే బాధ్యత మాది. ఫైనల్ గా జగన్ ఫ్యాను మే13 తర్వాత ఆగిపోతుంది.

జగన్ రెడ్డి క్లాస్ వార్ అంటున్నాడు. ఇది క్లాస్ వార్ కాదు..క్యాష్ వార్. పేదల నుంచి బందిపోటు దోచేసిన డబ్బులను మరలా పేదవారికే పంచుతా. పేదలను ఆదుకుంటా. నేను ఇచ్చేవాడినే కాని.. కొట్టేసే వాడిని కాదని పిట్టల దొర అంటున్నాడు. ఇడుపులపాయలో దళితుల భూములు 600 ఎకరాలు కొట్టేశాడు. లేపాక్షి నాలెడ్జ్ హబ్ పేరుతో 8,000 ఎకరాలు, కడపలో బ్రాహ్మణి స్టీల్ పేరుతో 10 వేల ఎకరాలు కొట్టేశాడు. వాన్ పిక్ సిటీ పేరుతో 28 వేల ఎకరాలకు టెండర్ పెట్టాడు. విశాఖలో కార్తికవనం, ఎన్‌సీసీ భూములు, ప్రేమ సమాజం, బేపార్కు, దసపల్లా, హయగ్రీవా భూములు.. 40 వేల కోట్ల విలువ గల ఆస్తులను కొట్టేసిన పెద్దమనిషి ఈ జగన్ రెడ్డి. ఇప్పుడు మీ భూములపై కన్నుపడింది. మీ తాతలు సంపాదించిన భూమి మీదా? ఆయనదా? ఈ భూమి పత్రాలపై ఫోటో ఎవరిది? జగనన్న భూహక్కు పత్రం అంటున్నాడు. మా భూములపై నీ పెత్తనం ఏంటని జగన్ రెడ్డిని అడగాలి. జగన్ రెడ్డి దరిద్రవు ముఖాన్ని పట్టాదారు పాస్ పుస్తకంపై చూడాలా? ఇది న్యాయమా? ఐదేళ్లు ముఖ్యమంత్రిని చేస్తే.. ప్రజల ఆస్తులకు ట్రస్టీగా ఉండాలా లేదా? ఒక నియంతగా ఇష్టానుసారం వ్యవహరిస్తే సరిపోతుందా? ఇలాంటి పాస్ పుస్తకాలను ఏం చేద్దాం. చించి చెత్తబుట్టలో పడేయాలా లేదా? చింపుదామా?...చిత్తు చిత్తుగా చేసి చెత్తబుట్టలో పడేద్దాం. ఒక దుర్మార్గుడిని తుదముట్టించడానికి మేం పొత్తు పెట్టుకున్నామని ఈరోజు అమిత్ షా చాలా స్పష్టంగా చెప్పాడు. అవినీతి ప్రభుత్వాన్ని గద్దెదించడానికి, రాష్ట్రాన్ని మరలా బ్రతికించడానికి పొత్తు పెట్టుకున్నామని చెప్పాడు.

జగన్ లాండ్ గ్రాబింగ్ యాక్టు అని ఒక చెత్త చట్టం తీసుకొచ్చాడు. ఈ చట్టం వస్తే మీ భూమి మీది కాదు. ఒక ప్రైవేటు కంపెనీని పెట్టాడు. 10/1 ఉండదు. అడంగల్ లేదు. పట్టాదారుపాస్ పుస్తకాలు ఉండవు. జగన్ అన్న వద్దే మీ పాస్ పుస్తకాలు ఉంటాయి. ఆయనే మీ ఇంటి పెద్ద అంట. మీ భూములు మీరు అమ్ముకోవాలంటే జగనన్న పర్మిషన్ కావాలి. అగ్రిమెంట్ రాసుకోవాలంటే ఆయన పర్మిషన్ కావాలి. సహిస్తారా మీరా? మీ భూమి నాదని ఎవరైనా అడిగితే..అది వివాదంలోకి నెట్టి కొట్టేస్తారు. పనికిమాలిన వాడికి ఓటేస్తే..ఇలానే ఉంటుంది. ఇలాంటి వారికి పాలించే అర్హత ఉందా? వైసీపీ నాయకుల భూములు కూడా జగన్ వద్దే ఉంటాయని గుర్తుపెట్టుకోండి. జగన్ ఆడమంటే ఆడాలా? ఆయన రాసివ్వమంటే రాసివ్వాలా? మీ మెడలకు ఉరితాళ్లు వేసి రిమోట్ కంట్రోల్ జగన్ వద్ద పెట్టుకుంటున్నాడు.

**జగన్ కి రోషం ఉంటే లాండ్ టైటిలింగ్ యాక్టును భేషరతుగా రద్దు చేయాలి**

ఆయన సొంత ఎంపీ రఘురామకృష్ణంరాజు అన్యాయాన్ని ప్రశ్నిస్తే..అక్రమ కేసులు పెట్టి పోలీస్ కస్టడీలో కొడుతుంటే జగన్ రెడ్డి చూసి ఆనందపడ్డాడు. దీన్ని మీరేమంటారు? వివేకం సినిమా చూశారా? ఆ సినిమా చూసిన జగన్ రెడ్డి సిగ్గు ఉంటే బయటకు రాడు. సిగ్గు యగ్గు అన్నీ వదిలిపెట్టిన వాడే బయటకు వస్తాడు. జగన్ రెడ్డి లాండ్ గ్రాబింగ్ యాక్టును ఏం చేద్దాం. నేను వస్తానే రెండో సంతకం ఈ చట్టం రద్దుపైనే పెడుతా. అంతవరకు దీన్ని చించి చెత్తబుట్టలో పడేద్దాం. ఇప్పటికైనా జగన్ కి రోషం ఉంటే భేషరతుగా రద్దు చేసుకుంటానని చెప్పాలి. రాజకీయం అంటే తమాషా కాదు. అది ఒక జవాబుదారీతనం. ప్రజల ఆస్తులపై జగన్ రెడ్డి బోడిపెత్తనం చెల్లదు. ఎన్టీఆర్ పోటో ఎక్కడో పెట్టారని దానికి దీనికి సరిపోల్చి మాట్లాడటం కూడా చేతగాని బొత్స సత్యనారాయణ అంటున్నాడు. బుద్ధిలేదు. ఆస్తులు కొట్టేయాలని చూస్తున్న మీకు ఎన్టీఆర్ కు పోలికా?

**తంబళ్లపల్లెకు అగ్రి ప్రాసెసింగ్ యూనిట్లు తీసుకొస్తాం**

తంబళ్లపల్లెలో అనేక సమస్యలు ఉన్నాయి. హంద్రీ-నీవా నీళ్లు తీసుకొచ్చి అన్ని చెరువులకు నింపి నీళ్లు ఇచ్చే బాధ్యత నాది. సాగునీరు వస్తే రైతులకు పెద్ద ఎత్తున ఆదాయం వస్తుంది. బంగారం పండించే రైతులు ఇక్కడ ఉన్నారు. పల్ప్ ఇండస్ట్రీస్, ఐసీఐసీఐ ఇండస్ట్రియల్ పార్కులు తీసుకొచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం. యువగళం ద్వారా ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తాం. నాశిరకం మద్యంతో ప్రజల ప్రాణాలు తీస్తున్నాడు జగన్. జే-బ్రాండ్ ఒక క్వాటర్ త్రాగితే కిక్కెక్కదు. రెండో క్వాటర్ త్రాగితే.. జేబు ఖాళీ. నాడు రూ.60 ఉన్న క్వాటర్ బాటిల్ నేడు రూ.200 చేశాడు. మద్యం రేట్లు పెంచాలని నాకు, నా మిత్రుడు కిరణ్ కుమార్ రెడ్డిలకు ఆలోచన రాలేదు. మరలా మరలా అంగళ్లకు వస్తా.. రౌడీయిజం అణిచివేస్తా.. ఆంబోతులను తొక్కేస్తా.. ప్రగతికి బాటలేస్తాం.. .ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. సంపద సృష్టిస్తాం..మీ ఆదాయం పెంచుతాం. అందరూ జయ చంద్రారెడ్డికి, కిరణ్ కుమార్ రెడ్డిలకు ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించండి. రాజంపేట అభివృఎద్ధి కిరణ్ కుమార్ రెడ్డితోనే సాధ్యం. మీ ఓటుతో పెద్దిరెడ్డి కుటుంబ పెత్తనాన్ని భూస్థాపితం చేయాలన్నారు.

## ముద్రగడ అనుమతి తీసుకుని ఆయన కుమార్తెను పార్టీలో చేర్చుకుంటాం



అమరావతి : కాకినాడ జిల్లా తునిలో నిర్వహించిన వారాహి విజయభేరి సభలో జనసేనాని పవన్ కల్యాణ్ ప్రసంగించారు. బూతులు, మూడు కబ్జాలు, ఆరు సెటిల్మెంట్లు... వైసీపీ ప్రభుత్వం గురించి ఇంతకంటే బాగా చెప్పలేం అని అన్నారు. పోలవరం నిర్మించడం సంగతి అటుంచితే కనీసం చెరువుల్లో వూడిక కూడా తీయించడం చేతకాని ప్రభుత్వం ఈ వైసీపీ ప్రభుత్వం అని ధ్వజమెత్తారు. ఓడిపోయేవాడే దాడులు చేస్తాడని, వైసీపీ ఓడిపోతోంది కాబట్టే మనవాళ్లపై దాడులకు దిగుతున్నారు అంటూ పవన్ పేర్కొన్నారు. సొంతచెల్లెలికి ఆస్తులు ఇవ్వడు, తల్లికి గౌరవం ఇవ్వడు, 30 వేల మంది ఆడపిల్లలు కనిపించుకుండా పోతే స్పందించని వ్యక్తి, విశాఖలో రూ.25 వేల కోట్ల విలువైన భూములు తాకట్టు పెట్టిన వ్యక్తి... రేవు మీ భూముల జోలికి రాడని గ్యారెంటీ ఏంటి అని పవన్ ప్రశ్నించారు. ఈ సందర్భంగా ముద్రగడ పద్మనాభం కుమార్తె (క్రాంతి) అంశాన్ని కూడా జనసేనాని ప్రస్తావించారు. ముద్రగడ పద్మనాభం గారి కుమార్తె జనసేన పార్టీకి మద్దతుగా మాట్లాడారు. అందుకు నేనే కారణం అంటూ నన్ను తిడుతున్నారు. నేను కులాలను, మనుషులను కలిపే వ్యక్తిని తప్ప... కుటుంబాలను విడదీసే వ్యక్తిని కాను. ముద్రగడ పద్మనాభంతో నాకు విభేదాలు లేవు. ఆయన కుటుంబాన్ని విడదీయాలనే ఆలోచన లేదు. ఆయన కుమార్తె మన పార్టీ మీద నమ్మకంతో వచ్చారు. ఆమెను నా సోదరిలా గౌరవించే బాధ్యత నేను తీసుకుంటాను. అయితే ముద్రగడ కుమార్తె జనసేనపార్టీలో చేరే అంశంపై నేను ముద్రగడ గారితో మాట్లాడి ఆయన అనుమతి తీసుకుంటాను. పెద్దవాళ్లు పది మాటలు అంటారు... నేను ముద్రగడను, ఆయన కుమార్తెను కలువుతాను. వచ్చే ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సరే ముద్రగడ పద్మనాభం గారి కుమార్తె క్రాంతిని ఎమ్మెల్యేగా నిలబెడతాను... గౌరవిస్తాను. ముద్రగడ వైసీపీకి వెళితే మాకేమీ ఇబ్బంది లేదు. ఆయన నిర్ణయాన్ని గౌరవిస్తాను అని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు విజ్ఞప్తి... ఎన్నికలకు వారం రోజుల సమయం ఉంది... నేను మాట్లాడిన ప్రసంగాలు వినండి. మన మేనిఫెస్టో చదవండి... గత ఐదేళ్లలో ఏం నష్టపోయారో తెలుసుకోండి... ఆలోచించి ఓటు వేయండి అని పవన్ పిలుపునిచ్చారు.

## సజ్జల భార్గవరెడ్డిపై సీఐడీ విచారణ

**సీఐడీ విచారణకు ఎన్నికల సంఘం ఆదేశాలు**

అమరావతి: : వైసీపీ సోషల్ మీడియా ఇంఛార్జీ సజ్జల భార్గవరెడ్డిపై ఎన్నికల సంఘం సీఐడీ విచారణకు ఆదేశించింది. టీడీపీ అధినేత చంద్రబాబుపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ ఆ పార్టీ సీనియర్ నేత వర్ల రామయ్య ఈసీకి ఫిర్యాదు చేశారు. ఇంటింటింకీ పింఛన్లు అందకపోవడానికి చంద్రబాబే కారణం అంటూ ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా పింఛనుదారులు, ఓటర్లను తప్పుదోవ పట్టించారని తన ఫిర్యాదులో పేర్కొన్నారు. సజ్జల భార్గవరెడ్డి ఆధ్వర్యంలోనే ఓటర్లు, పింఛన్ లబ్ధిదారులను తప్పుదోవ పట్టించేలా ఫోన్లు చేశారని చెప్పారు. కుట్రతో విద్వేషాలు రగిల్చేలా తప్పుడు ప్రచారం చేశారని అన్నారు.

## పార్టీ కండువాతో పోలింగ్ బూత్‌లోకి వైసీపీ నేత

కడప : ఏపీలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ మొదలైంది. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది, ఉపాధ్యాయులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటుహక్కును వినియోగించుకోనున్నారు. మూడురోజుల పాటు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ జరుగుతుంది. కడపలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ జరుగుతున్న పోలింగ్ కేంద్రంలో వైసీపీ అభ్యర్థి పార్టీ కండువాతో వెళ్లడం వివాదానికి దారితీసింది.గాంధీనగర్ స్కూల్ లో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కేంద్రం ఏర్పాటు చేసారు. అక్కడికి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అంజద్ బాషా పార్టీ కండువాతో పోలింగ్ కేంద్రంలోకి వెళ్లారు. అనుచరులతో సహా పోలింగ్ బూత్ లోకి వెళ్లడంతో.. టీడీపీ నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. అంజద్ బాషాపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కాగా.. ఏపీలో ఎన్నికలకు ఇంకా వారంరోజులే సమయం ఉంది. ప్రచారానికి మరో ఐదురోజుల్లో తెరపడనుంది. దీంతో అన్నిపార్టీల అభ్యర్థులు, పార్టీల అధినేతలు ప్రచారాల్లో వేగం పెంచారు. రోజుకు 2-3 సభలు, రోడ్ షో లు నిర్వహించి ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. మే 13న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు జరగనున్నాయి.

# ఫ్యాన్ గాలికి హామీలన్ని కొట్టుకుపోయాయ్

**● ఐదేళ్లుగా వైసీపీ నేతల అధికార దుర్వినియోగం ● కడప అభివృద్ధిని మరిచి అక్రమార్జనపై ఫోకస్ ● ఏపీ వ్యాప్తంగా మద్యం ఏరులై పారుతుంది ● చట్టసభలకు నిందితులు రావొద్దనే పోటీ చేస్తున్నా ● ఏపీ పీసీసీ అధ్యక్షురాలు షర్మిల**



కడప .. ఏపీ సీఎం జగన్ ఇచ్చిన హామీలన్నీ ఫ్యాన్ గాలికి కొట్టుకుపోయాయని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు షర్మిల ఎద్దేవా చేశారు. ఐదేళ్లు వైసీపీ నేతలంతా కలిసి ఓ ముఠాగా ఏర్పడి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని ఆరోపించారు. కడప అభివృఎద్ధిని మరిచి అక్రమార్జనపై ఫోకస్ పెట్టారని మండిపడ్డారు. జిల్లా ప్రజల అవసరాలను తీర్చని వైసీపీ నేతలకు ఎందుకు ఓటేయాలో ఆలోచించుకోవాలని ప్రజలకు సూచించారు.

ఏపీ సీఎం జగన్ పై షర్మిల తీవ్ర విమర్శలు చేశారు. కడపలో జరిగిన అభివృఎద్ధి శూన్యం అని అన్నారు. అంజద్ బాషా, మల్లికార్జున్ రెడ్డి, రవీంద్రనాథ్ రెడ్డిలు అందరూ దోపిడీ దారులని ఆరోపించారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా లేక పోగా కనీసం రాజధాని కూడా లేదని అన్నారు. ఏపీ వ్యాప్తంగా మద్యం ఏరులై పారుతుందని ఆరోపించారు. న్యాయం కోసం వైఎస్ వివేకానంద రెడ్డి ఆత్మ ఘోషిస్తోందని అన్నారు. చట్టసభలకు నిందితులు రావొద్దనే.. కడప నుంచి పోటీ చేస్తున్నట్లు వెల్లడించారు. కడప ఎంపీగా రాజశేఖర్ రెడ్డి కూతురు కావాలో.. వివేకాను హత్య చేయించిన అవినాష్ రెడ్డి కావాలో తేల్చుకోవాలని ప్రజలకు సూచించారు.

ఇదిలా ఉంటే పొన్నవోలు సుధాకర్ రెడ్డి కోర్టుల చుట్టూ తిరిగి వైఎస్ఆర్ పేరు సీబీఐ ఎఫ్ఐఆర్ లో చేర్పించారని షర్మిల ఆరోపించారు. కడపలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొన్న ఆమె మాట్లాడారు. సీఎం జగన్ కు సంబంధించిన కేసుల్లో మొదట తన తండ్రి పేరు లేదని తెలిపారు. కానీ కుట్ర పూరితంగా ఆయన పేరు చేర్చారని అన్నారు. సోనియా గాంధీ ఈ విషయాన్ని తనతో చెప్పారని వెల్లడించారు.

కేసుల నుంచి సీఎం జగన్ బయటపడేందుకే ఛార్జ్ షీట్ లో వైఎస్సార్ పేరు ఉండేలా చేశారని ఆరోపించారు. తన తండ్రి పేరును ఎఫ్ఐఆర్ లో చేర్పించిన వ్యక్తికి జగన్ ఏఏజీ పదవి ఇచ్చారంటే ఎంతటి దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారో ప్రజలు అర్థం చేసుకోవాలని అన్నారు. వివేకానంద హత్య జరిగినప్పుడు కూడా సీబీఐ విచారణ జరిపించాలన్న జగన్ తర్వాత మాట మార్చారని ఆరోపించారు.

# గజదొంగ ముఖ్యమంత్రిని తరిమి కొట్టండి

**● నెలరోజుల్లో రాష్ట్రానికి శని వదిలి ప్రజా ప్రభుత్వం రాబోతోంది ● ఎన్ని కేసులు పెడతావో పెట్టుకో..ఈ లోకేష్ తగ్గేదే లేదు ● కూటమి విజయదుందుభి వార్తలతోనే అరాచకశక్తులు పరార్ ● చంద్రబాబు సిఎం అయిన వందరోజుల్లో రాష్ట్రానికి పెట్టుబడుల వరద ● పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేసి గోదావరి జిల్లాలకు న్యాయం చేస్తాం ● ఏలూరు యువగళం సభలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్**

ఏలూరు నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : మన ఇంట్లో దొంగలుపడితే ప్రజలంతా తిరుగుబాటు చేసి తరిమికొడతాం. రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా 420 ఉన్నారు, ఆయన ఆస్తులకన్నా కేసులు లిస్టు పెద్దది, రాబోయే ఎన్నికల్లో అందరం కలసికట్టుగా తిరుగుబాటు చేసి గజదొంగను తరిమితరిమి కొట్టాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలువునిచ్చారు. ఏలూరు క్రాంతి కళ్యాణ మండపం వద్ద జరిగిన యువగళం సభలో యువనేత లోకేష్ యువతనుద్దేశించి మాట్లాడారు. కార్యక్రమానికి జర్నలిస్టు గోపి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... నెలరోజుల్లో రాష్ట్రం నుంచి శనిపోతోంది, ప్రజా ప్రభుత్వం రాబోతోంది, ఇప్పుడు ఏనోటా విన్నా జరుగు జగన్ జరుగు, ఖాళీ చేయి కుర్చీ అనే నినాదమే విన్పిస్తోంది. ఎన్నికల ఫలితాల్లో కూటమి విజయ దుందుభి మోగిస్తోందన్న వార్తలతోనే రౌడీలు, గూండాలు, స్మగ్లర్లు, గంజాయి, బ్లేడ్ బ్యాచ్ లు రాష్ట్రం వదిలి పారిపోతారు. అయితే ఎక్కడికి వెళ్లినా వారిని వదిలిపెట్టను. భూమండలంలో ఎక్కుడున్నా పట్టుకొచ్చి వడ్డీతో సహా చెల్లిస్తాం. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పై మాట్లాడినందుకు నాపై తాజాగా సిఐడి కేసుపెట్టారు, మై డియర్ జగన్, ఎన్ని కేసులు పెట్టుకుంటావో పెట్టుకో, ఈ లోకేష్ తగ్గేదే లేదు. ఈ ప్రభుత్వంలో ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారు, ఇప్పుడు నాపై 24వకేసు పెట్టారు. 2014కి ముందు ఏనాడు నాపై కేసులేదు. ఏనాడు తప్పు చేయలేదు. నిప్పులాగా బతికాను. జగన్ లా పరదాలు కట్టుకుని తిరగలేదు. చెట్లు నరకలేదు, దమ్ముధైర్యంతో ఉన్నాం. తప్పుచేయలేదు కనుకే ప్రజల ముందుకు ధైర్యంగా వచ్చాం. బాంబులకే భయపడని కుటుంబం మాది, నీ చిల్లర కేసులకు భయపడతానా? చంద్రబాబును అక్రమంగా తప్పుడు కేసుల్లో ఇరికించి 53రోజులు జైలులో పెట్టారు. అదే సింహం జగన్ ను ఇప్పుడు వేటాడుతోంది. చట్టాన్ని ఉల్లంఘించిన వారి కోసమేఎర్రబుక్ పెట్టా. ఈ బుక్ సుప్రీంకోర్టు వరకు వెళ్లింది. చట్టాన్ని అతిక్రమించి ప్రజలను వేధించినవారి పేర్లు ఎర్రబుక్ లో రాశా. అటువంటి వారిపై జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేసి కఠిన చర్యలు తీసుకుంటాం.

**అది ముమ్మాటికీ ల్యాండ్ గ్రాబింగ్ యాక్టే!**

జగన్ ప్రభుత్వం తాజాగా తెచ్చిన ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ ముమ్మాటికీ ల్యాండ్ గ్రాబింగ్ యాక్టే. వైసిపి నాయకులు భూములు కొట్టేసేందుకే ఈ నల్లచట్టం. రూపాయిరూపాయి కూడబెట్టి తాత,తండ్రులు వారసులకు భూమిలిస్తే జగన్ ఫోటోలు వేసుకోవడమేమిటి? సర్వేరాళ్లపై కూడా ఫోటోలే. ఈ యాక్ట్ ప్రకారం ఒరిజినల్స్ తమ వద్ద ఉంచుకొని ప్రజలకు జిరాక్స్ ఇస్తారట. భూమి ఎవరిదో అధికారులే నిర్ణయిస్తారట. భూకబ్జాలతో గత అయిదేళ్లుగా జనాన్ని ఎన్ని ఇబ్బందులు పెట్టారో చూశాం. అటువంటి వాటిని చట్టబద్ధం చేసేందుకే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్. జగన్ కు ఇంకొక అవకాశం ఇస్తే మీ బిడ్డను అని భూమి లాక్కుంటాడు. మీ భూమి నాది అంటాడు. చంద్రబాబు స్పష్టంగా చెప్పారు. ప్రభుత్వం ఏర్పడ్డాక రెండో సంతకం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు దస్త్రంపైనే. మళ్లీ పాత చట్టం తెస్తాం, పట్టాదారు పాస్ పుస్తకాలపై జగన్ ఫోటో ఉండదు.

**ముఖ్యమంత్రిగా జగన్ ఘోరంగా ఫెయిల్!**

జగన్ స్కూలులోనే ఫెయిల్, కాలేజిలో ఫెయిల్, ప్రతిపక్ష నాయకుడిగా ఫెయిల్, ముఖ్యమంత్రిగా ఘోరంగా ఫెయిల్. అడుగడుగునా ప్రజల ఇబ్బందులు ఇబ్బందులు పడుతున్నారు, నిత్యావసర వస్తువుల ధరలు, రైతుల ఆత్మహత్యలు పెరిగిపోయాయి. బడుగు, బలహీనవర్గాలపై యథేచ్ఛగా దాడులు చేస్తున్నారు. జగన్ సర్కారు నూటికి నూరుశాతం ఫెయిల్యూర్ ప్రభుత్వం. రాష్ట్రంలో మహిళలకు భద్రత లేకపోవడానికి గంజాయి ప్రధాన కారణం. గంజాయి మాఫియాలతో పచ్చని కుటుంబాలు నాశనమవుతున్నాయి. దిశచట్టం లేకుండా పోలీస్ స్టేషన్లు పెట్టారు. లేని చట్టం కారణంగా మహిళలను వేధించే సైకోలకు వెంటనే బెయిల్ వస్తోంది. రౌడీలు, బ్లేడ్ బ్యాచ్ లు బహిరంగంగా తిరుగుతున్నారు. అధికారంలోకి వచ్చిన మొదటి వందరోజుల్లో



గంజాయికి ఫుల్ స్టాప్ పెడతాం. స్మగ్లర్లను వెంటాడతాం. వందరోజుల్లో రాష్ట్రంలో గంజాయి లేకుండా చేస్తాం.

**ఒక్క అవకాశం పేరుతో రాష్ట్రానికి తీరనినష్టం**

గత ఎన్నికల్లో ఒక్క అవకాశం పేరుతో ఎంత నష్టపోయాం, రాజధాని లేదు, పోలవరం నాశనంమైంది, పెట్టుబడులు, ఉద్యోగాలు పోయాయి. రాబోయే ఎన్నికల్లో ప్రతి ఓటు కీలకమైంది. గతంలో 10ఓట్ల తేడాతో రాష్ట్రంలడో ఓ ఎంపి అభ్యర్థి ఓడారు. మంగళగిరిలో 2014లో 12ఓట్లతో టిడిపి అభ్యర్థి ఓడారు. యువత ఎక్కడ ఉన్నా ఎన్నికల సమయానికి వచ్చి ఓటు వినియోగించుకోండి. గత అయిదేళ్లుగా రాష్ట్ర యువత చాలా నష్టపోయారు, అమర్ రాజా రాష్ట్రానికి అత్యధిక పన్నులు కట్టే అమర్ రాజా విస్తరణ యూనిట్ వైసిపి వేధింపులతో తెలంగాణాకు వెళ్లిపోయింది. పొల్యూషన్, లేబర్ శాఖలతో వారిని వేధించారు.

# సీఎం రమేశ్‌పై దాడి జగన్ ఫ్రస్టేషన్‌కు ఉదాహరణ



విశాఖపట్నం: అనకాపల్లి లోక్‌సభ ఎంపీ అభ్యర్థి సీఎం రమేశ్‌పై దాడిని మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు ఖండించారు. డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడి తీరు దొంగే.. దొంగ.. దొంగ అని అరిచినట్లు ఉందని వ్యాఖ్యానించారు. ఓటమి భయంతోనే ముత్యాలనాయుడు, ఆయన అనుచరులు ప్రత్యర్థులపై దాడులకు దిగుతున్నారని విమర్శించారు. ఎంవీపీ కాలనీలోని తన నివాసంలో గంటా శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడారు.

ఈ సంస్కృఎతి ఉత్తరాంధ్రలో ఎప్పుడూ లేదని, సీఎం జగన్ ఫ్రస్టేషన్‌కు ఇది ఒక ఉదాహరణగా చెప్పొచ్చని అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృఎతం కాకుండా ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలని గంటా కోరారు. కూటమి ఉమ్మడి మ్యానిఫెస్టోకు ప్రజల్లో విశేష ఆదరణ లభిస్తోందని, భారీ మెజార్టీతో కూటమి ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయమన్నారు. జూన్ 9న ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణం చేయడం తథ్యమన్నారు. ఉత్తరాంధ్రలోని 34 స్థానాలకు గానూ కూటమి కనీసం 30 సీట్లు సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

# గిరిజన అరకు ఎవరిపరం?

## నువ్వా? నేనా? అనే పోరాటం రసకందాయంలో కాంగ్రెస్ ఆరాటం ఇరుపార్టీల ఓట్లు చీల్చే యత్నం

పార్లమెంట్ ప్రస్థానం.. గతంలో పార్వతీపురం పార్లమెంట్ ప్రస్తుతం అరకు పార్లమెంట్ గా కొనసాగుతుంది. మూడు జిల్లాల పరిధిలో ఏడు నియోజకవర్గాల సమాహారంగా దేశంలోనే విస్తీర్ణంలో రెండో అతిపెద్దదైన ఎంపీ నియోజకవర్గం. అలాగే ఏపీలో ఉన్న ఏకైక ఎస్టి రిజర్వడ్ స్థానం కావడం గమనార్హం. మరింత ముఖ్యంగా ఈ నియోజకవర్గం నుండి వరుసగా రెండుసార్లు ఎంపీగా గెలిచిన సందర్భాలు ఇంతవరకు లేకపోవడం విశేషం.

## అరకు నీదా? నాదా?





అరకు పార్లమెంట్ స్థానం నుండి అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున గుమ్మ తనూజరాణి, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి తరపున పోటీ చేస్తున్న కొత్తపల్లి గీత నుండి గట్టి పోటీని ఎదుర్కొంటున్నారు. కూటమి పొత్తులో భాగంగా పార్లమెంటు స్థానం బిజెపికి కేటాయించ డంతో ఈసారి రసవత్తర పోరు కొనసాగుతుంది. ఈ స్థానం నుండి 13 మంది బరిలో ఉన్నప్పటికీ ప్రధానంగా పోటీ వీరిద్దరి మధ్యనే జరగనుంది. ఇద్దరు విద్యార్థులతో పాటు వాల్మీకి సామాజిక వర్గానికి చెందినవారు కావడం ఒకే అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో వ్యక్తులు కావడం గమనార్హం. అధికార వైసిపి అభ్యర్థి తనూజరానికి పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాలలో సిట్టింగ్ ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తూ వారంతా డిప్యూటీ సీఎం సీనియర్లు కావడంతో వారి పైనే గెలుపు బాధ్యతలను పెట్టి ప్రశాంతంగా ప్రచార పర్వాన్ని ముందుకు సాగిస్తున్నారు. అలాగే గత ఐదేళ్లుగా సీఎం జగన్మోహన్ రెడ్డి అమల్లోకి తెచ్చిన సంక్షేమ పథకాలు గిరిజన మారుమూల ప్రాంతాలలో విస్తృతంగా అమలుకు నోచుకుని ప్రజల్లో అధికార పార్టీ పట్ల సానుకూలత కలిసొచ్చే అంశంగా కనిపిస్తుంది. ఇకపోతే కూటమి తరపున బరిలో ఉన్న కొత్తపల్లి గీత డబల్ ఇంజిన్ సర్కార్ నినాదంతో పాటు తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించిన బాబు షూరిటీ మోడీ గ్యారెంటీతో పాటు సూపర్ సిక్స్ కార్యక్రమాలు గట్టెక్కిస్తాయన్న నమ్మకంతో ఉన్నారు. అలాగే రాష్ట్రంలో పెరిగిన నిత్యవసర ధరలు ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు తమ పార్టీకి అనుకూలం అవుతాయని నమ్మకంతో ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. కాకపోతే ఎంపీ పరిధిలో వైయస్సార్ పార్టీకి ఏకైక ఫ్యాన్ గుర్తు ప్రచారంలో ఉండగా బిజెపికి కొన్నిచోట్ల గ్లాసు సైకిల్ కమలం ఇలా మూడు గుర్తులు అత్యధిక శాతం గిరిజనులకు అర్థమయ్యే పరిస్థితి పైనే అనుమానం ఉంది. మరింత ముఖ్యంగా నియోజకవర్గంలో ఇంతవరకు కమలం గుర్తుపై ప్రధాన పోటీదారు చేసిన సందర్భాలు లేకపోవడంతో గుర్తు ఏ మేరకు ప్రజల్లోకి వెళ్తుందో సందేహాలు లేకపోలేదు దీనికి తోడుగా ఏడు నియోజకవర్గాల్లో కొన్నిచోట్ల ఎమ్మెల్యే అభ్యర్థులు ఎంపీ స్థానం ప్రచారంలో ఆశించిన స్థాయిలో చేపట్టడం లేదన్నది యదార్థం. ఇది కూడా కూటమి అభ్యర్థికి నష్టం చేకూర్చే విధంగా పరిస్థితులు ఉన్నాయి. ఏదేమైనా పార్లమెంటు స్థానం నుండి అధికార వైసిపి చేజిక్కించుకునే అవకాశాలు కాస్తంత ఎక్కువగా కనిపిస్తున్నాయి.

## పాలకొండ హెూరాహెూరీ..





పాలకొండ స్థానం జనసేన పార్టీ తరపున నిమ్మక జయకృష్ణ, అధికార వైసీపీ నుండి సిట్టింగ్ ఎమ్మెల్యే విశ్వసరాయి కళావతి ల మధ్య ప్రధాన పోటీ నెలకొంది. జాతపు సామాజిక వర్గానికి చెందిన జయ కృష్ణ గత మూడు పర్యాయాలుగా పోటీ చేసి ఓటమి చెందారు. ఈసారి ఆయన పట్ల ఓటర్లలో సానుభూతితోపాటు, కూటమి హవా మరింత ముఖ్యంగా చంద్రబాబు మేనిఫెస్టో తనకు అను కూలంగా ఉంటుందన్న నమ్మకంతో ఉన్నారు. మరింత ముఖ్యంగా పవన్ కళ్యాణ్ పర్యటన విజయవంతం కావడంతో గెలుపు అవకాశాలతో ముందుకు పోతున్నారు. అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున కొండదొర సామాజిక వర్గానికి చెందిన కళావతి ఇప్పటికే రెండుసార్లు ఎమ్మెల్యేగా కొనసాగడం నియోజకవర్గంలో నిస్వార్థ రాజకీయ వ్యక్తిగా పేరు ఉండటం తోపాటు సంక్షేమ పథకాలు ఘట్టెక్కిస్తాయని ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తారని నమ్మకంతో దూసుకుపోతున్నారు. అయితే ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు అధికారి పార్టీ పట్ల ప్రజల్లో సన్నగిల్లుతున్న నమ్మకం మరింత ముఖ్యంగా నియోజకవర్గంలో షాడో నేతలు ఆదిపత్యాన్ని సెలవిస్తూ ప్రధానమైన పాలకొండ మున్సిపాలిటీ తో పాటు వీరఘట్ట మండలంలో అధికార పార్టీ పట్ల దేవర వ్యతిరేకతను మోటు కట్టుకున్నయన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. దీంతో ఇక్కడ పోటీ ఏకపక్షం నుండి హెూరాహెూరీ స్థాయికి చేరింది.

## పార్వతీపురం నియోజకవర్గ పట్టాభిషేకం ఎవరికి..





అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున విపక్ష టిడిపి నుండి పోటీ చేస్తున్న ఇద్దరు అభ్యర్థులు మాదిగ సామాజిక వర్గానికి చెందిన వారే. అలాగే విద్యాదికులు కూడా. ప్రధానంగా వీరి మధ్య రసవత్తర పోటీ నెలకొని నువ్వా నేనా అన్న స్థితిలో రోజుకో మార్పు చోటు చేసుకుంటూ ఉత్కంఠను రేపుతోంది. సెట్టింగ్ ఎమ్మెల్యేగా వైసిపి అభ్యర్థి అలజంగి జోగారావు గత ఐదేళ్లుగా నిత్యం అందుబాటులో ఉంటూ కరోనాకాలంలో సైతం ప్రజలకు చేసిన సేవను ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రచారంలోకి బాగా తీసుకు వెళ్తూ ఇప్పటివరకు ఉన్న మద్దతును ఇక మీదట కూడా కొనసాగించి రెండోసారి అవకాశాన్ని ఇవ్వాలని కోరుతూ ముందుకు పోతుండడం గమనార్హం. విపక్ష టిడిపి నుండి బోనెల విజయ్ చంద్ర ప్రధానంగా పోటీ చేస్తున్నప్పటికీ పార్టీలో అంతర్గతంగా నెలకొన్న విభేదాలు ఎంపీ అభ్యర్థికి ఎమ్మెల్యే అభ్యర్థికి మధ్య ఉన్న దూరం కూడా ఈయనకు ప్రతికూల అంశాలుగా ఉన్నాయి. కాకపోతే ప్రధానంగా సిట్టింగ్ ఎమ్మెల్యే పై ఉన్న ఆరోపణలు ఇతరత్రా నేపథ్యంలో క్యాండిడేట్ తో సంబంధం లేకుండా పార్టీకి ఓటు వేయాలన్న దృక్పథంతో ఓటర్లు కృత నిశ్చయానికి వచ్చారన్న సంకేతాలు కనిపిస్తుండడంతో అధికార వైసిపి అభ్యర్థిని టెన్షన్ కు గురిచేస్తుండగా తెలుగుదేశం పార్టీకి ఉత్సాహాన్ని నింపుతుంది. దీన్ని తమకు అనుకూలంగా మార్చుకోవడంలో టిడిపి విఫలమవుతుందన్న చర్చ మెజార్టీ వర్గాల్లో లేకపోలేదు. మరి చివరి నిమిషంలో ఏమి జరగబోతుంది అన్న ఉత్కంఠ సర్వత్ర కనిపించడం గమనార్హం.

## సాలూరు కిరీటం రాజుగా.. రాణీకా...





ఈసారి ఎన్నికలు ఎక్కడా ఏకపక్షం లేకుండా హెూరాహెూరిని తలపిస్తున్నాయనటంలో సందేహం లేదు. అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుండి గత మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా చేసిన పీడిక రాజన్న దొర నాలుగోసారి గెలుపు కోసం తీవ్ర కసరత్తు చేస్తున్నారు. రెండు దశాబ్దాలుగా ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ ఆర్థిక రాజకీయపరమైన ఆరోపణల మకిలీ దరిచేరకపోవడంతో అజాతశత్రువుగా పేరుపొందిన రాజన్నదొరకు గత ఐదేళ్లుగా నియోజకవర్గంలో అమలవుతున్న సంక్షేమ పథకాలతో పాటు తాను చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ఈసారి కూడా ఎమ్మెల్యేగా ప్రజలు అక్కున చేర్చుకుంటారన్న నమ్మకంతో ఉన్నారు. కూటమి పార్టీ తరపున టిడిపి నుండి పోటీ చేస్తున్న గుమ్మడి సంధ్యారాణి గత రెండు పర్యాయాలు ఓటమి పాలు కావడంతో ఈసారి ఎలాగైనా గెలవాలన్నా పట్టుదలతో అలుపెరగని శ్రమ పడుతున్నారు. దీనికి తోడు చంద్రబాబు ప్రకటించిన మేనిఫెస్టో అంశాలు జనసేన బిజెపి పార్టీల సహకారం తోడుగా ఉంది. ముఖ్యంగా నియోజకవర్గంలో పట్టణ ప్రజానికం ఈమె పట్ల సానుభూతి పవనాలను కురిపిస్తుండడంతో గెలుపు అవకాశాలు మెరుగుపడుతున్నాయి. రాష్ట్రంలో టిడిపి పక్షాలకు వీస్తున్న గాలితోపాటు అధికార పార్టీపై ఉన్న ప్రజా వ్యతిరేక విధానాలు మచ్చ పెరిగిన ధరలు ప్రజల్లో జగన్ పాలన పట్ల విసుగు చెందిన వైనం తన గెలుపుకు ప్రచారస్త్రాలుగా పనిచేయడంతో ప్రజల నుండి కూడా ఆమెకు ఆదరణ లభిస్తుండడంతో గెలుస్తానన్న దీమాలో ఆమె ఉన్నారు. ఏది ఏమైనా నియోజకవర్గంలో అతి స్వల్ప మెజారిటీతో ఇరుపక్షాల్లో ఒకరు గట్టెక్కి అవకాశం ఉంది తప్ప భారీ మెజార్టీ ఆశలు లేవు.

## సమస్యల పరిష్కార కర్తకే నియోజకవర్గ ప్రజల పట్టం





రంపచోడవరం నియోజకవర్గం పేరు చెప్తేనే పోలవరం పునరావాస గ్రామాల సమస్యలు ఆవిష్కృతమవుతాయి. నియోజకవర్గ పరిధిలో ఐదు గ్రామాలు పోలవరం ముంపు బాధిత గ్రామాలుగా ఉండి నేటికి పూర్తిస్థాయిలో పునరావాసం ప్యాకేజీలు అందక అసంతృప్తితో ఉన్నారు. వీరంతా గత ఎన్నికల్లో అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి భారీ మెజార్టీని కట్టబెట్టిన విషయం తెలిసిందే. అయితే ఈసారి ఆ పరిస్థితి ఉండదని ఆ పార్టీకి చెందిన నాయకులే బాహాటంగా ఒప్పుకుంటుండడం గమనార్హం. నియోజకవర్గ నుండి అధికార వైసీపీ నుండి సిట్టింగ్ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి పోటీ చేస్తున్నారు. నియోజకవర్గంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు అభివృద్ధితోపాటు పార్టీ పెద్దలు అనంత బాబు మద్దతు నమ్మకంతో ఉన్నారు. ఈసారి కూడా గత మెజారిటీ కాకపోయినా స్వల్ప ఆదిక్యంతోనైనా గట్టెకుతానన్న నమ్మకంతో ముందుకు పోతున్నారు. విపక్ష తెలుగుదేశం పార్టీ నుండి మిరియాల శిరీష ను వ్యూహాత్మకంగా చంద్రబాబు నాయుడు టికెట్ కేటాయించి బరిలో నిలిపారు. ఆమె గతంలో అంగన్వాడీ టీచర్ గా పని చేసి వైసీపీ అరాచకాలకు తట్టుకోలేక ఉద్యోగాన్ని రాజీనామా చేసి జరిగిన విషయాన్ని చంద్రబాబు దృష్టిలో పెట్టడంతో ఆయన సానుకూలంగా స్పందించి ఆమెకు టిడిపి టికెట్ కేటాయించి గౌరవించడం నియోజకవర్గాల్లో ఆమె సామాజిక వర్గానికి చెందిన కుటుంబాలతో పాటు పెద్ద ఎత్తున ప్రజల నుండి మద్దతు కనిపించడం జరుగుతుంది. వీటితోపాటు బిజెపి జనసేన పార్టీల ఓట్ షేరింగ్ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున జరిగే అవకాశాలు ఉండటం అధికార పక్షం గత ఐదేళ్లలో నియోజకవర్గంలో సాగించిన అరాచక దమనకాండ పై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి తిరుగుబాటుతను మొదలవడం అధికార పార్టీని ఇరుకులో పెట్టగా టిడిపి అభ్యర్థికి అనుకూలంగా పరిస్థితులు చక్కదిద్దబడుతున్నాయి. వీరితోపాటు సిపిఎం పార్టీ నుండి ఇక్కడ పోటీలో అభ్యర్థి నిలబడడంతో ముంపు గ్రామాలకు చెందిన కుటుంబాలు ఆయనకు మద్దతు తెలుపుతూ ప్రచారంలో బాహాటంగా పాల్గొని ముమ్మరంగా నియోజకవర్గంలో కలియ తిరుగుతుండడంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన సాంప్రదాయ ఓటు బ్యాంకులో అధిక శాతం ఆయా గ్రామాలతో పాటు నియోజకవర్గంలోని మరికొన్ని ప్రాంతాలలో సిపిఎం పార్టీకి పడి అధికార వైసీపీకి గట్టి దెబ్బ తగిలి పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నాయి పెరిగిన నిత్య అవసరాల ధరలు పోలవరం ముంపు గ్రామాల సమస్యలు అధికార ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు చుట్టుముట్టి వైసీపీని ఉక్కిరిబిక్కిరి చేస్తుండగా సందట్లే సడే మియా అన్న మాదిరి తెలుగుదేశం పార్టీ సీట్ కైవసం చేసుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ గతంలో మాదిరి 40,000 మెజారిటీ కాకపోయినా స్వల్ప ఆధిక్యంతోనైనా గట్టిటక్కుతామన్నదేమాలో వైసిపి కూల్ గా ఉంది మరి ప్రజల నాడి ఎవరికి బలం చేకూర్చి పట్టం కడతాయో వేచి

## కురుపాం గడ్డ.. ఎవరి అడ్డా..





కురుపాం నియోజకవర్గంలో ఈసారి విచిత్రమైన పరిస్థితి కనిపిస్తుంది. గతంలో ఏ ఎన్నికల్లో చోటుచేసుకొని త్రిముఖ పోటీ ఈసారి నెలకొంది. పోటీలో ఎనిమిది మంది అభ్యర్థులు ఉన్నప్పటికీ ప్రధానంగా అధికార వైసిపి, విపక్ష టీడీపీ పోటీ పడుతుండగా ఫలితాన్ని శాసించే స్థాయిలో సిపిఎం పార్టీ ఉంది. గత రెండు ఎన్నికల్లో విజయం సాధించి సిట్టింగ్ ఎమ్మెల్యే గా ఉన్న పాముల పుష్ప శ్రీవాణి ముచ్చటగా మూడోసారి గెలిచి హ్యాట్రిక్ కొట్టాలన్న లక్ష్యంతో అధికార వైయస్సార్ సీపీ పార్టీ తరపున బరిలో ఉన్నారు. ఈమె నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులతో పాటు పదేళ్లుగా ప్రజలతో ఉన్న సత్సంబంధాలు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అందుతున్న సంక్షేమ పథకాలు ఎలా అయినా విజయ్ తీరానికి చేరుస్తాయి అన్న నమ్మకంతో ముందుకు పోతున్నారు. అయితే గత ఎన్నికల నాట అన్ని తానే పోల్ మేనేజ్మెంట్ వరకు దగ్గరుండి బాధ్యతలు చూసుకున్న మామ శత్రుచర్ల చంద్రశేఖర్ రాజు మరణించడం కేడర్లో కీలక నేతలు పక్క పార్టీలోకి చేరి క్రియాశీలకంగా ఉండడం కొంత ఇబ్బందికర పరిస్థితి కనిపిస్తుంది. ఇకపోతే కూటమి తరపున టిడిపి అభ్యర్థిగా తోయక జగదీశ్వరి మొదటిసారి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నారు. ఈమె నియోజకవర్గంలో అత్యధిక ఓటు శాతం కలిగిన జాతాపు సామాజిక వర్గానికి చెందిన వారు కావడం సామాన్య కుటుంబం నుండి వచ్చిన మహిళ కావడం నియోజకవర్గంలో ఈమె పట్ల సానుకూలత కనిపిస్తుంది. ముఖ్యంగా బిజెపి జనసేన క్యాడర్ అంతా ఏకతాటిపై ఆమె గెలుపు కోసం అహర్నిశలు కష్టపడుతుండడం కలిసి వచ్చే అంశం. తెలుగుదేశం పార్టీ ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలతో పాటు ప్రభుత్వం పట్ల ఉన్న ప్రజా వ్యతిరేకత ముఖ్యంగా గిరిజన ప్రాంతంలో ప్రధాన సమస్యలు ఎక్కడి గొంగళి అక్కడే ఉన్న మాదిరి ప్రజల్లో నిరాశను కలిగించడం, పెరిగిన ధరలు గిరిజన తెగలకు గత ప్రభుత్వంలో ఏమి మేలు జరగలేదన్న ఆరోపణలు ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్తూ మద్దతు కూడగట్టడంలో సఫలీకృతం అవుతున్నారు. స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన మాజీ ఎమ్మెల్యే ఇటీవల బిజెపి పార్టీ నుండి బహిష్కరణకు గురైన నిమ్మక జయరాజు పోటీ నుండి తప్పుకొని ఈమెకు మద్దతు పలకడం కలిసి వచ్చే అంశం. నియోజకవర్గంలో నికార్సైన గిరిజన నినాదం తో పాటు టిడిపి రాష్ట్ర పారపార్వతీపురర్శి వీరేష్ దేవ్, దత్తి లక్ష్మణరావు బాధ్యతలు అన్నింటిని తమ భుజాలపై వేసుకొని ముందుకెళ్తుండడంతో విజయవకాశాలు దగ్గరగా ఉన్నాయని పరిస్థితులు స్పష్టం చేస్తున్నాయి. వీరితోపాటు నియోజకవర్గంలో గెలవక పోయినప్పటికీ గౌరవప్రదమైన ఓటు బ్యాంకును సంపాదించుకొని అధికార విపక్ష గెలుపు అవకాశాలపై ప్రభావం చూపే పరిస్థితుల్లో సిపిఎం పార్టీ తరపున పోటీ చేస్తున్న ముండంగి రమణ గుమ్మలక్ష్మీపురం మండలానికి చెందిన వ్యక్తి కావడం ఏజెన్సీ ప్రాంతంలో పట్టున్న వైసీపీ ఓట్ బ్యాంకు ను చీల్చుతారన్న చర్చ సాగుతుంది. అయితే గిరిజన నినాదాన్ని ఎత్తుకున్న టిడిపికి కూడా ఈయన పోటీ కొంతమేర గిరిజన ఓట్లను చీల్చుతారన్న వాదన లేకపోలేదు. ఏది ఏమైనా కురుపంలో త్రిముక్కు పోటీ మూలంగా ఫలితాన్ని రాజకీయ ఉద్దండలు కూడా అంచనా వేయలేకపోవడం కొసమెరుపు.

## గిరిజనుల ఆకాంక్ష తీర్చిన వారికే అరకు పీఠం..





అరకు స్థానం నుండి అధికార వైసీపీ తరపున కొండదొర సామాజిక వర్గానికి చెందిన రేగామత్సలింగం పోటీలో ఉండగా బిజెపి తరపున పాంగి రాజారావు అదే సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి ప్రధానంగా పోటీపడుతుండగా కాంగ్రెస్ ఇండియా కూటమి తరపున సీనియర్ నాయకులు వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన శెట్టి గంగాధర్ రావు పోటీలో ఉన్నారు. రేగాం మత్స్యలింగం గతంలో హుకుంపేట జడ్పిటిసిగా పనిచేసే మండలంలోని కుటుంబాలతో సుపరిచితుడుగా ఉండి ఈసారి అధికార పార్టీ తరపున ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నారు. బిజెపి తరపున బరిలో ఉన్న పాంగి రాజారావు విస్తృతంగా ప్రచారం చేస్తున్నప్పటికీ నియోజకవర్గంలో కమలం గుర్తు పట్ల గిరిజన సామాజిక వర్గ కుటుంబాలలో మారుమూల ప్రాంతాలలో ఆ మేరకు ప్రచార బాహుల్యాన్ని పొందక పోతుండడం కొంత విపత్కర పరిస్థితిని నెలకొంది. కాకపోతే ఎంపీ అభ్యర్థిగా కూడా బిజెపి క్యాండిడేట్ పోటీ చేస్తుండడంతో నియోజకవర్గంలో గుర్తును జన బహుళయంలోకి తీసుకువెళ్లడానికి విస్తృత ప్రచారాన్ని కొనసాగించడం ఎన్నికల ముందర అనుకూలిస్తుందని అంచనాతో ఉన్నారు. వీరితోపాటు నియోజకవర్గ నుండి తలపండిన రాజకీయ నేత శెట్టి గంగాధర్ రావు చివరిదాకా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశించి బంగపడటంతో కాంగ్రెస్ పార్టీలో చేరి టికెట్ సంపాదించి బరిలో ఉన్నారు. గత దశాబ్దాల కాలంగా అరుకు నియోజకవర్గంలో ఈయనకు మంచి పరిచయాలు సత్సంబంధాలు కుటుంబాలు ఇమిడి ఉన్నాయి. ఈయన పోటీతో నియోజకవర్గంలో సాంప్రదాయ ఓటు బ్యాంకు ఉన్నటువంటి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి పెద్ద ఎదురుదెబ్బ అవుతుందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఫలితంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నష్టపోయి బిజెపి గెలిచే అవకాశాలు ప్రస్తుతానికి కనిపిస్తున్నప్పటికీ కొద్దిగా గొప్ప మెజారిటీతో వైసిపి గట్టెక్కుతుందన్న నమ్మకం ఆయా పార్టీ వర్గాల్లో ఉంది చివరి నిమిషంలో ఏం జరుగుతుందో వేచి చూడాల్సిందే.

## పాడేరు ఇరు పార్టీలకు ప్రతిష్టాత్మకం..





ప్రస్తుత ఎన్నిక అరకు పార్లమెంట్ పరిధిలో పాడేరు నియోజకవర్గం లోని ప్రతిష్టాత్మకంగా సాగే పరిస్థితులు స్పష్టమవుతున్నాయి. ఎందుకంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సొంత నియోజకవర్గం కావడం ఇక్కడే నుండే మెజారిటీ సాధించి బిజెపి సీటును కైవసం చేసుకోవాలన్న దృక్పథంతో వెళ్తుండడంతో పాడేరు నియోజకవర్గం ఫలితాలు అరకు పార్లమెంటుపై ప్రభావం చూపే అవకాశాలు కనిపిస్తున్నాయి. దాంతో ఎమ్మెల్యే ఎన్నికలపై స్పష్టత రానుంది. పాడేరు నియోజకవర్గం నుండి అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున భగత్ సామాజిక వర్గానికి చెందిన మత్స్య లింగం విశ్వేశ్వర రాజు పోటీ చేస్తున్నారు. ఈయన జగన్మోహన్ రెడ్డికి వీర విధేయుడు కావడంతో గతంలో ఎస్టీ కమిషన్ చైర్మన్ గా కూడా పనిచేసే నియోజకవర్గం పార్టీతో పాటు ప్రజల్లో మంచి పట్టు సాధించి ఎన్నికలకు వెళ్తున్నారు. నియోజకవర్గంలో త్రిముఖ పోటీ ఉన్నప్పటికీ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు, సాంప్రదాయ ఓటు బ్యాంకు తనను గెలిపిస్తాయన్న నమ్మకంతో దృఢ నిశ్చయంగా ఉన్నారు. టిడిపి నుండి పోటీ చేస్తున్న గిడ్డి ఈశ్వరి గతంలో కూడా 2014లో ఎమ్మెల్యేగా పనిచేసిన అనుభవం ఉంది. 2019లో పోటీ చేసి ఓటమి పాలు అయినప్పటికీ నియోజకవర్గాన్ని వదలకుండా పార్టీని నడిపించడంతో ప్రజల మధ్య ఉండడం కలిసి వచ్చే అంశం. అలాగే చంద్రబాబు నాయుడు మేనిఫెస్టో పాటు అరకు పాడేరు నియోజకవర్గం గత ఐదేళ్లలో అధికార పార్టీ చేపట్టిన ల్యాండ్ మైన్ ఇసుక దోపిడీల మరింత ముఖ్యంగా ఆ పార్టీ పెద్దల కబ్జా చేతనలు దౌర్జన్యాలు ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లి తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా మలుచుకునే క్రమంలో సఫలీకృతమయ్యారన్న చర్చ బలంగా ఉండడంతో గెలుపు అవకాశాలపై దీని ప్రభావం చూపిస్తుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఇదిలా ఉండగా కాంగ్రెస్ పార్టీ తరపున కొండదొర సామాజిక వర్గానికి చెందిన శతక మల్లిబాబు పోటీ చేస్తున్నారు. ఇంతవరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో జగన్మోహన్ రెడ్డికి వేరే విధిగా ఉంటూ నియోజకవర్గంలో గుర్తింపు పొందిన నాయకునిగా వెలిగి ట్రైకార్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టారు. అప్పటి ఎమ్మెల్యే కొట్టు గల్లి భాగ్యలక్ష్మి, ఎంపీ గొట్టేటి మాధవి ఇద్దరూ మల్లి బాబు ఎదుగుదల చూడలేక పొమ్మనలేక పొగ పెట్టడంతో అధిష్టానం కూడా పట్టించుకోకపోవడం మూలంగా పార్టీ నుండి బయటపడి కాంగ్రెస్ పార్టీలో చేరి టికెట్ సంపాదించుకొని పోటీలో నిలిచారు. దీంతో ఈయనకు గెలుపు అవకాశాలు లేకపోయినప్పటికీ సాంప్రదాయంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఓటు బ్యాంకు తనపక్క మలుచుకుని ఎన్నికల్లో ప్రభావం చూపే పరిస్థితి పక్కాగా ఉంటుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు ఈయన పోటీ మూలంగా అధికార వైసీపీకి ఎంతో కొంత నష్టం వాటిల్లే ప్రమాదం లేకపోలేదు ఫలితంగా నియోజకవర్గము నుండి తెలుగుదేశం పార్టీ గెలిచే పరిస్థితి కొంత కనిపిస్తున్నప్పటికీ ఎంపీ అభ్యర్థిగా ఈ నియోజకవర్గం నుండి అధికార వైసిపి నుండి తనుజారని పోటీలో ఉండడంతో ఈ మబ్బులన్నీ చేదించుకుపోయి అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తుందని గట్టి నమ్మకంతో ఉన్నారు.



# హైదరాబాద్‌తో జరిగే మ్యాచ్‌కు రోహిత్ దూరం

ఐపీఎల్ 2024 సీజన్లో పేలవ ప్రదర్శన కనబరుస్తున్న ముంబై ఇండియన్స్.. మరో ఆసక్తికర పోరుకు సిద్ధమైంది. సోమవారం వాంఖడే వేదికగా జరుగనున్న మ్యాచ్లో సన్‌రైజర్స్ హైదరాబాద్తో అమీతుమీ తేల్చుకోనుంది. ఇప్పటికే 11 మ్యాచ్లో ఎనిమిదింటిలో ఓడిన ముంబై ఇండియన్స్ ప్లే ఆఫ్స్ రేసు నుంచి తప్పుకుంది. టోర్నీలో మిగిలిన మూడు మ్యాచ్లు గెలిచినా ముంబై ఇండియన్స్ ప్లే ఆఫ్స్ చేరలేదు. మరోవైపు 10 మ్యాచ్లో 6 గెలిచి పాయింట్స్ టేబుల్లో నాలుగో స్థానంలో నిలిచిన సన్‌రైజర్స్ హైదరాబాద్.. ముంబైని ఓడించి ప్లే ఆఫ్స్ అవకాశాలను మెరుగుపరుచుకోవాలనుకుంటుంది. ఈ క్రమంలోనే ఈ పోరుపై సర్వత్రా ఆసక్తినెలకొంది. ఇప్పటికే ప్లే ఆఫ్స్ రేసు నుంచి తప్పుకున్న ముంబై ఇండియన్స్ తమ తుది జట్టులో మార్పులు చేసే అవకాశం ఉంది. వెన్ను గాయంతో ఇబ్బంది పడుతున్న రోహిత్ శర్మ.. సన్‌రైజర్స్ హైదరాబాద్తో మ్యాచ్కు దూరంగా ఉండే అవకాశం ఉంది. కేకేఆర్తో మ్యాచ్లో ఇంపాక్ట్ ప్లేయర్గా బరిలోకి దిగిన రోహిత్ శర్మ.. తీవ్రంగా నిరాశపరిచాడు. టీ20 ప్రపంచకప్ నేపథ్యంలో అతను రెస్ట్ తీసుకునే అవకాశాలు ఉన్నాయి. అతనితో పాటు జస్ప్రీత్ బుమ్రాకు కూడా రెస్ట్ ఇచ్చే ఛాన్స్ ఉంది. రోహిత్ శర్మ దూరమైతే ఇషాన్ కిషన్తో కలిసి సూర్యకుమార్ యాదవ్ ఓపెనింగ్ చేస్తాడు. జస్ప్రీత్ బుమ్రా స్థానంలో ఆకాశ్ మధ్వాల్ బరిలోకి దిగుతాడు. మిగతా కాంబినేషన్లో పెద్దగా మార్పులు చేసే అవకాశం లేదు. నమన్ ధిర్ తుది జట్టులో వస్తాడు. తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, నెహాల్ వధేరా, టీమ్ డేవిడ్ మిడిలార్డర్లో ఆడనుండగా.. గెరాల్డ్ కోయిట్జీ, పియూష్ చావ్లా, నువాన్ తుషారా బౌలింగ్ బాధ్యతలు పంచుకోనున్నారు.

**ముంబై ఇండియన్స్ తుది జట్టు(అంచనా) :** సూర్యకుమార్ యాదవ్, ఇషాన్ కిషన్, నమన్ ధిర్, తిలక్ వర్మ, నెహాల్ వధేరా, హార్దిక్ పాండ్యా, టీమ్ డేవిడ్, గెరాల్డ్ కోయిట్జీ, పియూష్ చావ్లా, జస్ప్రీత్ బుమ్రా/ఆకాష్ మధ్వాల్, నువాన్ తుషారా



# చరిత్ర సృష్టించిన ధోనీ

## ఐపీఎల్‌లో ఆల్‌టైమ్ రికార్డు

ధర్మశాల వేదికగా పంజాబ్ కింగ్స్తో జరిగిన మ్యాచ్లో చెన్నై సూపర్ కింగ్స్ 28 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ కీలక పోరులో గెలిచి ప్లేఆఫ్స్ రేసులో సీఎస్కే ముందంజలో నిలిచింది. పాయింట్ల పట్టికలో అయిదో స్థానం నుంచి మూడో స్థానానికి ఎగబాకింది. తొలుత బ్యాటింగ్ చేసిన చెన్నై నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్లకు 167 పరుగులు చేసింది. రవీంద్ర జడేజా (46; 26 బంతుల్లో, 34, 26) టాప్ స్కోరర్. రుతురాజ్ గైక్వాడ్ (32; 21 బంతుల్లో, , డారిల్ మిచెల్ (30; 19 బంతుల్లో, కీలక పరుగులు సాధించారు. శివమ్ దూబె, ఎంఎస్ ధోనీ ఎదుర్కొన్న తొలి బంతికే పెవిలియన్కు చేరారు. పంజాబ్ బౌలర్లలో రాహుల్ చాహర్ (3/23), హర్షల్ పటేల్ (3/24) చెరో మూడు వికెట్లతో సత్తాచాటారు.

అనంతరం ఛేదనలో 20 ఓవర్లలో తొమ్మిది వికెట్లు కోల్పోయి 139 పరుగులే చేసింది. ప్రభ్సిమ్రాన్ సింగ్ (30; 23 బంతుల్లో, 24, 26), శశాంక్ సింగ్ (27; 20 బంతుల్లో, 44) టాప్ స్కోరర్లు. సీఎస్కే బౌలర్లలో రవీంద్ర జడేజా (3/20) మూడు, సిమర్జీత్ సింగ్ (2/16), తుషార్ దేశ్పాండే (2/35) చెరో రెండు వికెట్లు తీశారు. అయితే ఈ మ్యాచ్లో మహేంద్ర సింగ్ ధోనీ అరుదైన రికార్డు సాధించాడు. జితేశ్ శర్మ ఇచ్చిన క్యాచ్ అందుకున్న ధోనీ ఘనత అందుకున్నాడు.

ఐపీఎల్ చరిత్రలో 150 క్యాచ్లను అందుకున్న తొలి వికెట్ కీపర్గా చరిత్రకెక్కాడు. లీగ్లో ధోనీ 150 క్యాచ్లతో పాటు 42 స్టంపింగ్స్ చేశాడు. ఐపీఎల్లో అత్యధిక క్యాచ్లు, స్టంపింగ్స్ చేసిన వికెట్ కీపర్ల జాబితాలో ధోనీ తర్వాతి స్థానంలో దినేశ్ కార్తీక్ ఉన్నాడు. దినేశ్ కార్తీక్ 141 క్యాచ్లు, 36 స్టంపింగ్స్ చేశాడు. ఆ తర్వాతి స్థానాల్లో వృద్ధిమాన్ సాహా (141 క్యాచ్లు, 36 స్టంపింగ్స్), రిషభ్ పంత్ (75 క్యాచ్లు, 21 స్టంపింగ్స్), రాబిన్ ఉతప్ప (57 క్యాచ్లు, 33 స్టంపింగ్స్) ఉన్నారు.

# పంజాబ్ రికార్డుకు చెన్నై బ్రేక్



పంజాబ్ కింగ్స్ చేతిలో వరుస పరాజయాలకు చెన్నై సూపర్ కింగ్స్ ఎట్టకేలకు బ్రేక్లు వేసింది. ధర్మశాల వేదికగా ఆదివారం జరిగిన మ్యాచ్లో పంజాబ్పై 28 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. దీంతో తమపై పంజాబ్ సాధించిన వరుస అయిదు విజయాలకు ముగింపు లభించింది. అంతేగాక ఈ గెలుపుతో సీఎస్కే ప్లేఆఫ్స్ అవకాశాలను మెరుగు పర్చుకుంది. అయిదో స్థానం నుంచి మూడో స్థానానికి ఎగబాకింది. తొలుత బ్యాటింగ్ చేసిన చెన్నై నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్లకు 167 పరుగులు చేసింది. రవీంద్ర జడేజా (46; 26 బంతుల్లో, 34, 26) టాప్ స్కోరర్. రుతురాజ్ గైక్వాడ్ (32; 21 బంతుల్లో, 44, 16), డారిల్ మిచెల్ (30; 19 బంతుల్లో, 24, 16) కీలక పరుగులు సాధించారు. శివమ్ దూబె, ఎంఎస్ ధోనీ ఎదుర్కొన్న తొలి బంతికే పెవిలియన్కు చేరారు. పంజాబ్ బౌలర్లలో రాహుల్ చాహర్ (3/23), హర్షల్ పటేల్ (3/24) చెరో మూడు వికెట్లతో సత్తాచాటారు.

అనంతరం ఛేదనలో పంజాబ్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్లు కోల్పోయి 139 పరుగులే చేసింది. ఛేజింగ్లో ఏ దశలోనూ పంజాబ్ విజయం దిశగా సాగలేదు. తొమ్మిది పరుగులకే కీలక రెండు వికెట్లు కోల్పోయింది. జానీ బెయిర్స్టో (7; 6 బంతుల్లో), రొసో (డకౌట్, 3 బంతుల్లో)ను తుషార్ దేశ్పాండేను ఔట్ చేసి పంజాబ్ను ఆదిలోనే దెబ్బతీశాడు. ఈ దశలో బ్యాటింగ్కు వచ్చిన శశాంక్ సింగ్ (27; 20 బంతుల్లో, 44)తో కలిసి ప్రభ్సిమ్రాన్ సింగ్ (30; 23 బంతుల్లో, 24, 26) ఇన్నింగ్స్ చక్కదిద్దడానికి ప్రయత్నించాడు. 62/2తో పంజాబ్ కాస్త కోలుకుంటున్నట్లుగా కనిపించింది. కానీ సీఎస్కే బౌలర్లు పుంజుకోవడంతో పంజాబ్ బ్యాటర్లు ఎక్కువసేపు క్రీజులో నిలవలేకపోయారు. అలా వచ్చి ఇలా పెవిలియన్కు క్యూ కట్టారు. దీంతో 78 పరుగులకు పంజాబ్ కింగ్స్ ఏడు వికెట్లు కోల్పోయింది. ఆ తర్వాత సీఎస్కే విజయానికి ఎక్కువసేపు సమయం పట్టదనిపించింది. కానీ పంజాబ్ టెయిలెండర్లు పోరాడారు. ఓటమి అంతరాన్ని తగ్గించారు. హర్ప్రీత్ బ్రార్ (17; 13 బంతుల్లో, 24), రబాడ (11; 10 బంతుల్లో) అజేయంగా నిలిచి పంజాబ్ను ఆలౌట్ కాకుండా కాపాడారు.



# కింగ్ కోహ్లి ఆల్‌టైమ్ రికార్డు

ఐపీఎల్–2024 సెకండ్ హాఫ్లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు టాప్ గేర్లో దూసుకెళ్తోంది. డబుల్ హాట్రిక్ ఓటముల తర్వాత ఎట్టకేలకు గెలుపు బాట పట్టిన ఆర్సీబీ హ్యాట్రిక్ విజయాలతో ప్లేఆఫ్స్ ఆశలు సజీవంగా ఉంచుకుంది. చిన్నస్వామి స్టేడియం వేదికగా శనివారం గుజరాత్ టైటాన్స్తో జరిగిన మ్యాచ్లో నాలుగు వికెట్ల తేడాతో గెలిచింది. పాయింట్ల పట్టికలో అట్టడుగన నుంచి ఏడో స్థానానికి ఎగబాకింది. మొదట బ్యాటింగ్ చేసిన గుజరాత్ టైటాన్స్ ఆర్సీబీ బౌలర్ల ధాటికి 19.3 ఓవర్లలో 147 పరుగులకు ఆలౌటైంది. షారుక్ ఖాన్ (37; 24 బంతుల్లో, 54, 16), రాహుల్ తెవాతియా (35; 21 బంతుల్లో, 54, 26), డేవిడ్ మిల్లర్ (30; 20 బంతుల్లో, 34, 26) పరుగులు సాధించారు. యశ్ దయాళ్ (2/21), విజయ్ కుమార్ వైశాక్ (2/23), మహ్మద్ సిరాజ్ (2/29) తలో రెండు వికెట్లతో సత్తాచాటారు. అనంతరం బెంగళూరు 13.4 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. పవర్ప్లేలో (92/1)నే ఆర్సీబీ విజయం ఖరారైంది. కానీ ఆ తర్వాత 25 పరుగుల వ్యవధిలోనే ఆరు వికెట్లు కోల్పోయింది. అయినప్పటికీ మోస్తారు టార్గెట్ కావడంతో బెంగళూరు సునాయాసంగా విజయం తీరాలకు చేరింది. కెప్టెన్ డుప్లెసిస్ (64; 23 బంతుల్లో, 104, 36) మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. విరాట్ కోహ్లి (42; 27 బంతుల్లో, 24, 46) రాణించాడు. గుజరాత్ బౌలర్లలో లిటిల్ (4/45) నాలుగు వికెట్లు తీశాడు. అయితే ఈ క్రమంలో కింగ్ కోహ్లి అరుదైన రికార్డు సాధించాడు. ఐపీఎల్లో విజయం సాధించిన మ్యాచ్లో 4000 పరుగులు సాధించిన ఏకైక ప్లేయర్గా చరిత్ర సృష్టించాడు. ఐపీఎల్లో విజయాల్లో అత్యధిక పరుగులు చేసిన జాబితాలో కోహ్లి 4039 పరుగులతో టాప్లో ఉన్నాడు. విరాట్ తర్వాతి స్థానాల్లో శిఖర్ ధావన్ (3945), రోహిత్ శర్మ (3918), డేవిడ్ వార్నర్ (3710), సురేశ్ రైనా (3559) ఉన్నారు. అంతేగాక కోహ్లి మరో రికార్డు నెలకొల్పాడు.

# పిచ్ స్లోగా ఉన్నందుకే ఓడాం



తాము ఊహించినదానికంటే పిచ్ చాలా నెమ్మదిగా ఉందని, దాంతోనే ఓటమిపాలయ్యామని పంజాబ్ కింగ్స్ కెప్టెన్ సామ్ కరణ్ తెలిపాడు. ఐపీఎల్ 2024 సీజన్లో భాగంగా చెన్నై సూపర్ కింగ్స్తో జరిగిన మ్యాచ్లో పంజాబ్ కింగ్స్ పేలవ బ్యాటింగ్తో 28 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఈ మ్యాచ్ అనంతరం తమ పరాజయంపై స్పందించిన సామ్ కరణ్.. బ్యాటింగ్ వైఫల్యమే తమ విజయవకాశాలను దెబ్బతీసిందన్నాడు. 'మేం అద్భుతంగా బౌలింగ్ చేశామని భావించాం. ముఖ్యంగా రాహుల్ చాహర్, హర్షల్ పటేల్ అసాధారణ ప్రదర్శన కనబర్చారు. ఫస్ట్ ఇన్నింగ్స్ ముగిసిన తర్వాత మా ప్రదర్శన పట్ల చాలా సంతోషంగా ఫీలయ్యాం. కానీ దురదృష్టవశాత్తు విజయాన్ని అందుకోలేకపోయాం. మేం ఊహించిన దానికంటే వికెట్ చాలా నెమ్మదిగా ఉంది. మేం పేస్, బౌన్స్ను ఆశించాం. కానీ అలా జరగలేదు. తదుపరి మ్యాచ్కు మాకు విశ్రాంతి ఉంది. ఆర్సీబీతో జరిగే ఆ మ్యాచ్కు అన్ని విధాలుగా సిద్ధమవుతాం.'అని సామ్ కరణ్ చెప్పుకొచ్చాడు. ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన చెన్నై సూపర్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్లకు 167 పరుగులు చేసింది. రవీంద్ర జడేజా (26 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్లతో 46) టాప్ స్కోరర్. రుతురాజ్ గైక్వాడ్ (21 బంతుల్లో, 4 ఫోర్లు, సిక్స్తో 32), డారిల్ మిచెల్ (19 బంతుల్లో, 2 ఫోర్లు, సిక్స్తో 30) కీలక పరుగులు సాధించారు. శివమ్ దూబె, ఎంఎస్ ధోనీ ఎదుర్కొన్న తొలి బంతికే పెవిలియన్కు చేరారు. పంజాబ్ బౌలర్లలో రాహుల్ చాహర్ (3/23), హర్షల్ పటేల్ (3/24)తలో మూడు వికెట్లతో సత్తాచాటారు.

అనంతరం ఛేదనలో పంజాబ్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్లు కోల్పోయి 139 పరుగులే చేసి ఓటమిపాలైంది. ప్రభ్సిమ్రాన్ సింగ్(23 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్లతో 30), శశాంక్ సింగ్(20 బంతుల్లో 4 ఫోర్లతో 27) టాప్ స్కోరర్లుగా నిలిచారు. సీఎస్కే బౌలర్లలో రవీంద్ర జడేజా (3/20) మూడు, సిమర్జీత్ సింగ్ (2/16), తుషార్ దేశ్పాండే (2/35) చెరో రెండు వికెట్లు తీశారు.

# మహిళల టీ 20 వరల్డ్‌కప్ షెడ్యూల్ విడుదల




మహిళల టీ20 వరల్డ్ కప్–2024 షెడ్యూల్ను ఐసీసీ ప్రకటించింది. అక్టోబర్ 3 నుంచి ప్రారంభం కానున్న ఈ మెగాటోర్నీకి బంగ్లాదేశ్ ఆతిథ్యం ఇవ్వనుంది. మొత్తం పది దేశాలు పోటీపడనున్నాయి. వీటిని రెండు గ్రూపులుగా విభజించారు. ఒక్కో గ్రూప్లో అయిదు దేశాలు ఉన్నాయి. గ్రూప్–ఏలో డిఫెండింగ్ ఛాంపియన్ ఆస్ట్రేలియాతో పాటు భారత్, పాకిస్థాన్, న్యూజిలాండ్, న్యూజిలాండ్, క్వాలిఫయిర్–1 టీమ్స్ ఉన్నాయి. గ్రూప్–బిలో ఇంగ్లండ్, వెస్టిండీస్, బంగ్లాదేశ్, దక్షిణాఫ్రికా, క్వాలిఫయర్ 2 జట్లు ఉన్నాయి. గ్రూప్ దశలో ప్రతి జట్టు మిగిలిన జట్లతో ఒక్కో మ్యాచ్లో తలపడతాయి. ఆయా గ్రూప్లో నిలిచిన టాప్–2 జట్లు సెమీఫైనల్కు చేరుకుంటాయి. సిల్హెట్ వేదికగా అక్టోబర్ 17, ఢాకా వేదికగా అక్టోబర్ 18న సెమీస్ జరగనున్నాయి. ఢాకా వేదికగా అక్టోబర్ 20న ఫైనల్ మ్యాచ్ జరగనుంది. ప్రారంభ మ్యాచ్లో ఇంగ్లండ్–సౌతాఫ్రికా తలపడనున్నాయి. భారత్ విషయానికొస్తే..అన్ని గ్రూప్ మ్యాచ్లు సిల్హెట్ వేదికగా ఆడనున్నాయి. అక్టోబర్ 4న న్యూజిలాండ్తో తొలి మ్యాచ్ ఆడనుంది. అక్టోబర్ 6న పాకిస్థాన్తో, 9న క్వాలిఫయిర్–1 టీమ్తో, 13వ తేదీన ఆస్ట్రేలియాతో పోటీపడనున్నాయి.

**టీ20 ఉమెన్స్ వరల్డ్ కప్ 2024 పూర్తి షెడ్యూల్ :**
అక్టోబర్ 3: ఇంగ్లండ్ సౌతాఫ్రికా, ఢాకా అక్టోబర్ 3: బంగ్లాదేశ్ క్వాలిఫయర్ 2, ఢాకా అక్టోబర్ 4: ఆస్ట్రేలియా క్వాలిఫైయర్ 1, సిల్హెట్ అక్టోబర్ 4: ఇండియా న్యూజిలాండ్, సిల్హెట్, అక్టోబర్ 5: దక్షిణాఫ్రికా వెస్టిండీస్, ఢా కా అక్టోబర్ 5: బంగ్లాదేశ్ ఇంగ్లండ్, ఢాకా అక్టోబర్ 6: న్యూజిలాండ్ క్వాలిఫైయర్ 1, సిల్హెట్, అక్టోబర్ 6: భారత్ పాకిస్థాన్, సిల్హెట్, అక్టోబర్ 7 : వెస్టిండీస్ క్వాలిఫైయర్ 2, ఢాకా. అక్టోబర్ 8: ఆస్ట్రేలియా పాకిస్థాన్, సిల్హెట్ అక్టోబర్ 9: బంగ్లాదేశ్ వెస్టిండీస్, ఢాకా. అక్టోబర్ 9 : ఇండియా క్వాలిఫైయర్ 1, సిల్హెట్, అక్టోబర్ 10: దక్షిణాఫ్రికా క్వాలిఫైయర్ 2, ఢాకా, అక్టోబర్ 11: ఆస్ట్రేలియా న్యూజిలాండ్, సిల్హెట్. అక్టోబర్ 11: పాకిస్తాన్ క్వాలిఫైయర్ 1, సిల్హెట్. అక్టోబర్ 12: ఇంగ్లండ్ వెస్టిండీస్, ఢాకా. అక్టోబర్ 12: బంగ్లాదేశ్ సౌతాఫ్రికా, ఢాకా, అక్టోబర్ 13: పాకిస్థాన్ న్యూజిలాండ్, సిల్హెట్, అక్టోబర్ 13: భారత్ ఆస్ట్రేలియా, సిల్హెట్, అక్టోబర్ 14: ఇంగ్లాండ్ క్వాలిఫైయర్ 2, ఢాకా, అక్టోబర్ 17: సెమీ ఫైనల్–1, సిల్హెట్, అక్టోబర్ 18: సెమీ ఫైనల్–2, ఢాకా అక్టోబర్ 20: ఫైనల్, ఢాకా.

# అన్మోల్‌ప్రీత్ సింగ్‌పై వేటు



ఐపీఎల్–2024లో సన్‌రైజర్స్ హైదరాబాద్ మరో ఆసక్తికర పోరుకు రంగం సిద్ధమైంది. వాంఖడే వేదికగా రేవు ముంబై ఇండియన్స్తో తలపడనుంది. ప్లేఆఫ్స్ రేసులో ముందంజలో ఉండాలంటే సన్‌రైజర్స్ తప్పక విజయం సాధించాల్సిందే. ఈ సీజన్లో పది మ్యాచ్లు ఆడిన ఎస్ఆర్హెచ్ ఆరింట్లో గెలిచి 12 పాయింట్లతో నాలుగో స్థానంలో నిలిచింది. టేబుల్ టాపర్ రాజస్థాన్ రాయల్స్ను ఒక్క పరుగు తేడాతో గెలిచి ఉత్సాహంతో ఉన్న హైదరాబాద్.. ముంబైపై కూడా ఆధిపత్యం చెలాయించి ప్లేఆఫ్స్ అవకాశాలను మెరుగుపర్చుకోవాలని భావిస్తోంది. అయితే ఇప్పటికే ప్లేఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించిన ముంబై ఇండియన్స్ను తక్కువగా అంచనా వేయలేని పరిస్థితి. సెమీస్కు క్వాలిఫై కావడం అసాధ్యం కాబట్టి, ముంబై స్వేచ్ఛగా అత్యుత్త ఆటను ప్రదర్శించే అవకాశాలూ ఉంటాయి. అంతేగాక సొంతమైదానంలో ఆడటం ముంబైకు కలిసొచ్చే అంశం. ఈ నేపథ్యంలో ప్రత్యేక ప్రణాళికలతో ముంబై ఇండియన్స్ ఓడించాలని సన్‌రైజర్స్ భావిస్తోంది. వాంఖడే వేదికగా జరిగిన గత మ్యాచ్లో పిచ్ బ్యాటింగ్కు ఆశించినంతగా అనుకూలించలేదు. పరుగులు చేయడానికి కేకేఆర్, ముంబై జట్లు తీవ్రంగా శ్రమించాయి. దీంతో జట్టులోకి అనుభవజ్ఞులను తీసుకురావాలని ఎస్ఆర్హెచ్ టీమ్ మేనేజ్మెంట్ ఆలోచిస్తోంది. గత రెండు మ్యాచ్లో విఫలమైన అన్మోల్ప్రీత్ సింగ్పై వేటు వేయాలని యోచిస్తోంది. అతని స్థానంలో మయాంక్ అగర్వాల్కు అవకాశం ఇవ్వాలని భావిస్తోంది. కాగా, ఐపీఎల్లో ఇప్పటివరకు ఇరు జట్లు 22 సార్లు తలపడ్డాయి. పది మ్యాచ్లో హైదరాబాద్, మిగిలిన 12 మ్యాచ్లో ముంబై గెలిచింది. అయితే ఈ సీజన్లో తలపడిన గత మ్యాచ్లో ముంబై ఇండియన్స్పై ఎస్ఆర్హెచ్దే పైచేయి. 523 పరుగులు నమోదైన ఆ మ్యాచ్లో సన్‌రైజర్స్ 31 పరుగుల తేడాతో విజయం సాధించింది.

సన్‌రైజర్స్ హైదరాబాద్ తుది జట్టు (అంచనా)
ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ, మయాంక్ అగర్వాల్/అన్మోల్ప్రీత్ సింగ్, హెన్రిచ్ క్లాసెన్, నితీశ్ రెడ్డి, అబ్దుల్ సమద్, షాబాజ్ అహ్మద్, మార్కో జేన్సన్, ప్యాట్ కమిన్స్, భువనేశ్వర్ కుమార్, నటరాజన్
ఇంపాక్ట్ ప్లేయర్: జయదేవ్ ఉనద్కత్

## నటరాజన్ వరల్డ్ కప్‌కు ఎంపిక చేయకపోవడంపై

# వాట్సన్ ఆశ్చర్యం వ్యక్తం

టీ20 ప్రపంచకప్కు ప్రకటించిన భారత జట్టుపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. సత్తాచాటుతున్న యువ ఆటగాళ్లకు టీమిండియాలో చోటు దక్కకపోవడంపై మాజీ క్రికెటర్లు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తాజాగా ఆస్ట్రేలియా మాజీ ఆల్రౌండర్ షేన్ వాట్సన్ భారత జట్టు ఎంపికపై కీలక వ్యాఖ్యలు చేశాడు. యార్కర్లు, వైవిధ్యమైన బంతులు సంధించే సన్‌రైజర్స్ హైదరాబాద్ బౌలర్ నటరాజన్ను వరల్డ్ కప్కు ఎంపిక చేయకపోవడంపై వాట్సన్ ఆశ్చర్యం వ్యక్తం చేశాడు. ఎడమచేతి వాటం బౌలర్ అయిన నటరాజన్ జట్టులో ఉంటే భారత్కు అదనపు బలంగా చేకూరుతుందని అభిప్రాయపడ్డాడు.

రోహిత్ సారథ్యంలో 15 మందితో కూడిన జట్టును బీసీసీఐ ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. పేస్ విభాగంలో జస్ప్రీత్ బుమ్రాతో పాటు మహ్మద్ సిరాజ్, అర్షదీప్ సింగ్ను సెలక్టర్లు ఎంపిక చేశారు. హార్దిక్ పాండ్య అదనపు సీమర్గా భావించి ముగ్గురు ఫాస్ట్ బౌలర్లనే సెలక్ట్ చేశారు. అయితే బుమ్రా మినహా మిగిలెనవరూ ఐపీఎల్లో సత్తాచాటలేకపోవడంతో సెలక్టర్ల తీరుపై విమర్శలు వస్తున్నాయి. ఈ సీజన్లో సిరాజ్, అర్షదీప్, హార్దిక్ ధారాళంగా పరుగులు సమర్పించుకుంటున్నారు. దీంతో నటరాజన్, సందీప్ శర్మ వంటి బౌలర్లను సెలక్ట్ చేయాలని నెట్టింట డిమాండ్ వినిపిస్తోంది. "యార్కర్లు సంధించే నైపుణ్యం, వైవిధ్యమైన వేగంతో బంతులు వేసే సామర్థ్యం నటరాజన్ సొంతం. అందుకే టీ20 వరల్డ్ కప్కు ఎంపికైన భారత జట్టులో నటరాజన్ లేకపోవడం నాకు ఆశ్చర్యాన్ని కలిగించింది. అంతేగాక అతను నిలకడైన ప్రదర్శనతో రాణిస్తున్నాడు. కీలక సమయాల్లో కుదురుకున్న బ్యాటర్లకు కళ్లెం వేస్తున్నాడు. అతను సత్తాచాటితే భారత్లోని ప్రతి ఒక్కరూ, ప్రపంచ క్రికెట్ ఎంతో సంతోషిస్తుంటుంది" అని వాట్సన్ అన్నాడు. నటరాజన్ గురించి షేన్ వాట్సన్ చేసిన వ్యాఖ్యలపై సునీల్ గవాస్కర్ స్పందించాడు. జట్టులో నటరాజన్ ఉండాలని తాను కూడా భావించానని, అయితే టీమిండియాకు ఎంపికైన బౌలర్లకు ఎంతో అనుభవం ఉందని, వాళ్లు సత్తాచాటుతారని గవాస్కర్ ఆశాభావం వ్యక్తం చేశాడు. "ఎడమ చేతి వాటం పేసర్ నటరాజన్ అద్భుతంగా బౌలింగ్ చేస్తున్నాడు. అతను జట్టులో ఉండాలని నేను భావించాను. కానీ ఫర్వాలేదు. ఎంపికైన భారత బౌలర్లకు ఎంతో అనుభవం ఉంది. కాబట్టి ఎలాంటి సమస్య ఉండదు" అని గవాస్కర్ చెప్పాడు.

## భారతదేశంలో ఐపిఎల్‌ను వేడుక చేసుకునే

# 5 అగ్రగామి సంప్రదాయాలు



ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) అనేది క్రికెట్ టోర్నమెంట్ కంటే చాలా ఎక్కువ; ఇది ప్రతి సంవత్సరం దేశం యొక్క భావోద్వేగాలను ఆకర్షించే ఒక సాంస్కృతిక వేడుక. దాని విజయోత్సవాల పండుగ ఉత్సాహానికి పరిమ్యాచ్ తోడ్పడుతుంది. భారతదేశం అంతటా క్రికెట్ సందడి చేస్తున్నందున , వివిధ సంప్రదాయాలు ఉద్భవించాయి, అభిమానులు ఈ క్రీడా వేడుక జరుపుకునేందుకు విభిన్న మార్గాలను అనుసరిస్తారు. ఐదవ సంప్రదాయంగా పరిమ్యాచ్ యొక్క ఫెస్టివల్ ఆఫ్ విన్నింగ్స్ను దృష్టి సారిస్తూ, భారతదేశం అంతటా ఎక్కువగా కనిపించే టాప్ 5 ఐపిఎల్ వేడుక సంప్రదాయాలు ఇక్కడ ఉన్నాయి,

**1. కమ్యూనిటీ స్క్రీనింగ్లు :** పెద్ద నగరాల నుంచి చిన్న గ్రామాల వరకు ఐపీఎల్ మ్యాచ్లు చూడటానికి చాలా మంది ప్రజలు సమావేశమవుతారు. పొరుగునే వున్న పార్క్లో ఏర్పాటు చేయబడిన తాత్కాలిక స్క్రీన్ అయినా లేదా స్థానిక క్లబ్లో ఏర్పాటు చేయబడిన ప్రొజెక్టర్ అయినా, ఈ సమావేశాలు కమ్యూనిటీలను ఒకచోట చేర్చి, క్రికెట్ ప్రేమికులలో ఐక్యతా భావాన్ని పెంపొందిస్తాయి. కుటుంబాలు, స్నేహితులు మరియు ఇరుగు పొరుగు ఆకాశ వీధిలో ఆనందాలను సొంతం చేసుకున్నా లేదా హాయిగా ఉండే ఇండోర్ ప్రదేశాలలో కలిసినా , ఆట యొక్క ఉత్సాహాన్ని పంచుకుంటారు మరియు వారికి ఇష్టమైన వారికి చీర్స్ చెబుతుంటారు. ఈ సమావేశాలు ఇండియన్ ప్రీమియర్ లీగ్ యొక్క థ్రిల్ను పెంచడమే కాకుండా వయస్సు, లింగం మరియు సామాజిక స్థితి యొక్క అడ్డంకులను అధిగమించి అభిమానుల మధ్య శాశ్వత బంధాలను కూడా సృష్టిస్తాయి.

**2. గృహ సమావేశాలు :** ఇండియన్ ప్రీమియర్ లీగ్ మ్యాచ్లు స్నేహితులు మరియు కుటుంబ సభ్యులతో కలిసి ఒక రాత్రి క్రికెట్ ఆటను ఆస్వాదించడానికి సరైన అవకాశాన్ని అందిస్తాయి. తమ అభిమాన జట్లను ఉత్సాహపరిచేందుకు అభిమానులు సమావేశం కావడంతో, లివింగ్ రూమ్లు జట్టు బ్యానర్లు మరియు జెండాలతో అలంకరించబడిన మినీ–స్టేడియాలుగా రూపాంతరం చెందుతాయి. రుచికరమైన స్నాక్స్, ఇంట్లో తయారుచేసిన వంటకాలు మరియు ఉల్లాసమైన సంభాషణలు పండుగ వాతావరణాన్ని మరింతగా పెంచుతాయి, జీవితాంతం వెంటాడే జ్ఞాపకాలను సృష్టిస్తాయి. చివరి బంతిని ముగించడం యొక్క థ్రిల్ అయినా లేదా అద్భుతమైన క్యాచ్ యొక్క ఆనందం అయినా, ఈ సన్నిహిత సమావేశాలు అభిమానులను వారి ఇళ్లలో సౌకర్యవంతంగా క్రికెట్ యొక్క మాయాజాలాన్ని అనుభవించడానికి అనుమతిస్తాయి, ఐక్యత మరియు సాంగత్యం యొక్క బలమైన బంధాలను ఏర్పరుస్తాయి.

**3. స్ట్రీట్ క్రికెట్ ప్రత్యర్థులు :** దేశంలోని ప్రతి మూలలో, ఐపీఎల్ సీజన్ క్రికెట్ స్ఫూర్తిని నింపుతుంది. ఔత్సాహిక క్రికెటర్లు తమ హీరోలను అనుకరిస్తూ తమ నైపుణ్యాలను ప్రదర్శించడం వల్ల వీధులు మరియు క్రీడా మైదానాలు స్నేహపూర్వక మ్యాచ్లకు యుద్ధభూమిగా మారతాయి.

ఈ ఆకస్మిక ఆటలు క్రీడపై ప్రేమను పెంపొందించడమే కాకుండా క్రీడాకారులలో క్రీడాస్ఫూర్తి మరియు జట్టుకృషిని పెంపొందిస్తాయి. తాత్కాలిక వికెట్ల నుండి టెన్నిస్ బాల్ బౌన్సర్ల వరకు, స్ట్రీట్ క్రికెట్ తమ చుట్టు పక్కల పరిసరాల్లో వృద్ధి చెందే అసలైన అభిరుచి మరియు ప్రతిభను వెలుగులోకి తీసుకువస్తుంది. ఇది భారతదేశం యొక్క ఇష్టమైన కాలక్షేపంగా క్రికెట్ యొక్క విశ్వవ్యాప్త ఆకర్షణను నొక్కి చెబుతుంది.

**4. సోషల్ మీడియా బజ్ :** ఐపీఎల్ ప్రారంభమైన వేళ, అభిమానులు తమ ఆలోచనలు, అంచనాలు మరియు మీమ్లను రియల్ టైం లో పంచుకోవడంతో సోషల్ మీడియా ప్లాట్ఫారమ్లు ఉత్సాహంతో సందడి చేస్తాయి. ప్రత్యర్థి మద్దతుదారుల మధ్య ఉల్లాసభరితమైన సంభాషణల నుండి మైదానంలో వైరల్ క్షణాల వరకు, సోషల్ మీడియా టోర్నమెంట్ యొక్క థ్రిల్ను పెంచుతుంది, ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభిమానులను కనెక్ట్ చేస్తుంది మరియు ప్రతి మ్యాచ్ను ప్రపంచ దృశ్యంగా మారుస్తుంది. సోషల్ మీడియా ఛానెల్లు వర్చువల్ స్టేడియంలుగా పనిచేస్తాయి. ఇక్కడ అభిమానులు ఆట పట్ల తమకున్న ప్రేమను వేడుక జరుపుకోవడానికి ఏకమవుతారు,. ఐపీఎల్ సీజన్ను ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ ఔత్సాహికులకు మరవురాని అనుభవంగా మారుస్తుంది.

**5. పరిమ్యాచ్ యొక్క ఫెస్టివల్ ఆఫ్ విన్నింగ్స్ :** ఐపీఎల్ వేడుకలలో మహోన్నత అంశంగా , పరిమ్యాచ్ యొక్క వార్షిక ఫెస్టివల్ ఆఫ్ విన్నింగ్స్ క్రీడ యొక్క సరిహద్దులను అధిగమించి, క్రికెట్ యాక్షన్ను వినోదంతో మిళితం చేసేలా లీనమయ్యే అనుభవాన్ని అందిస్తుంది మరియు దాని ప్రేక్షకులకు పెద్ద విజయాన్ని సాధించే అవకాశాలను అందిస్తుంది. కొత్త వినియోగదారులకు సాదర స్వాగతం బోనస్ నుండి ఐపీఎల్ గేమ్ టిక్కెట్లు మరియు సంతకం చేసిన జ్ఞాపికలతో సహా లాభదాయకమైన బహుమతులతో వీక్లీ క్రీడా టోర్నమెంట్ల వరకు, ఈ సంవత్సరం ప్రతి ఒక్కరికీ ఏదో ఒకటి ఉంది. దీనిలో పాల్గొనేవారు పీఎం గురుస్, విజయాలను అన్లాక్ చేయడం మరియు రివార్డ్లను సంపాదించడం వంటి గేమిఫికేషన్ ఫీచర్లలో పాల్గొనవచ్చు లేదా సోనీ ప్లే స్టేషన్ 5 లేదా ఐపీఎల్ ప్రీమియం టూర్ వంటి బహుమతులను గెలుచుకునే అవకాశం కోసం గేమింగ్ టోర్నమెంట్లలో పాల్గొనవచ్చు. మెరుగైన లాయల్టీ ప్రోగ్రామ్లు మరియు వ్యక్తిగతీకరించిన ఆఫర్లతో, పరిమ్యాచ్ అభిమానులకు మరవురాని ఐపీఎల్ అనుభవాన్ని అందిస్తుంది.

**సంక్షిప్తంగా...** ఇండియన్ ప్రీమియర్ లీగ్ కేవలం క్రికెట్ టోర్నమెంట్ కంటే ఎక్కువ; ఇది భారతదేశం అంతటా మిలియన్ల మంది అభిమానులను ఏకం చేసే క్రికెట్ స్ఫూర్తికి సంబంధించిన వేడుక. ప్రాథమిక స్థాయి సమావేశాల నుండి పరిమ్యాచ్ యొక్క విజయోత్సవాల పండుగ వంటి గొప్ప ఈవెంట్ల వరకు, ఐపీఎల్ భారతదేశం యొక్క ఇష్టమైన కాలక్షేపంగా క్రికెట్ను నిర్వచించే శాశ్వతమైన అభిరుచి మరియు ఉత్సాహాన్ని ప్రదర్శిస్తుంది. ఐపీఎల్ 17వ ఎడిషన్ను చూస్తున్న వేళ, అది తెచ్చే ఉత్సాహాన్ని మరియు ఐక్యతను ఆలింగనం చేసుకుంటూ, దాని గొప్ప వేడుకలో భాగమవుతాం.

## గం..గం..గణేశా సెకండ్ సింగిల్ రిలీజ్

బేబి వంటి బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత యంగ్ హీరో ఆనంద్ దేవరకొండ ప్రేక్షకుల ముందుకొస్తున్న సినిమా గం..గం..గణేశా. ప్రగతి శ్రీవాస్తవ, నయన్ సారిక హీరోయిన్స్ గా నటిస్తున్నారు. ఈ సినిమాను హై-లైఫ్ ఎంటర్ టైన్ మెంట్ పతాకంపై కేదార్ సెలగంశెట్టి, వంశీ కారుమంచి నిర్మిస్తున్నారు. ఉదయ్ శెట్టి ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఆనంద్ దేవరకొండ తన కెరీర్ లో చేస్తున్న ఫస్ట్ యాక్షన్ మూవీ ఇది కావడం విశేషం. ఈ నెల 31న గం..గం..గణేశా సినిమాను గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. గం..గం..గణేశా సెకండ్ సింగిల్ 'పిచ్చిగా నచ్చాశావే'ను మల్లారెడ్డి కాలేజ్ విద్యార్థుల సందడి మధ్య రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో హీరో ఆనంద్ దేవరకొండ, హీరోయిన్ నయన్ సారిక, నిర్మాత వంశీ కారుమంచి, డైరెక్టర్ ఉదయ్ శెట్టి, మ్యూజిక్ డైరెక్టర్ చేతన్ భరద్వాజ్, నటుడు కృష్ణ చైతన్య, జబర్దస్త్ ఇమ్మాన్యుయేల్, లిరిసిస్ట్ సురేష్ బనిశెట్టి, సింగర్ అనురాగ్ కులకర్ణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మాత వంశీ కారుమంచి మాట్లాడుతూ మీ అందరినీ చూస్తుంటే నేను చెన్నైలో చదువుకున్న రోజులు గుర్తొస్తున్నాయి. ఆనంద్ దేవరకొండ మంచి ఫ్రెండ్, రియల్ లైఫ్ లోనూ హీరో. గం..గం..గణేశా సినిమాలో ఆనంద్ క్యారెక్టర్ మీ రియల్ లైఫ్‌లో ఫ్రెండ్ క్యారెక్టర్ లా ఉంటుంది. మే 31న మీ ముందుకు వస్తున్నాం. మూవీని తప్పకుండా చూడండి. అన్నారు. దర్శకుడు ఉదయ్ శెట్టి మాట్లాడుతూ గం..గం..గణేశా ఒక మంచి క్రైమ్ కామెడీ మూవీ. మీరు మీ ఫ్యామిలీస్ తో కలిసి ఎంజాయ్ చేసేలా సినిమా ఉంటుంది. మా మూవీని మిస్ కాకండి. అన్నారు. హీరో ఆనంద్ దేవరకొండ మాట్లాడుతూ – నేను కొన్నేళ్ల కిందట స్పోర్ట్స్ ఆడేందుకు మీ కాలేజ్ కు వచ్చాను. ఇంత పెద్ద కాలేజ్ చూసి ఆశ్చర్యపోయాను. మన సొసైటీకి రేపటి ఫ్యూచర్ మీరే. మీలో చాలా మంది బాగా చదువుకుని విదేశాల్లో ఉద్యోగాలకు సెలెక్ట్ అయ్యారని విన్నాను. మీ అందరి సమక్షంలో మా గం..గం..గణేశా సినిమా పిచ్చిగా నచ్చాశావే సాంగ్ రిలీజ్ చేసుకోవడం హ్యాపీగా ఉంది. బేబి సినిమాలో ఎంత ఏడ్చారో ఈ సినిమాలో నన్ను చూసి అంత నవ్వుతారు. మిడిల్ క్లాస్ మెలొడీస్ సినిమాలో బొంబాయి చట్నీ చేసిన కుర్రాడిగా, విజయ్ దేవరకొండ తమ్ముడిగానే తెలుసు. బేబి సినిమాతో ఆనంద్ దేవరకొండగా గుర్తింపు తెచ్చుకున్నాను. నా స్టోరీ సెలక్షన్స్ బాగుంటాయని చెబుతుంటారు. గం..గం..గణేశాలో స్క్రిప్ట్ డిఫరెంట్ గా ఉంటుంది. ట్విస్ట్స్, టర్న్స్ ఉంటాయి. క్రైమ్, కామెడీ, యాక్షన్ తో మీరంతా ఈ మూవీని బాగా ఎంజాయ్ చేస్తారు. మే 31న థియేటర్స్ కు వెళ్లండి. చేతన్ భరద్వాజ్ బ్లాక్ బస్టర్ మ్యూజిక్ ఇచ్చారు. ఆర్ ఎక్స్ 100, ఎస్ఆర్ కళ్యాణమండపం సినిమాలకు చేతన్ బ్యూటిఫుల్ మ్యూజిక్ ఇచ్చారు. ఈ సినిమాలోనూ బృందావనివే వంటి ఛాట్ బస్టర్ అందించాడు. అనురాగ్ కులకర్ణి నాకు అమేజింగ్ సాంగ్స్ పాడాడు. బేబిలో ప్రేమిస్తున్నా సాంగ్ ను సురేష్ బనిశెట్టి అన్న రాశారు. ఈ పిచ్చిగా నచ్చాశావే సాంగ్ కూడా బ్యూటిఫుల్ గా రాశారు. ఉదయ్ శెట్టి నాలుగేళ్లుగా ఈ ప్రాజెక్ట్ తో ఓపికగా ట్రావెల్ చేస్తూ ఎంతో కష్టపడి సినిమా మీ ముందుకు తీసుకొస్తున్నాడు. మనకు ఒక బ్రిలియంట్ డైరెక్టర్ అవుతాడు అన్నారు.



## నెట్‌ఫ్లిక్స్‌లో హీరమండి భారతదేశపు గేమ్ ఆఫ్ థ్రోన్స్

సంజయ్ లీలా బన్సాలీ దర్శకత్వం వహించిన హీరామండి: డైమండ్ బజార్ ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ప్రేక్షకులు మరియు విమర్శకులు ఒకే స్వరంతో ప్రశంసలు కురిపిస్తూ, నేను చూసిన అత్యుత్తమ సిరీస్లలో ఒకటి. ఇది ఒక కళాఖండం అని అభిప్రాయపడుతున్నారు. ఓటీటీ ప్రపంచంలోకి సంజయ్ లీలా బన్సాలీ హీరామండి: ది డైమండ్ బజార్తో అడుగుపెట్టారు. 8 ఎపిసోడ్ల ఈ సిరీస్ ప్రేక్షకులను కట్టిపడేసింది. గేమ్ ఆఫ్ థ్రోన్స్, ది క్రౌన్, బ్రిడ్జర్టన్, బ్రేకింగ్ బాడ్ వంటి అంతర్జాతీయంగా ప్రశంసలు పొందిన సిరీస్లతో పోటీపడుతూ, ఎస్ఎల్బి తన అద్భుతమైన కథనంతో ప్రపంచవ్యాప్త ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఈ షో చూసిన ప్రేక్షకులు విభిన్న అంశాల గురించి చర్చించడం విశేషం, సోషల్ మీడియాలో వారి ప్రశంసలను వ్యక్తం చేస్తున్నారు. ఇంటర్నెట్ హీరామండితో నిండిపోయింది. ఇప్పటివరకు చూసిన అత్యుత్తమ సిరీస్లలో ఒకటి అని నెటిజన్లు కొనియాడుతున్నారు. ఉత్కంఠభరితమైన విషువల్స్ నుండి ఆకట్టుకునే కథల వరకు, ప్రతి ఫ్రేమ్ ఎస్ఎల్బి యొక్క ప్రతిభకు నిదర్శనం. ఈ షోపై నెటిజన్లు ఎలా ప్రశంసలు కురిపిస్తున్నారో చూద్దాం ఇది ఒక అద్భుతమైన కళాఖండం నేను మంత్రముగ్ధుడయ్యాను. ఎస్ఎల్బి మళ్ళీ మాయ చేశాడు కథ, నటన, దర్శకత్వం అన్నీ అద్భుతంగా ఉన్నాయి. ఈ సిరీస్ తప్పకుండా చూడండి! సంజయ్ లీలా బన్సాలీ మాస్టర్ స్టోరీ టెల్లర్. ఈ షో ప్రతి ఒక్కరినీ కట్టిపడేస్తుంది. 'సంజయ్ లీలా బన్సాలీ దర్శకత్వం వహించిన హీరామండి ది డైమండ్ బజార్ మే 1వ తేదీన నెట్ఫ్లిక్స్లో 190 దేశాలలో విడుదలైంది.



## 40లో కూడా తగ్గట్లేదుగా...?

కొత్త నీరు వస్తూ ఉంటుంది పాత నీరు పోతూ ఉంటది అన్న సామెత ఊరికే రాలేదు. అది ఏ ఇండస్ట్రీలోనైనా సరే. ప్రస్తుతం హీరోయిన్స్ కాంపిటేషన్ పెరిగిపోయింది. ఎప్పటికప్పుడు కొత్త కొత్త అందాల భామలు తెరపైకి వస్తున్నారు. అందంతో పాటు డాన్స్ ల పరంగా కూడా సూపర్ టాలెంట్ చూపిస్తూ అవకాశాలు పెంచుకుంటున్నారు. అయితే ఎవరూ కూడా సుదీర్ఘకాలం స్టార్ హీరోయిన్ చైర్ లో కొనసాగే పరిస్థితి ప్రస్తుతం కనిపించడం లేదు. అయితే రెండు దశాబ్దాల నుంచి స్టార్ హీరోయిన్ గా తిరుగులేని ఇమేజ్ తో ఇప్పటికి ఒక బ్యూటీ దూసుకుపోతోంది. ఆమె మరెవరో కాదు.. అందాల భామ త్రిష కృాఎష్ణన్. ఈ బ్యూటీ 41వ పుట్టినరోజు కంప్లీట్ చేసుకుంది. ఈమె ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి 22 ఏళ్ళు అయ్యింది. 2002లో తమిళంలో త్రిష హీరోయిన్ గా మొదటి సినిమా చేసింది. 2003లో నీ మనసు నాకు తెలుసు సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది. అయితే ప్రభాస్ కి జోడీగా చేసిన వర్షం మూవీ త్రిషకి బ్రేక్ ఇచ్చింది. ఆ సినిమా తర్వాత వెనక్కి తిరిగి చూసుకునే ఛాన్స్ లేకుండా వరుస అవకాశాలతో స్టార్ హీరోయిన్ గా మారిపోయింది. కెరియర్ ఇప్పటి వరకు త్రిష 65+ సినిమాలు చేసింది. కెరియర్ ముగిసిపోయింది అనుకున్న దశలో మణిరత్నం పొన్నియన్ సెల్వన్ మూవీ త్రిషకి తిరిగి స్టార్ ఇమేజ్ తీసుకొచ్చింది. దీని తర్వాత వెంటనే లియో మూవీలో విజయ్ కి జోడీగా నటించే ఛాన్స్ అందుకుంది. సౌత్ లో అన్ని భాషలలో త్రిష హీరోయిన్ గా నటించింది. పొన్నియన్ సెల్వన్ తర్వాత త్రిష వరుసగా అవకాశాలు అందుకుంటుంది. ప్రస్తుతం ఆమె చేతిలో నాలుగు సినిమాలు ఉన్నాయి. తెలుగులో మెగాస్టార్ చిరంజీవికి జోడీగా విశ్వంభర చిత్రంలో నటిస్తోంది. 2006లో చివరిగా స్టాలిన్ చిత్రంలో చిరంజీవికి జోడీగా త్రిష నటించింది. మళ్ళీ సుదీర్ఘ కాలం తర్వాత జతకట్టింది. మణిరత్నం దర్శకత్వంలో కమల్ హాసన్ చేస్తోన్న థగ్స్ లైఫ్ మూవీలో కూడా త్రిష ఫీమేల్ లీడ్ రోల్ లో నటిస్తోంది. ఈ సినిమా పాన్ ఇండియా ప్రాజెక్ట్ గా సిద్ధం అవుతోంది. అలాగే విడామాయర్చి సినిమాలో స్టార్ హీరో అజిత్ తో త్రిష జతకడుతోంది. ఈ సినిమా పాన్ ఇండియా ప్రాజెక్ట్ గానే సిద్ధం అవుతోంది. మలయాళంలో మోహన్ లాల్ కి జోడీగా ఐడెంటిటీ అనే సినిమాలో నటిస్తోంది.



## 1000కోట్ల క్లబ్‌కి రెడీనా?



**టాలీవుడ్‌లో వెయ్యి కోట్ల కలెక్షన్స్ సొంతం చేసుకున్న సినిమాలు అంటే బాహుబలి 2, ఆర్ఆర్ఆర్ కనిపిస్తాయి. ఈ రెండు సినిమాలు రాజమౌళి నుంచి వచ్చాయి. అలాగే ప్రభాస్, రామ్ చరణ్, తారక్ పేర్లు 1000 కోట్ల క్లబ్ హీరోలుగా ప్రస్తుతం ఉన్నారు. ఈ క్లబ్ లోకి చేరాలని ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కూడా అనుకుంటున్నారు. ఇంతకీ పుష్ప2 చిత్రంతో ఆ కల నెరవేరుతుందా... పుష్ప చిత్రం ఇప్పటికీ వర్లడ్ వైడ్‌గా ఫ్యామస్ అయిపోయింది. అందులో అల్లుఅర్జున్ చేసే మ్యానరిజమ్ ఏదైతే ఉందో అది చాలా ఫ్యామస్ అయింది. ఆ విధంగా ఆ చిత్రం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకుందనే చెప్పాలి. మరి పుష్ప2తో అల్లుఅర్జున్ కూడా ఈ వెయ్యి కోట్ల క్లబ్‌లో చేరుతారేమో వేచి చూడాలి మరి.**


పుష్ప ది రూల్ మూవీతో అది సాధ్యం అవుతుందని భావిస్తున్నారు అల్లుఅర్జున్ అభిమానులు. మూవీపై వీలైనంత హైప్ క్రియేట్ చేసే ప్రయత్నం చిత్ర యూనిట్ చేస్తోంది. వరల్డ్ వైడ్‌గా గ్లోబల్ మార్కెట్‌లో పుష్ప ది రూల్ మూవీతో బజ్ క్రియేట్ చేసే విధంగా ఇప్పటికే ఈ చిత్ర ప్రమోషన్స్ చేస్తున్నారు. ఈ సినిమా నుంచి ఇప్పటి వరకు గ్లింప్స్, టీజర్, సాంగ్ రిలీజ్ అయ్యాయి. వీటిలో గ్లింప్స్ అయితే కొంత ఇంపాక్ట్ క్రియేట్ చేసింది. ఆ మధ్య కాలంలో అమ్మవారి గెటప్‌లో అల్లు అర్జున్‌ని రిప్రజెంట్ చేస్తూ టీజర్ వదిలారు. టీజర్ అయితే మాత్రం ట్రెండింగ్‌లోకి వచ్చిన ఆశించిన స్థాయిలో అభిమానుల్లో బజ్ క్రియేట్ చేయలేదు. అలాగే మే 1న రిలీజ్ అయిన పుష్ప ఫస్ట్ సింగిల్ తెలుగు, హిందీ భాషలలో బాగానే ట్రెండ్ అయ్యింది. హిందీలో 24 గంటల్లో 24 మిలియన్ వ్యూవ్స్ సొంతం చేసుకుంది. తెలుగులో 21 మిలియన్ వ్యూస్ దక్కించుకుంది. అయితే మలయాళం, కన్నడ భాషలలో 2 మిలియన్ వ్యూస్, తమిళంలో 1 మిలియన్ వ్యూవ్స్ మాత్రమే ఈ సాంగ్‌కి వచ్చాయి. ఇకపోతే ఒక్కోచోట ఒక్కోరకమైన రుచులు అభిరుచులు ఉంటాయి. అందరి టేస్ట్ ఒకేలా ఉంటుందని చెప్పలేము కదా.. పుష్ప ది రూల్ మూవీ 1000 కోట్ల కలెక్షన్స్ అందుకోవాలంటే కేవలం తెలుగు, హిందీ భాషలలో వర్క్ అవుట్ అయితే సరిపోదు అనేది ట్రేడ్ పండితుల మాట. సౌత్‌లో అన్ని భాషలలో మూవీ క్లిక్ అవ్వాల్సి ఉంటుంది. ఆర్ఆర్ ఆర్ కోలీవుడ్‌లో 80 కోట్ల కలెక్షన్స్ తెచ్చుకుంటే బాహుబలి 2 100 కోట్ల గ్రాస్ వసూళ్లు చేసింది. మలయాళీ, కన్నడ భాషలలో కూడా ఈ సినిమాలు 50 కోట్లకి పైనే గ్రాస్ వసూళ్లు చేశాయి. ఈ కారణంగా ప్రపంచ వ్యాప్తంగా ఆర్ఆర్ఆర్, బాహుబలి 2 వెయ్యి కోట్ల కలెక్షన్స్ క్రాస్ చేయగలిగాయి. అయితే పుష్ప 2 మూవీ నుంచి వచ్చిన సాంగ్, టీజర్ తెలుగు, హిందీ భాషలలో తప్ప ఇతర సౌత్ భాషలలో పెద్దగా ఇంపాక్ట్ క్రియేట్ చేయలేదు. సినిమా రిలీజ్ వరకు ఇదే పద్ధతి కొనసాగితే మూవీకి ఇతర సౌత్ భాషలలో ఆశించిన స్థాయిలో కలెక్షన్స్ రాకపోవచ్చని ట్రేడ్ పండితులు చెబుతున్నారు. అన్ని భాషలలో కూడా ప్రభావం చూపిస్తే 1000 కోట్ల మార్క్ ని పుష్ప ది రూల్ అందుకోగలుగుతుందని అంటున్నారు. మరి దీనికోసం ఎవరు కష్టపడాలి ఇంకా ఏమి చేయాల్సి ఉంటుంది. ప్రమోషన్స్ పరంగా ఇంకాస్త ముందుకు వెళ్ళాలా లేక మ్యూజిక్ ఏమైనా డల్‌గా ఉందా... అన్నది సినిమా టీమ్ ఓసారి రీ చెక్ చేసుకుంటే బావుంటుంది. అది కాక ఏదో గుడ్డిగా వెళ్ళిపోతే మాత్రం 1000కోట్ల క్లబ్ కష్టమే అంటున్నారు ట్రేడ్ వర్గాలు.





## రాధికా శరత్ కుమార్ కలయికలో తలమై సెయల్గమ్

భారతదేశంలో అతి పెద్ద ఓటీటీ మాధ్యమం జీ5. పలు భాషల్లో వైవిధ్యమైన సినిమాలు, సిరీస్లతో ప్రేక్షకులకు అపరిమితమైన వినోదాన్ని ఇది అందిస్తోంది. ఇదే క్రమంలో సరికొత్త పొలిటికల్ థ్రిల్లర్ సిరీస్ తలమై సెయల్గమ్ మే 17 నుంచి జీ5లో స్ట్రీమింగ్ కాబోతుంది. ఈ సిరీస్ టీజర్ను విడుదల చేశారు. తమిళ రాజకీయాల్లో అధికార దాహాన్ని బట్టబయలు చేసే డిఫరెంట్ కాన్సెప్ట్తో ఇది రూపొందింది. 8 భాగాలుగా రూపొందిన ఈ పొలిటికల్ థ్రిల్లింగ్ సిరీస్ను రాడాన్ మీడియా వర్క్స్ బ్యానర్పై జాతీయ అవార్డ్ గ్రహీత వసంతబాలన్ దర్శకత్వంలో రాధికా శరత్ కుమార్ రూపొందించారు. ఇందులో కిషోర్, శ్రీయారెడ్డి, ఆదిత్య మీనన్, భరత్ తదితరులు ప్రధాన పాత్రల్లో నటించారు. తమిళ నాడులో రాజకీయాల మధ్య ఒక మహిళ అధికార దాహం, ఆశయం, ద్రోహం, విమోచనలను తెలియజేసే కథాం శంతో ఇది తెరకెక్కింది. ఇది తమిళ రాజకీయాల చుట్టూ నడిచే కథాంశం. ముఖ్యమంత్రి అరుణాచలం అవినీతి ఆరోపణలతో 15 సంవత్సరాలుగా విచారణను ఎదుర్కొంటుంటారు. ముఖ్యమంత్రి కావాలని, ఆ పదవి కోసం వారిలో ఇది కోరికను మరింతగా పెంచుతుంది. ఇదిలా ఉండగా జార్ఖండ్లోని మారుమూల పల్లె టూరులో, రెండు దశాబ్దాల క్రితం జరిగిన పాత మర్డర్ కేసుని సీబీఐ ఆఫీసర్ వాన్ ఖాన్ పరిశోధిస్తుంటారు. అదే సమయంలో చెన్న నగనంలో తల, శరీరభాగాలు వేరు చేయబడిన ఓ శరీరం దొరుకుతుంది. ఈ భయంకర ఘటనకు కారకులైన వారిని కనిపెట్టటానికి చెన్నై డీజీపీ మణికం దన్ పరిశోధన చేస్తుంటారు. క్రమక్రమంగా నగరంలో జరరగుతున్న ఈ దుర్ఘటనల వెనుకున్న నిజమేంటనేది బయటకు వస్తుంది. అదేంటో తెలుసు కోవాలంటే సిరీస్ చూడాల్సిందేనంటున్నారు మేకర్స్. రాడాన్ మీడియా వర్క్స్ అధినేత, నిర్మాత రాధికా శరత్ కుమార్ మాట్లాడుతూ తలమై సెయల్గమ్ సిరీస్ను జీ 5తో కలిసి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులకు అందించటం చాలా సంతోషంగా అనిపిస్తుంది. జాతీయ రాజకీయాల్లో తమిళనాడు రాజకీయాల ప్రభావంతో పాటు జార్ఖండ్లోని కింది స్థాయి కార్యకర్తలు, తిరుగుబాటు గ్రూవుల మధ్య ఉండే సంక్లిష్ట పరిస్థితు లను ఇది తెలియజేస్తుంది. రాజకీయ వారసత్వానికి అతీతంగా ఓ మహిళ అధికారంలోకి వస్తే ఏం జరుగుతుందనే పరిస్థితులపై సిరీస్ను రూపొందిం చారు. కొత్రవై, దుర్గ, అభిరామి అనే మూడు పాత్రలు, వాటి వెనుకున్న బలమైన భావోద్వేగాలను, భావజాలాలను రూపొందించటంలో ఉండే మహిళ కీలక పాత్రలను తలమై సెయల్గమ్ తెలియజేస్తుంది. నటి శ్రీయా రెడ్డి మాట్లాడుతూ ఇందులో నేను కొత్రవై అనే పాత్రలో కనిపిస్తాను. ఇలాంటి ఓ డిఫరెంట్ కాన్సెప్ట్తో రూపొందిన సిరీస్లో భాగం కావటం ఎంతో ఆనందంగా ఉంది. ఇలాంటి వైవిధ్యమైన షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించటం అనేది నటిగా నాకు ఛాలెంజింగ్గా అనిపించింది. మనం మన శత్రువుకు ఎదురుగా కత్తితో నిలబడ్డప్పుడు వాళ్లు మనపై మరిన్ని కత్తులను ప్రయోగిస్తారు అనే సిద్ధాంతాన్ని నమ్మే పాత్రే నాది. ప్రతీ విషయంలో ఓ లెక్కతో, సామర్థ్యంతో, ఎలాంటి చడీ చప్పుడూ లేకుండా, నమ్మకంతో తన పనిని తాను చేసుకునే పాత్రే కొత్రవైది. అస్థిరమైన రాజకీయాలు, మన వెనుక జరిగే చీకటి దర్యాప్తులు, కుటుంబాల్లోని కలహాలు, ప్రమాదకరమైన స్నేహాలతో పాటు తమిళనాట రాజకీయాలను ఇది తెలియజేస్తుంది.



## కరీనా అందుకే డ్రాప్ అయిందా?

కేజీఎఫ్ సిరీస్ చిత్రాలతో హీరో యష్.. ఎలాంటి క్రేజ్ సంపాదించుకున్నారో అందరికీ తెలిసిందే. కేజీఎఫ్ పార్ట్ 1, పార్ట్ 2 సినిమాలు పాన్ ఇండియా హిట్లుగా నిలిచాయి. దీంతో యష్ నెక్స్ మూవీ కోసం అన్ని భాషల సినీ ప్రియులు ఎంతో ఆసక్తిగా వెయిట్ చేస్తున్నారు. అయితే యష్.. చాలా రోజుల క్రితమే తన నెక్స్ మూవీ 'టాక్సిక్' ని అనౌన్స్ చేశారు. మలయాళీ నటి, దర్శకురాలు గీతా మోహన్ దాస్ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఓ ఫెయిరీ టేల్స్ ఫర్ గ్రోన్ అప్స్ అనే సబ్ టైటిల్ తో తెరకెక్కుతున్న టాక్సిక్ మూవీ పాన్ ఇండియా లెవెల్ లో విడుదల కానుంది. ఇటీవల ఈ సినిమా షూటింగ్ ప్రారంభమైనట్లు తెలుస్తోంది. కర్ణాటకలో షూటింగ్ శరవేగంగా జరుగుతున్నట్లు టాక్ వినిపిస్తోంది. త్వరలోనే దీనిపై అఫీషియల్ అనౌన్స్మెంట్ రానుందని సమాచారం. ఈ మూవీని కూడా బ్లాక్ బస్టర్ కేజీఎఫ్ లాగా రెండు పార్టుల్లో విడుదల చేయాలని మేకర్స్ నిర్ణయించుకు న్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే ఈ సినిమాలో హీరో సోదరి పాత్రలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కరీనా కపూర్ కనిపించనున్నట్లు వార్తలు వచ్చాయి. మేకర్స్.. కరీనాను ఒప్పించేందుకు బాగానే ట్రై చేసినట్లు కూడా టాక్ వినిపించింది. దీంతో టాక్సిక్ పై అంచనాలు ఒక్కసారిగా పెరిగాయి. కానీ ఇప్పుడు ఈ ప్రాజెక్ట్ నుంచి కరీనా తప్పుకున్నట్లు తెలుస్తోంది. ఆమె ప్లేస్‌లో లేడీ సూపర్ స్టార్ నయనతార నటిస్తున్నట్టు సమాచారం. దీనిపై మేకర్స్ త్వరలోనే అనౌన్స్ చేయనున్నారట. ష్టం ఎవరికీ రాకూడదు ఇక ఈ సినిమా నుంచి కరీనా కపూర్ తప్పుకోవడం వెనుక పలు కారణాలు ఉన్నట్లు తెలుస్తోంది. డేట్స్ అడ్జెస్ట్ కాకపోవడం వల్ల ఈ ప్రాజెక్ట్ నుంచి ఆమె బయటకు వచ్చినట్లు కొందరు చెబుతున్నారు. అయితే వేరే కారణాలు కూడా ఉన్నాయని ఇంకొందరు అంటున్నారు. ఈ సినిమా మెయిన్ కాన్సెప్ట్ ముందుగా చెప్పకపోవడంతో ఆమె హర్ట్ అయ్యి డ్రాప్ అయినట్లు చెబుతున్నారు. ప్రస్తుతం ఈ విషయంపై సోషల్ మీడియాలో జోరుగా చర్చ సాగుతోంది. 1960 బ్యాక్ డ్రాప్ లో గోవాలోని డ్రగ్స్ మాఫియా చుట్టూ టాక్సిక్ మూవీ అంతా తిరుగుతుందని తెలు స్తోంది. ఈ విషయాన్ని మేకర్స్ ముందుగా కరీనాకు చెప్పలేదట. భారీ బడ్జెట్ తో కేవీఎన్ ప్రొడక్షన్స్ ఈ సినిమాను గ్రాండ్‌గా నిర్మిస్తోంది.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.